ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 18.10.2024 | సంపుటి : 11 సంచిక : 97 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV





## షేక్ హసీనాపై అరెస్టు వారెంట్..

- నవంబర్ 18లోగా అరెస్టు చేయండి
- ఆ దేశ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఆదేశాలు

**ఢాకా(జనంసాక్షి):** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పై అరెస్టు వారెంట్ జారీ అయింది. ఆ దేశానికి చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఈ వారెంట్ ఇచ్చింది. నవంబరు 18లోగా ఆమెను అరెస్టు చేసి తమ ఎదుట హాజరు

మిగతా 2లో..



## కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

**రాబోయే ఐదురోజులు వర్షాలే..**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో రాబోయే ఐదురోజులు వానలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర కోస్తా,

మిగతా 2లో..

## మూసీపై అసెంబ్లీలో చర్చిద్దాం రండి

**హరీశ్, కేటీఆర్, ఈటల.. నదిఒడ్డున ఒక్కరోజైనా నివాసం ఉండగలరా!**

**మూసీ సుందరీకరణ కాదు.. ఈ ప్రక్రియ నది పునరుజ్జీవం : సీఎం రేవంత్ రెడ్డి**



- మురికికూపం నుంచి పేదలను కాపాడుతాం
- వారిని తరిమి కొట్టేంత దుర్మార్గం చేయడంలేదు
- మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ బాధితులను హింసించింది మరిచారా!
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వివరణ

**హైదరాబాద్(జనంసాక్షి):** తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పార్టీలపై ఆయన ఆగ్రమం వ్యక్తం చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలు వెల్లడించారు. 'మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని ఈ ప్రాజెక్టు తలపెట్టామని అన్నారు. నగరం మధ్య గుండా నది వెళ్తున్న రాజధాని మరొకటి ఈ దేశంలో లేదు. దాదాపు 300 కి .మీ ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర, విశిష్టత ఉంది. మేం చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన. మల్లన్న సాగర్, వేములఘాట్‌లో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలి. రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి మేం ఖాళీ చేయించటం లేదు. రంగనాయక్‌సాగర్, కొండపోచమ్మ.. ఇలా ఎక్కడికైనా నేను వస్తా.

మిగతా 2లో..

## అక్రమ వలసదారులకు పౌరసత్వం రాజ్యాంగబద్ధమే

**పౌరసత్వ చట్టం-1955లోని సెక్షన్ 6ఏ సర్రైందే..**

**సమర్థించిన సుప్రీం • 4:1 మెజార్టీతో తీర్పు వెలువరించిన ధర్మాసనం**




**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పౌరసత్వ చట్టం-1955లోని సెక్షన్ 6ఎ రాజ్యాంగ బద్ధతను సుప్రీంకోర్టు సమర్థించింది. సెక్షన్ 6ం రాజ్యాంగ చట్టబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన సర్వోన్నత న్యాయస్థానం గురువారం ఈమేరకు తీర్పు ఇచ్చింది. రాజ్యాంగం ప్రకారం సెక్షన్ 6ం చెల్లుబాటు అవుతుందని సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం 4:1 మెజారిటీ తీర్పును వెలువరించింది. న్యాయమూర్తుల్లో జస్టిస్ పార్థీవాలా మాత్రమే ఇది రాజ్యాంగ విరుద్ధమంటూ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. విచారణ సందర్భంగా మెజారిటీ తీర్పును సీజేఐ డీవై చంద్రచూడ్ చదివి వినిపించారు. "అక్రమ వలసలకు అసోం అకార్డ్ ఓ రాజకీయ పరిష్కారం. అదే సమయంలో సెక్షన్-6ఎ అనేది చట్టబద్ధమైన మార్గం. ఈ నిబంధనలు రూపొందించడానికి మెజార్టీతో కూడిన పార్లమెంటుకు శక్తి ఉంది. మానవీయ ఆందోళనలను పరిష్కరించి, స్థానికుల ప్రయోజనాలను కాపాడే సమతౌల్యత ఈ సెక్షన్‌కు ఉంది. ఇక దీనిలోని కటాఫ్ డేట్‌గా నిర్ణయించిన 1971 మార్చి 25 అనేది సరైనదే. ఎందుకంటే అప్పటికే బంగ్లాదేశ్ యుద్ధం ముగిసింది. బంగ్లాదేశ్ యుద్ధం నేపథ్యంలోనే ఈ సెక్షన్ తీసుకొచ్చిన విషయాన్ని ఇది చెబుతోంది. ఈ సెక్షన్ అంత ఎక్కువగా

మిగతా 2లో..

### సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా



కేంద్రానికి సిఫార్సు చేసిన సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్

2లో

## తెలంగాణ రైతుల పట్ల కేంద్రం వివక్ష

**గుజరాత్‌కు ఒక నీతి, తెలంగాణకు ఒక నీతా?**

**పత్తి మద్దతు ధరలపై మండిపడ్డ హరీశ్ రావు**



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పత్తికి కేంద్రం చెల్లించే మద్దతు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోవిధంగా ఎందుకు ఉందని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. ఒకే దేశం-ఒకే పన్ను, ఒకే దేశం- ఒకే ఎన్నిక, ఒకే దేశం- ఒకే రేషన్ అంటూ ఊదరగొట్టే కేంద్ర ప్రభుత్వం.. ఒకే దేశం- ఒకే కనీస మద్దతు ధర ఎందుకు ఇవ్వడం లేదు. నాణ్యమైన పత్తిని పండిస్తున్న తెలంగాణ రైతు పట్ల ఎందుకీ వివక్ష? గుజరాత్ పత్తికి మద్దతు ధరగా క్వింటాకు రూ.8,257 చెల్లిస్తున్న కేంద్రం.. తెలంగాణకు రూ. 7,521 మాత్రమే ఇవ్వడం దుర్మార్గం. గుజరాత్‌కు ఒక నీతి, తెలంగాణకు ఒక నీతా? అని హరీశ్‌రావు పేర్కొన్నారు.కాగా తెలంగాణ రాష్ట్రం ఏర్ప డ్డ తర్వాత ప్రతి బతుకమ్మ పండుగకు రాష్ట్రంలోని ఆడ బిడ్డలందరికీ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చీరలను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. ఆ బతుకమ్మ చీరలతో ఆడబిడ్డలు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేవారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బతుకమ్మ చీరలు మాయమయ్యాయి. బతుకమ్మ చీరలపై ప్రజలు ప్రశ్నిస్తే.. మంత్రులు పొంతన లేని సమాధానాలు

మిగతా 2లో..

## కాటేసిన కల్తీ మద్యం

**బిహార్ ఘటనలో 20కి చేరిన మృతులు**

**పట్నా(జనంసాక్షి):** సంపూర్ణ మద్య నిషేధం అమల్లో ఉన్న బిహార్ రాష్ట్రంలో మరోసారి కల్తీ మద్యం కాటేసింది. సివాన్, సారణ్ జిల్లాల్లో ఈ కల్తీ మద్యం కారణంగా మృతిచెందిన వారి సంఖ్య 20కి పెరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ముగ్గురిని అరెస్టు చేసినట్లు సివాన్ ఎస్పీ అమితేశ్ కుమార్ గురువారం వెల్లడించారు. కల్తీ మద్యం విక్రయాలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గానూ పంచాయతీ బీట్ పోలీసు అధికారులను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.అక్టోబరు 15న సివాన్, సారణ్ జిల్లాలకు చెందిన కొందరు కల్తీ మద్యం తాగి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. వీరిని ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఇప్పటివరకు 20 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.కాగా.. బిహార్ లో మద్యం వినియోగం, విక్రయాలపై 2016 ఏప్రిల్‌లోనే పూర్తిగా నిషేధం విధించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఇక్కడ అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఇక, కల్తీ మద్యం కారణంగా కొన్నేళ్లుగా వందల మంది ప్రాణాలు కోల్పోతున్నారు.



### 'బిష్ణోయ్ గ్యాంగ్'పై చర్యలు తీసుకోవడంలో కెనడా విఫలం

**భారత్**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధమున్న వ్యక్తులను అప్పగించాలని భారత్ అనేకసార్లు కెనడాను కోరినప్పటికీ అక్కడ నుంచి ఎటువంటి స్పందన రాలేదని భారత్ పేర్కొంది.ఆ ముఠాపై చర్యలు తీసుకోవడంలో విఫలమైందని స్పష్టం చేసింది. ట్రూడో ప్రభుత్వం తీరు, నిరాధార ఆరోపణలవల్లే తాజా సంక్షోభం ఏర్పడిందని ఉద్ఘాటించింది. తాజా పరిణామాలపై

మిగతా 10లో..



## తెలంగాణ కోసం కొట్లాడేది కేవలం బీఆరెస్సే..

- బీజేపీ మత రాజకీయాలు చేస్తోంది
- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో దోపిడీ పెరిగింది
- బీఆర్‌ఎస్‌వీ సమావేశంలో కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్(జనంసాక్షి):** రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడే ప్రసక్తే లేదు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం బంద్ అయితే.. సమాజం తరపున కొట్లాడడం బంద్ అయితే.. పేద ప్రజల తరపున మాట్లాడడం బంద్ అయితే తెలంగాణ మూగబోతది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎందుకంటే బీజేపోడు మాట్లాడడు. తెలంగాణన నాశనం చేసిన బీజేపోడు మెసలడు. బడే భాయ్ చోటే భాయ్ ఒక్కటే. పైననేమో జూమ్లా పీఎం.. ఇక్కడ్నేమో హౌలా సీఎం.. ఈయనకు ఏం తెల్వది.. ఆగమాగం అవుతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వీ సమావేశంలో కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దోచుకోవడంలో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఓ బిల్డర్ తనకు వద్దకు వచ్చి.. హైదరాబాద్‌లో కరెంట్

మిగతా 2లో..



## పట్టాలపై మళ్లీ ప్రమాదం

**అగర్తలా- లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం.. పట్టాలు తప్పిన 8బోగీలు!**

**గువాహటి(జనంసాక్షి):** అస్సాంలోని దిమా హసావో జిల్లాలో రైలు ప్రమాదం చోటుచేసుకుంది. లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది. అగర్తలా నుంచి ముంబయికి బయల్దేరిన ఈ రైలు ఇంజిన్‌తో పాటు ఎనిమిది బోగీలు పట్టాలు తప్పాయి.అస్సాంలోని దిబలోంగ్ స్టేషన్ వద్ద ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం.

మిగతా 2లో..

### ట్రైన్ రిజర్వేషన్ 60 రోజులకు కుదింపు

**కాల వ్యవధిలో మార్పులు చేసిన రైల్వేశాఖ**

**నవంబర్ ఒకటో తేది నుంచి అమలు**

వార్త 2లో

## కమలానే గెలవాలి

**ఆమె అధ్యక్షురాలు కావాలని కోరుకుంటున్నాం.. చైనా ఆసక్తికర వ్యాఖ్యలు**



**బీజింగ్(జనంసాక్షి):** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈ ఎన్నికలపై చైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కమలా హారిస్ విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు వెల్లడించింది.అందుకు కారణాలను కూడా తెలిపింది. ద్వైపాక్షిక సంబంధాలను దృష్టిలో ఉంచుకుని హారిస్ వైపు మొగ్గు చూపుతున్నట్లు చైనా జాతీయ సలహా సంఘం తాజాగా వెల్లడించింది.అమెరికా అధ్యక్ష ఎన్నికలపై వ్యాఖ్యలు చేయడానికి ఆసక్తి లేదని జాతీయ సలహా సంఘం చైనీస్ పీపుల్స్ పొలిటికల్ కన్సల్టేటివ్ కాన్ఫరెన్స్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు జియా కింగ్‌గో తెలిపారు.

మిగతా 2లో..

### కోటాలో రాలిన విద్యాకుసుమం

**తాజాగా మరో విద్యార్థి ఆత్మహత్య..**

**ఏడాదిలో 19కి చేరిన మృతుల సంఖ్య**

వార్త 2లో

## హరియాణాలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

**నూతన సీఎంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణం**



**చండీగఢ్(జనంసాక్షి):** హరియాణాలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. సీఎంగా నా యబ్‌సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం చేశారు.

మిగతా 2లో..

## గాజాలోని పాఠశాలపై గర్జించిన ఇజ్రాయెల్

**వైమానిక దాడిలో 15మంది మృతి.. పలువురికి గాయాలు**

**హెజ్‌బొల్లా స్థావరాల్లో రష్యా ఆయుధాలు • మీడియా సమావేశంలో నెతన్యాహు ప్రకటన**



**గాజా(జనంసాక్షి):** గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఉత్తర గాజాలో ఇజ్రాయెల్ వైమానిక దాడికి దిగింది. తాత్కాలిక శిబిరంగా ఉన్న ఓ పాఠశాలపై జరిపిన వైమానిక దాడిలో 15 మంది మృతి చెందినట్లు పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. మృతుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నట్లు తెలిపింది. జబలియాలోని అబు హుస్సేని స్కూల్ వద్ద జరిపిన ఈ దాడిలో డజన్ల మంది గాయపడ్డారని ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. వీరిలో అనేకమంది మహిళలు, చిన్నారుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. మరో వైపు, పాఠశాల వద్ద హమాస్, ఇస్లామిక్ జిహాద్ మిలిటెంట్లే లక్ష్యంగా దాడి చేసినట్లు ఇజ్రాయిల్ పేర్కొంది.

మిగతా 2లో..

### ఇరాన్‌పై దాడి చేస్తే ఊరుకోం

**తీవ్రపరిణామాలుంటాయ్.. ఐఆర్‌జీసీ చీఫ్ హెచ్చరిక**

**బీరూట్(జనంసాక్షి):** ఇరాన్‌పై ప్రతిదాడి చేస్తే ఆ తర్వాత చోటు చేసుకొనే పరిణామాలకు ఇజ్రాయెల్ బాధపడాల్సి ఉంటుందని ఐఆర్‌జీసీ చీఫ్ హసన్ సలామీ హెచ్చరించారు. ఇటీవల ఇజ్రాయెల్ దాడిలో చనిపోయిన

మిగతా 2లో..





## హూతీలపై అమెరికా బాంబుల వర్షం

**ఏకంగా బి-2 స్టెల్త్ బాంబర్లతో ఏకబిగిసిన దాడులు**

**బీరూట్(జనంసాక్షి):** యెమెన్‌లో హూతీ రెబల్స్‌పై అమెరికా తీవ్రస్థాయిలో దాడి చేసింది. ఏకంగా బి-2 స్టెల్త్ బాంబర్లను రంగంలోకి దింపింది. గురువారం తెల్లవారుజామున యెమెన్‌పై దాడులు చేసింది.ఈవిషయాన్ని రక్షణ మంత్రి లాయిండ్ ఆస్టిన్ స్వయంగా వెల్లడించారు. మొత్తం ఐదు అండర్‌గ్రౌండ్ ఆయుధ డిపోలను బి-2 స్టెల్త్ బాంబర్లు ధ్వంసం చేసినట్లు

మిగతా 2లో..

## సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

### కేంద్రానికి సిఫార్సు చేసిన సిజెఐ డివై చంద్రచూడ్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నవంబర్ 10తో ముగియనుంది. దాంతో తన తరువాత సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ఆయన కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. సుప్రీంకోర్టులో చంద్రచూడ్ తర్వాత సీనియర్ జడ్జిగా ఖన్నా ఉన్నారు. జస్టిస్ చంద్రచూడ్ సిఫార్సులను కేంద్రం ఆమోదిస్తే 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా నియమితులు కానున్నారు. నియమితులైతే 2025 మే 13 వరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవిలో ఉంటారు. 2019లో ఢిల్లీ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఖన్నా పదోన్నతి పొందారు. నిబంధనల ప్రకారం జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రతిపాదనను కేంద్ర న్యాయశాఖ పరిశీలించి ప్రధానమంత్రికి పంపిస్తుంది. ప్రధాని మోదీ ఆమోదం తరువాత రాష్ట్రపతి వద్దకు వెళుతుంది. రాష్ట్రపతి ఆమోదముద్రతో తదుపరి ప్రధాన న్యాయమూర్తి ఎంపిక ఖరారవుతుంది. 2022 నవంబర్ 9వ తేదీన ఛీఫ్ జస్టిస్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ డీవై చంద్రచూడ్ ఎక్కువకాలం ఈ పదవిలో ఉన్నారు. సంప్రదాయం ప్రకారం సీజేఐ తన తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డివై చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్‌గా ఉన్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా బార్ కౌన్సిల్ ఆఫ్ ఢిల్లీలో న్యాయవాదిగా 1983లో పేరు నమోదు చేసుకున్నారు. తీస్ హజారీ కోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. ఆ తరువాత ఢిల్లీ హైకోర్టులో న్యాయవాదిగా కొనసాగారు. 2004లో ఇన్‌కంటాక్స్ శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. ఢిల్లీ హైకోర్టులో ఎమికస్ క్యూరీగా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలు అందించారు. ఆ తరువాత 2005లో ఢిల్లీ హైకోర్టు అడిషనల్ జడ్జిగా, 2006లో శాశ్వత న్యాయమూర్తిగా నియామితులయ్యారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ఢిల్లీ జ్యుడీషియల్ అకాడమీ ఛైర్మన్‌గా, ఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ ఇన్‌ఛార్జిగా కొనసాగారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఏ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించకుండానే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఎలక్టోరల్ బాండ్స్, ఆర్టికల్ 370 తొలగింపు, సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్ సంబంధిత కేసుల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా పాత్ర కీలకమైంది. కాగా నవంబరు 11న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ మరుసటిరోజు అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సీజేఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ చంద్రచూడ్ 2022 నవంబరు 9 న జస్టిస్ యూయూ లలిత్ స్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల కాలంలో రెండేళ్ల పాటు సీజేగా ఉన్నది చంద్రచూడ్ మాత్రమే. అంతేకాదు, జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ విశ్వనాథ్ చంద్రచూడ్ సుప్రీంకోర్టు 16 ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. అత్యధికాలం సీజేఐగా పనిచేసింది కూడా ఆయనే. ఏకంగా 7 సంవత్సరాల 139 రోజుల పాటు పదవీలో కొనసాగారు.

## కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

తమిళనాడులో కేంద్రీకృతమైన అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితలం ఆవర్తనం కొనసాగుతుందని.. సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశకు వంగి ఉందని పేర్కొంది. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఈ నెల 20 వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. దాని ప్రభావంతో 22 వరకు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని.. ఆ తర్వాత వాయువ దిశగా పయనిస్తూ మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడేందుకు అవకాశాలున్నాయని చెప్పింది. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలతో పాటు వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, నారాయణపే, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలుపడుతాయని ఐఎండీ అంచనా వేసింది.

## ట్రైన్ రిజర్వేషన్ 60 రోజులకు కుదింపు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** టికెట్ రిజర్వేషన్లకు సంబంధించి భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ప్రయాణానికి 120 రోజుల ముందుగానే బుకింగ్ చేసుకునే సదుపాయం ఉండగా.. దానిని 60 రోజులకు కుదించింది. ఇందుకోసం ఐఆర్‌సీటీసీ నిబంధనల్లో మార్పులు చేసింది. నవంబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది. అయితే, ఇప్పటికే బుకింగ్ చేసుకున్న వారికి మాత్రం ఎటువంటి ఇబ్బంది ఉండదని రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. కొత్త నిబంధన నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నప్పటికీ.. అక్టోబర్ 31 వరకు బుకింగ్ చేసుకునే వారికి పాత నిబంధన వర్తిస్తుంది. తాజ్ ఎక్స్‌ప్రెస్ , గోమతి ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్ల బుకింగ్‌లో ఎటువంటి మార్పూ లేదు. ఇప్పటికే వాటిలో బుకింగ్ వ్యవధి తక్కువగా ఉంది. ఇక విదేశీ పర్యటకులు మాత్రం 365 రోజుల ముందుగానే టికెట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా.. ఇందులోనూ ఎలాంటి మార్పూ లేదు. ఇదిలా ఉంటే, గతంలోనూ రైల్వే ముందస్తు బుకింగ్ ప్రయాణానికి 60 రోజుల ముందే ఉండేది. దానిని 120 రోజులకు పెంచిన భారతీయ రైల్వే.. తాజాగా మళ్లీ మునుపటి వ్యవధికే మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ షేరు విలువ 2 శాతం మేర క్షీణించి రూ.873 వద్ద ట్రేడవుతోంది. గడువు కుదింపు వల్ల ఆ మేర క్యాన్సిలేషన్లు తగ్గి ఐఆర్‌సీటీసీకి ఆదాయం తగ్గే అవకాశం ఉండడమే దీనికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు.

## కమలానే గెలవాలి

చైనా రాజకీయ సంస్థ కూడా. ఎన్నికల్లో అధ్యక్ష పదవివిపై తమ పౌరుల అభిప్రాయాన్ని సర్వే చేసిన అనంతరం చైనా తమ అభిప్రాయాన్ని ప్రకటించింది. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అమెరికాతో చైనా ద్వైపాక్షిక సంబంధాలు బాగా క్షీణించాయని పేర్కొంది.

"ట్రంప్ హయాంలో రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించడంతో పాటు తీవ్ర ఘర్షణ తలెత్తింది. ఆయన చైనాపై తప్పుడు ఆరోపణలు చేశారు. ఇప్పటికీ మాకు బైడెన్ ప్రభుత్వంతో విభేదాలు ఉన్నాయి. అయితే.. ట్రంప్ అధికారంలో ఉన్నప్పుడు చైనాకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాల ప్రభావం బైడెన్ ప్రభుత్వంలోనూ కొనసాగుతున్నాయి. అయినప్పటికీ బైడెన్ నేతృత్వంలో చైనా పట్ల అమెరికా విధానం స్థిరంగా ఉంది. ఇరు దేశాల నేతలు భేటీ అవుతున్నారు. సమస్యల పరిష్కారంపై చర్చలు జరుపుతున్నారు" అని జియా కింగ్‌గో పేర్కొన్నారు."ట్రంపా, హారిసా అనే విషయంలో చైనా పౌరుల ఉద్దేశాలు వేర్వేరుగా ఉండొచ్చు. నా వరకు హారిస్ వస్తే బాగుంటుంది. ట్రంప్‌తో ఇది వరకే చేదు అనుభవం ఉంది. మరోసారి ఆ పరిస్థితిని కోరుకోవడం లేదు" అని పేర్కొన్నారు. కాగా.. కరోనా మహమ్మరి చైనా నుంచే పుట్టుకొచ్చిందంటూ నాడు ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ ఆరోపణలను చైనా ఖండించింది. చైనా నుంచి దిగుమతులపై ట్రంప్ భారీగా సుంకాలు విధించారు. బైడెన్ యంత్రాంగం అవే సుంకాలను కొనసాగిస్తోంది. అయితే.. మరోసారి అధికారం చేపడితే.. చైనా వస్తువులపై మరింత సుంకాన్ని విధిస్తామని ట్రంప్ పేర్కొనడంపై డ్రాగన్ ఆందోళన చెందుతున్నట్లు అవగతం అవుతోంది. ఈ క్రమంలోనే కమలాహారిస్ విజయం సాధించాలని ఆశిస్తోంది.కాగా అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు చేస్తున్నారు. ఈ క్రమంలో అమెరికాలోని వలసల వ్యవస్థపై ఉపాధ్యక్షురాలు రిపబ్లికన్ అభ్యర్థి కమలా హారిస్ కీలక వ్యాఖ్యలు చేశారు.అధ్యక్షురాలిగా ఎన్నికైతే వలసల వ్యవస్థను సరిచేసే బిల్లుపై తొలి సంతకం చేస్తానని పేర్కొన్నారు.

# మూసీపై అసెంబ్లీలో చర్చిద్దాం రండి



నేడు మూసీ నది కాలుష్యానికి ప్రతీకగా మారింది. 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయి. మల్లన్నసాగర్‌లో మునిగిపోయిన 14 గ్రామాల్లో ఎలా వ్యవహరించారో తెలుసా? మేం ఉన్నపళంగా, నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించలేదు. నిర్వాసితులకు రెండుపడక గదుల ఇళ్లు కేటాయించి, రూ.25వేలు ఇచ్చాం. చెరువుల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలనే హైడ్రా కూల్చింది. మూసీ పరివాహకంలో ఎవరి ఇళ్లను హైడ్రా కూల్చలేదు. చినుకు పడితే చాలు హైదరాబాద్‌లో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్లపై పడిన వర్షపు నీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా.. అలాగే రోడ్లపై ఉండాలా?' అని సీఎం ప్రశ్నించారు. అసలు ప్రాజెక్టుకు ఎందుకు చేపట్టారో వివరించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మూసీ సుందరీకరణ అంశంపై వివాదం మరింత చెలరేగుతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం మీడియా ముందుకు వచ్చారు. మూసీ వివాదంపై స్పష్టత ఇచ్చారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశిరచే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. విద్యావంతుల నుంచి నిరక్ష్యరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పించాలన్నారు. గత ప్రధానులు పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేశారని.. గత ప్రధానులు సంస్కరణలు తెచ్చిన ప్రతిసారీ కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చిందని సీఎం గుర్తు చేశారు. 10 నెలలుగా అధికారులు నిద్రాహారాలు మాని మూసీపై పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. మూసీ నదిలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారన్నారు. విప్లవాత్మక నిర్ణయా లను వ్యతిరేకించే వాళ్లు ఎప్పుడూ ఉంటారని అన్నా రు. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండే దన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్టాన్ని దోచు కున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడు తున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారు. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.'మూ సీ సుందరీకరణ కోసం ప్రణాళికలు రూపొందిం చామని కేటీఆర్ అనలేదా? అడ్డుకుం టున్న నేతలు 3 నెలలు మూసీ ఒడ్డున జీవించాలి. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల 3 నెలలు మూసీ ఒడ్డున ఉండాలి. వాళ్లు 3 నెలలు అక్కడ ఉంటామంటే కావాల్సిన వసతులు కూడా కల్పిస్తాం. ఆ ముగ్గురూ మూడు నెలలు అక్కడ ఉంటే.. ఈ ప్రాజెక్టును ఆ పేస్తాం. మూసీ పరివాహకంలోనే ఉండి ప్రజల కోసం పోరాడాలి, వారి జీవితం బాగుందని నిరూపించాలి. మూసీ ప్రజల కోసం ఏం చేద్దామో అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలి. మూసీ పునరుజ్జీవం కోసం మీ వద్ద ఉన్న ప్రణాళిక చెప్పండి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాన్నారు.

## తెలంగాణ రైతుల పట్ల కేంద్రం వివక్ష

చెబుతున్నారు. కేసీఆర్ ఏటా ఇచ్చే బతుకమ్మ చీరలను కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి ఎందుకు బంద్ చేసిందన్న దానికి సమాధానం చెప్పకుండా మంత్రి సీతక్క పొంతన లేని వ్యాఖ్యలు చేయడం శోచనీయం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. మా ప్రభుత్వం ఏటా రూ. 300 కోట్లతో బతుకమ్మ చీరెలు పంపిణీ చేసిందని ఒప్పుకున్నందుకు ముందుగా మీకు ధన్యవాదాలు అని సీతక్కను ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అయితే అంతకు మించిన ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కల్పించినట్లు భ్రమలు కలిపించే ప్రయత్నం చేయడం హాస్యాస్పదం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహిళలకు ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలు అమలు చేయకుండా, ప్రచారం కోరుకోవడం ముఖ్యమంత్రితో పాటు మంత్రులకు అలవాటుగా మారింది. మహాలక్ష్మి పథకానికి ఈ రాష్ట్రంలోని రేషన్ కార్డు కలిగి ఉన్న 93 లక్షల కుటుంబాలలో 18 ఏళ్లు నిండిన ఒక్క మహిళను అర్హులుగా తీసుకున్నా.. 10 నెలలుగా నెలకు రూ. 2,500 చొప్పున 93 లక్షల మహిళలకు ఒక్కోక్కరికీ రూ. 25,000 వేలు బాకీ పడ్డారు. అంటే మొత్తం రూ. 23,250 కోట్లు. మహాలక్ష్మి అమలు చేయకుండా మోసం చేయడమే కాకుండా రూ. 3,325 కోట్ల లెక్క చెప్పి, చెల్లించాల్సిన రూ. 23,250 కోట్లు కప్పి పుచ్చారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇది కాకుండా కళ్యాణ లక్ష్మి చెక్కులకు అదనంగా తులం బంగారం ఇస్తామని మాట తప్పారు. రూ. 500 గ్యాస్ పథకం, 200 యూనిట్ల గృహజ్యోతిని కొందరికే పరిమితం చేశారు. హామీల అమలు విషయంలో చేసింది గోరంత, చెప్పుకునేది కొండంత అని విమర్శించారు.

## అక్రమ వలసదారులకు పౌరసత్వం రాజ్యాంగబద్ధమే

జనాభాను కలుపుకోలేదు మరీ తక్కువగాను విలీనం చేసుకోలేదు" అని పేర్కొన్నారు.మరోవైపు, సెక్షన్ 6ఎ రాజ్యాంగ విరుద్ధమని జస్టిస్ పార్దీవాలా అభిప్రాయపడ్డారు. "చట్టం అమల్లోకి వచ్చే సమయంలో చెల్లుబాటు కావచ్చు కానీ కాలక్రమేణా తాత్కాలికంగా లోపభూయిష్టంగా మారుతుంటుంది. ఒక రాష్ట్రంలో వివిధ జాతుల సమూహాలు ఉన్నంత మాత్రాన ఆర్టికల్ 29(1)ను ఉల్లంఘించడం కాదు" అని జస్టిస్ పార్దీవాలా వ్యాఖ్యానించారు.పౌరసత్వ చట్టం-1955 సెక్షన్6ఎ ప్రకారం, 1966 జనవరి నుంచి 1971 మార్చి 25లోపు అసోంకు వచ్చిన వలసదారులు పౌరసత్వం కోరవచ్చు. ఈ నిబంధనను 1985లో అసోం అకార్డ్ తర్వాత తీసుకొచ్చారు. అసోంలోకి బంగ్లాదేశ్ వలసలపై ఉద్యమించినవారితో కేంద్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందమే ఇది. దీని చట్టబద్ధతపై అసోంలోని కొన్ని స్థానిక గ్రూపులు న్యాయస్థానంలో సవాలు చేశాయి. ఇది రాజ్యాంగ పీఠికకు విరుద్ధమని, పౌరహక్కుల ఉల్లంఘనగా పేర్కొంటూ రాజకీయ హక్కులను హరించడమేనని వాదించాయి.

## షేక్ హసీనాపై అరెస్టు వారెంట్..

పరచాలని ఐసీటీ చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం తన ఆదేశాల్లో పేర్కొన్నారు.రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్‌హసీనా పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. తర్వాత నుంచి ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు జరిగిన మారణహోమం, ఇతర నేరాల ఆరోపణలపై హసీనాకు వ్యతిరేకంగా ఐసీటీకి 60 ఫిర్యాదులు అందాయి. వాటిపై ట్రైబ్యునల్ ఇటీవల దర్యాప్తు ప్రారంభించింది. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆమెను బంగ్లాదేశ్‌కు రప్పిస్తామని, ఆమెపై అరెస్టు వారెంట్లు జారీ చేస్తామని ఐసీటీ నూతన ప్రాసిక్యూటర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆమెను స్వదేశానికి రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది.హసీనా పాలనపై తీవ్ర నిరసన వ్యక్తంచేసిన విద్యార్థి సంఘాలు ఆమె భారత్‌లో ఉండటాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదిలాఉంటే.. హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) భారత ప్రభుత్వాన్ని డిమాండు చేసిన సంగతి తెలిసిందే. మరోపక్క ఆమె దౌత్య పాస్‌పోర్టు రద్దయిన సంగతి తెలిసిందే. హసీనా హయాంలో ఎంపీలకు జారీ చేసిన దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లా హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పాస్‌పోర్టు ఉన్నవారు కొన్ని నిర్దిష్ట దేశాలు వీసా లేకుండా ప్రయాణించే వీలు ఉంటుంది. ఆగస్టు 5న పదవి నుంచి దిగిపోయి భారత్‌కు చేరుకున్న తర్వాత బహిరంగంగా ఎక్కడా కనిపించలేదు.ఇదిలా ఉంటే.. హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం అన్ని యత్నాలు చేస్తుందని ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ గతంలో పేర్కొంది. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్‌పైనే ఉందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## పట్టాలపై మళ్లీ ప్రమాదం

ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాలేదని రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ మధ్యాహ్నం 3.55 గంటలకు జరిగిన ఈ రైలు ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియరాలేదని చెప్పారు. పవర్ కార్, ఇంజిన్‌తో పాటు ఎనిమిది కోచ్‌లు పట్టాలు తప్పాయన్నారు. ఈ ఘటన గురించి సమాచారం అందగానే.. సహాయక బృందాలు చేరుకున్నాయని తెలిపారు. ఈ ఘటనతో లుమ్‌డింగ్-బాదర్‌పూర్ సింగిల్-లైన్ హిల్ సెక్షన్‌లో రైళ్ల రాకపోకలు నిలిపివేసినట్లు వెల్లడించారు.

## కోటాలో రాలిన విద్యాకుసుమం

**కోట(జనంసాక్షి):** రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. నీట్ ప్రవేశపరీక్షకు సిద్ధమవుతున్న ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు.ఈ ఏడాది ఇది 19వ మరణం కావడం గమనార్హం.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని మిర్జాపూర్‌కు చెందిన అశుతోష్ చౌరాసియా (20) ఏడు రోజుల క్రితమే కోటాకు వచ్చి నీట్‌కు సిద్ధమవుతున్నాడు. బుధవారం రాత్రి బాధితుడి కుటుంబసభ్యులు అతడిని ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించగా స్పందించలేదు. దీంతో విషయాన్ని పేయింగ్ గెస్టు అకామిడేషన్(పీజీ) నిర్వాహకుడికి తెలుపగా, అతడు గదికి వెళ్లి ఎన్నిసార్లు పిలిచినా తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారమిచ్చారు. వారు ఘటనా స్థలానికి వెళ్లిచూడగా గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని కనిపించాడు. అయితే ఈ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. బాధితుడి కుటుంబానికి సమాచారం ఇచ్చామని.. వారు వచ్చిన తర్వాత పోస్టుమార్టం నిర్వహిస్తామన్నారు.ఇక, వివిధ పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన కోటాలో విద్యార్థులు ఒత్తిడి కారణంగానే బలవన్మరణాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆత్మహత్యలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాజస్థాన్ ప్రభుత్వం పలుమార్లు పేర్కొంది.

## హరియాణాలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆ యనతో ప్రమాణం చేయించారు. దీనికి ముందు ఆయన వాల్మీకి ఆలయంలో పూజలు చేశారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం వేగంగా ముందుకువెళ్తుందని చెప్పారు. పంచకులలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్డీయే కూటమి నేతలు హాజరయ్యారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ.. భాజపా అనూహ్య విజయాన్ని నమోదు చేసింది. 90 మంది సభ్యులు ఉన్న అసెంబ్లీకి భాజపా నుంచి 48 మంది ఎన్నికయ్యారు. అనంతరం సీఎం ఎంపికపై జరిగిన చర్చల్లో.. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చిన నాయబ్ సింగ్ సైనీవైపే అంతా మొగ్గు చూపారు.

# గాజా పాఠశాలపై గర్జించిన ఇజ్రాయెల్

హెజ్‌బొల్లా స్థావరాల్లో రష్యా ఆయుధాలు: నెతన్యాహు ఇజ్రాయెల్ హెజ్‌బొల్లాల మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఈక్రమంలో ఇజ్రాయెల్ దళాలు హెజ్‌బొల్లాకు చెందిన సొరంగాలను కనుగొన్న విషయం తెలిసిందే.ఈక్రమంలో ఆ సొరంగాల్లో రష్యాకు చెందిన ఆయుధాలు ఉన్నాయని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈమేరకు వెల్లడించారు.'దక్షిణ లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై మా దళాలు జరిపిన సోదాల్లో రష్యాకు చెందిన అత్యాధునిక ఆయుధాలు కనుగొన్నాం. లిటాని నదికి దక్షిణాన లెబనాన్ ఆర్మీకి మాత్రమే ఆయుధాలు కలిగిఉండే అనుమతి ఉందని 2006లో యూఎన్ భద్రతామండలి తీర్మానించింది. అయినప్పటికీ హెజ బొల్లా ఆ ప్రాంతాల్లో వందలాది సొరంగాలను తవ్వి.. స్థావరాలుగా మార్చుకుంది. అక్కడే రష్యాకు చెందిన ఆయుధాలు లభించాయి. లెబనాన్‌లో కొత్త అంతర్యుద్ధం ఒక విషాదంగా మారుతుంది. ఒకరిని రెచ్చగొట్టడం మా లక్ష్యం కాదు. లెబనాన్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకొనే ఉద్దేశం మాకు లేదు. లెబనాన్ సరిహద్దుల్లో నివసిస్తున్న మా పౌరులు సురక్షితంగా తమ ఇళ్లకు చేరడమే మా లక్ష్యం' అని నెతన్యాహు పేర్కొన్నారు.గత నెలలో ఇరాన్ మద్దతుతో లెబనాన్‌లోని హెజ్‌బొల్లాలో ఇజ్రాయెల్ దళాలు జరిపిన సోదాల్లో రష్యా, చైనాకు సంబంధించిన ఆయుధాలు కనుగొన్నట్లు వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఇక, హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించినప్పటినుంచి లెబనాన్‌లో సుమారు 1,373 మంది మృతిచెందినట్లు లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వశాఖ పేర్కొంది..గత నెలలో ఇరాన్ మద్దతుతో లెబనాన్‌లోని హెజ్‌బొల్లాలో ఇజ్రాయెల్ దళాలు జరిపిన సోదాల్లో రష్యా, చైనాకు సంబంధించిన ఆయుధాలు కనుగొన్నట్లు వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఇక, హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించినప్పటినుంచి లెబనాన్‌లో సుమారు 1,373 మంది మృతిచెందినట్లు లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వశాఖ పేర్కొంది.

### హూతీ రెబల్స్‌పై అమెరికా బాంబుల వర్షం

వెల్లడించారు.ఎర్ర సముద్రంలో పౌర నౌకలను లక్ష్యంగా చేసుకోవడానికి హూతీలు వినియోగించే ఆయుధాలను భద్రపర్చే డిపోలని ముగ్గురు అమెరికా అధికారులు సీఎన్ఎన్‌కు వెల్లడించారు. "మా నుంచి తప్పించేందుకు వీలుగా శత్రువులు తమ ఆయుధాలను ఎంత లోతుగా దాచినా వదిలిపెట్టమన్న విషయం ఈ దాడితో నిరూపితమైంది. ఇక మా వాయుసేన బీ-2 స్టెల్త్ బాంబర్ వినియోగంతో.. అవసరమైనప్పుడు ప్రపంచవ్యాప్తంగా దాడి చేయడంలో మాకున్న సామర్థ్యం ఏమిటో చెప్పినట్లైంది. హూతీల సామర్థ్యాన్ని కుప్పకూల్చాలని అధ్యక్షుడు జోబైడెన్ జారీ చేసిన ప్రత్యేక ఆదేశాల మేరకే ఈ దాడిని చేపట్టాం. వారు భవిష్యత్తులో చేసే దాడులకు తీవ్ర పరిణామాలుంటాయని మేము హెచ్చరిస్తున్నాం" అని లాయిడ్ ఆస్టిన్ వ్యాఖ్యానించారు. హూతీలపై అమెరికా తొలిసారి బీ-2 వాడినట్లైంది. సాధారణ ఫైటర్ జెట్లతో పోలిస్తే ఈ యుద్ధవిమానం అత్యంత శక్తిమంతమైంది. సుదూర లక్ష్యాలను కూడా అవలీలగా ఛేదిస్తుంది. అంతేకాదు.. అత్యంత భారీ బాంబులను ఇది మోసుకెళ్లగలదు. ఇప్పటివరకు అమెరికా కేవలం సాధారణ ఫైటర్ విమానాలనే హూతీలపై వాడింది. ఇప్పటికే పశ్చిమాసిలోయా ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు పతాకస్థాయిలో ఉన్న వేళ అమెరికా సైనికదళాలు అక్కడ కాలు మోపనున్నాయి. థాడ్ గగనతల రక్షణ వ్యవస్థను కూడా అమెరికా అక్కడ మోహరిస్తోంది. ఈ నేపథ్యంలో యెమెన్‌లో హూతీని దెబ్బతీసేందుకు ఈ దాడి జరిగింది.గాజాలో యుద్ధం మొదలైన నాటినుంచి హూతీ రెబల్స్ ఎర్ర సముద్రంలోని నౌకలపై దాదాపు 100 వరకు డ్రోన్, క్షిపణి దాడులను నిర్వహించారు.

### ఇరాన్‌పై దాడి చేస్తే తీవ్ర పరిణామాలుంటాయ్

జనరల్ అబ్బాస్ నీలోఫర్సన్ అంత్యక్రియల్లో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "పొరబాటున కూడా ఈ ప్రాంతంలో లేదా ఇరాన్‌పై గానీ దాడి చేస్తే.. మేము కచ్చితంగా తీవ్రంగా సమాధానం చెబుతాం" అని సలామీ పేర్కొన్నారు.అమెరికా పంపించిన థాడ్ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థ ఏమాత్రం ఆధారపడదగినది కాదని సలామీ విమర్శించారు. తమపై దాడులు చేసి ఎవరూ సురక్షితంగా ఉండలేరన్నారు. ఇజ్రాయెల్ బలహీనతలు తమకు బాగా తెలుసని పేర్కొన్నారు.మరోవైపు ఇజ్రాయెల్ దాడులను దౌత్యపరంగా కూడా ఎదుర్కొనేందుకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చి పశ్చిమాసియా దేశాల్లో పర్యటిస్తూ మద్దతు కూడగడుతున్నారు. తాజాగా ఆయన నేడు కైరోకు చేరుకొన్నారు. నేడు ఈజిప్ట్ ఉన్నతాధికారులతో చర్చలు మొదలుపెట్టారు. ఇప్పటికే సౌదీ అరేబియా, ఖతర్, ఇరాక్, లెబనాన్‌లో పర్యటించిన విషయం తెలిసిందే.అక్టోబర్ 1వ తేదీన ఇరాన్ భారీ బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయెల్‌పై దాడులు చేసింది. వీటిల్లో కొన్ని లక్ష్యాలకు అత్యంత సమీపంలో పడ్డాయి. మిగిలిన వాటిని ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలు అడ్డుకొన్నాయి.ఇరాన్ దాడికి ప్రతీకారం తీర్చుకోవడానికి ఇజ్రాయెల్ సన్నద్ధమైంది. చివరి క్షణంలో ఏమైనా మార్పులు చేర్పులు జరిగితే తప్ప.. ఇరాన్‌లో ఏయే లక్ష్యాలను ధ్వంసం చేయాలన్న అంశంపై ఇప్పటికే ఒక స్పష్టమైన ప్లాన్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు లక్ష్యాల జాబితాను ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్).. ప్రధాని నెతన్యాహుకు, రక్షణ మంత్రి యోవ్ గలాంట్‌కు సమర్పించినట్లు ఛానల్ 12 న్యూస్ పేర్కొంది. "లక్ష్యాలు స్పష్టంగా ఉన్నాయి. ఎప్పుడు దాడి చేయాలన్నదే నిర్ణయం కావాలి" అని కాన్ పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ కూడా ఓ కథనం ప్రచురించింది.

## తెలంగాణ కోసం కొట్లాడేది కేవలం బీఆరెస్సే..

కనెక్షన్ కోసం 25 లక్షలు సమర్పించుకున్నట్లు చెప్పాడు. కాంగ్రెస్ నేతలు అందినకాడికి దోచుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గత పది నెలల్లో అత్యంత కష్టకాలాన్ని ఎదుర్కొన్నాం. ఎవరూ ఊహించని విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ప్రతి పక్షంలో కూర్చుంటామని ఊహించలేదు. డిసెంబర్ 7న కేసీఆర్‌కు ప్రమాదం జరగడం.. మూడు నెలల పాటు ఇబ్బందికి గురయ్యారు. ఓ పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలతో దొంగల్లో కలిసిపోయారు. మన ఆడబిడ్డ కవితమ్మను ఐదున్నర నెలలు జైల్లో పెట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో కొట్లాడినం, పోరాడినం కానీ ఎవరికీ లొంగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించిన దానికి భిన్నంగా ఫలితాలు వచ్చాయి. ఇవాళ కేసీఆర్‌ను తలచుకుంటున్నారు. కేసీఆర్ సీఎంగా ఉంటే రైతుబంధు, బతుకమ్మ చీరలు వస్తుండే అని అనుకుంటున్నారు. కులమతాలకు అతీతంగా కేసీఆర్‌ను తలచుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్‌దో, కేటీఆర్‌దో కాదు.. ఇది తెలంగాణ ప్రజల గొంతుక అని కేటీఆర్ స్పష్టం చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష.. కేసీఆర్ నాయకత్వం, గులాబీ జెండానే తెలంగాణకు రక్షణ. ఈ పార్టీ మరో 75 ఏండ్ల పాటు ఒక డీఎంకే లాగా, శిరోమణి అకాలీదళ్ లాగా ఉంటది. ఈ పార్టీ మన తెలంగాణ ప్రజలది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో మనం జాగ్రత్తగా ఉండాలి. కాంగ్రెస్‌నే శత్రువుగా చూడాల్సిన అవసరం లేదు. తెలంగాణ సమాజానికి మరింత డేంజరస్ పార్టీ బీజేపీనే. మతాలను అడ్డంపెట్టుకుని, మతపరమైన రాజకీయాలు చేస్తూ.. దేవుడిని అడ్డుపెంట్టుకుని పిల్లలను రెచ్చగొడుతున్నారు. తెలంగాణకు చేసిందేమీ లేదు బీజేపీ. ఐఐటీ, ఐఐఎం, మెడికల్, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదు. ఆఖరికి ఒక్క నవోదయ పాఠశాల కూడా ఇవ్వలేదు. తెలంగాణకు ఏం ఇచ్చారని అడిగితే ఎవరు చెప్పరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు మాటలు రావు. కానీ పిల్లలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు. 32 జిల్లాల్లో పార్టీ ఆఫీసులు ఉన్నాయి. ప్రతి జిల్లాలో బీఆర్ఎస్వీ సమావేశాలు జరగాలి. మండలం, నియోజకవర్గం స్థాయిలో కమిటీలు వేసుకుందాం. సమర్థవంతమైన విద్యార్థి నాయకులు ఉన్నారు. వారిని జిల్లాలకు పంపుదాం. మండల కమిటీ, కాలేజీ కమిటీలను భర్తీ చేసి కొత్త నాయకత్వాన్ని ఎంకరేజ్ చేసుకుందాం. ఎక్కడికక్కడ సోషల్ మీడియాలో క్రియాశీలక పాత్ర పోషించాలి. కేసులకు భయపడొద్దు.. లీగల్ సెల్‌ను బలోపేతం చేస్తున్నాం. విద్యార్థి నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. బీఆర్ఎస్వీ లేని కాలేజీ ఉండొద్దు. విద్యార్థి నాయకులకు రాజకీయంగా అవకాశాలు ఇస్తాం. మున్సిపల్ చైర్మన్లు, జడ్పీ చైర్మన్లు ఇతర పదవుల్లో అవకాశాలు కల్పిస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

**అయినను పోయిరావలెను హస్తినకు..**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కామెంట్స్ చేశారు. పైసా పనిలేదు-రాష్ట్రానికి రూపాయి లాభం లేదు.. 10నెలలు - 25 సార్లు - 50 రోజులు.. పోను 25 సార్లు, రాను 25 సార్లు, నీ ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేసి సిల్వర్ జూబ్లీ కూడా చేస్తివి. తట్టా మట్టి తీసింది లేదు.. కొత్తగా చేసింది అసలే లేదు.. అయినను పోయి రావాలె హస్తినకు.. అంటూ ఎద్దేవా చేశారు.

## ఎమ్మెల్సీగా ఆశీర్వదిస్తే
# సేవకుడిలా పనిచేస్తా

- ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ డాక్టర్ వి నరేందర్
- నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తా
- ప్రతి పట్టభద్రుడు నవంబర్ 06 లోపు విధిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలి



**సైదాపూర్, అక్టోబర్ 17 (జనం సాక్షి) :** రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను ఎమెల్సీగా ఆశీర్వదించి గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని అన్నారు. సైదాపూర్ మండలంలోని పలు హైస్కూల్, జూనియర్, ఆదర్శ పాఠశాలలో గురువారం ప్రచారం నిర్వహించి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా నిరుదోగులకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తానని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించి వారు సులువుగా ప్రయివేట్, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా అందులో శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు... పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను విడుదలకు కృషి చేస్తానని .ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలను ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేయిస్తానని .. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలుకు కృషి చేస్తానన్నారు... ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, ప్రతి ఏడాది ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు... గతంలో ఎమ్మెల్సీ పదవిని రాజకీయాల కోసమే వాడుకున్నారని అన్నారు.. ఎమెల్సీగా ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని వెల్లడించారు... మోడల్ స్కూల్ టీచర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.. పోటీ పరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులు గ్రంథాలయాలకు వెళ్లి అందరూ చదువుకోలేరు కాబట్టి వారి సౌకర్యార్థం ప్రత్యేక యాప్ ను రూపొందిస్తున్నామని వెల్లడించారు.. ఈ యాప్ లో దేశంలోని అన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# జానపద కళలకు నిలయం తెలంగాణ

- కరీంనగర్ జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రాంతం జానపద కళలకు, సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని, ఆ కళల వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం రోజు స్థానిక ఫిలిమ్ భవన్ లో జిల్లా విద్యాశాఖ - సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన కళా ఉత్సవ్ 2024 కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ, బోనాలు మొదలైన పండుగలు జానపదుల జీవన విధానంతో ముడిపడి చిరకాలం నుంచి కొనసాగుతున్నాయని, అవి విలువలతో కూడిన సంస్కృతిని బోధిస్తాయని వివరించారు. ఇక్కడి జానపద కళలన్నీ ఈ నేలను సుసంపన్నం చేసాయని, తెలంగాణ జాతి వారసత్వాన్ని తెలిపే విధంగా ఉంటాయని ప్రశంసించారు. బాల్యం చాలా విలువైనదని పిల్లలు తమ సృజనాత్మకతను, కళలను ప్రదర్శించడానికి బాల్యమే అనువైనదన్నారు. వయసు పెరిగిన తర్వాత బాధ్యతలు, హోదాలు పెరగడం వల్ల ఇలాంటి ఆనందాన్ని పొందలేమన్నారు. కాబట్టి ఈ అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి సి.హెచ్.వి.ఎస్. జనార్దన రావు మాట్లాడుతూ... పిల్లల్లోని సృజనాత్మక నైపుణ్యాలను, కళలను వెలికితీయడానికి పాఠశాల విద్యాశాఖ తరపున ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు, మొదట మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారిని జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేసామని, జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారిని రాష్ట్రస్థాయికి పంపిస్తామని వెల్లడించారు.



### రాష్ట్రస్థాయికి విజేతల ఎంపిక..

ఈ సందర్భంగా కళా ఉత్సవ్ 2024లో జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలను రాష్ట్రస్థాయికి పంపనున్నట్టు జిల్లా విద్యా శాఖాధికారి సి.హెచ్.వి.ఎస్. జనార్దన్ రావు ప్రకటించారు. గాత్ర సంగీతంలో కె.అశ్విని, నృత్యంలో సి.హెచ్.నక్షత్ర బృందం, థియేటర్ ఆర్ట్స్ లో కె.సహస్ర , దృశ్యకళలు జి.ధరణి, సంప్రదాయ కథలు చెప్పడంలో బి.హర్షశ్రీ, వాద్య సంగీతంలో ప్రవీణ్ నాయక్ జిల్లాస్థాయిలో మొదటిని స్థానంలో నిలిచారని వీరిని రాష్ట్రస్థాయికి పంపనున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, న్యాయ నిర్ణయితలు గాజుల రవీందర్, నంది శ్రీనివాస్, చొప్పరి జయశ్రీ, కొత్తకొండ సత్యనారాయణ, కేబి శర్మ, స్తంభంకాడి గంగాధర్, శ్రీధర్, ఖాజా మంజూర్ అలీ, మురళీకృష్ణ, రాధాకృష్ణ పాల్గొన్నారు.




# హరీశ్, తలసాని చేపల పంపిణీ పేరుతో కోట్లు కొట్టేసారు

- ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆరోపణ




**హైదరాబాద్, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** గత 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో చేపల పంపిణీ పేరుతో ఫిషరీస్ డిపార్ట్మెంట్లో మాజీ మంత్రులు హరీశ్రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ కోట్లు కొట్టేసారని ఫిషర్మెన్ కార్పోరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ ఆరోపించారు. గురువారం ఆయన గాంధీభవన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోసగాళ్లకు కేరాఫ్ అడ్రస్ హరీష్ రావు అని, 10 ఏళ్ళలో ఎన్ని చేపలు వేసారో హరీష్ రావు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ముదిరాజ్లకు, బెస్తలకు పంచాయతీ పెట్టి పబ్బం గడిపారన్నారు. నవరాత్రుల నుంచి చేప పిల్లల పంపిణీ ప్రారంభించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువు లలో చేపపిల్లల పంపిణీ జరుగుతోందన్నారు. ఫిషరీస్ డిపార్ట్మెంట్లో జరిగిన దోపిడీ పై విజిలెన్స్ ఎంక్వరీ చేస్తున్నామన్నారు. హరీష్ రావు, తలసాని పేరు చెప్పి గత పదేళ్లలో యధేచ్ఛగా ఫ్రీ చేప పిల్లలు కాజేసారన్నారు. సిద్దిపేట, మల్లన్న సాగర్ లో హరీష్ రావు ఎన్ని చేపలు వేసారు.. చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. 'చర్చ గంగమ్మ పెద్దమ్మ గుడిలో పెడదామా.. సిద్దిపేట కాలేజీలో పెడదామా మీ ఇష్టం..' అని అన్నారు. కాంట్రాక్టర్లను పెంచి పోషించింది హరీష్ రావు అని, చెరువు వాతావరణ పరిస్థితులకు సంబంధం లేకుండా గత పదేళ్ళుగా చేపలు వేసారని, ఈ సారి తాము ప్రతీ చెరువు వాతావరణ పరిస్థితిని బట్టి, ప్రతి చెరువులో ఒక్కో రకమైన నాణ్యమైన చేపపిల్లలు వేస్తున్నామని తెలిపారు. చనిపోయిన 571 మంది మత్స్యకారులకు ఎక్స్గ్రేషియా ఇస్తామని సీఎం చెప్పారు. రొయ్యపిల్లల పంపిణీ లోను తలసాని, హరీష్ దోచేసారని, ఈ ఇద్దరు జైలు కెల్లడం ఖాయమని, తమపై నిరాధారమైన ఆరోపణలు చేసిన హరీష్ రావు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

- ప్రభుత్వమే సరుకులు సరఫరా చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. గురువారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల అద్దె భవనాలకు అద్దెలు చెల్లించకపోవడంతో యజమానులు హాస్టల్స్కు తాళాలువేసి మూసివేసారని గుర్తు చేశారు. తక్షణమే భవనాలను తెరిపించి విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా నడిపించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా స్వంత భవనాల నిర్మాణాలు చేపట్టలేదని, అద్దె భవనాలకు అద్దెలు కూడా చెల్లించలేదని, దీంతో వేలాది మంది విద్యార్థుల చదువులను పట్టించుకోకుండా యజమానులు హాస్టల్ భవనాలకు తాళాలు వేసారని గుర్తు చేశారు. మరోవైపు ప్రభుత్వం ఇస్తున్న మెస్ ఛార్జీలు కూడా విద్యార్థులకు కనీసస్థాయి ఆహారానికి సరిపోవడంలేదని, ఆరేళ్ళ నాటి మెనూనే కొనసాగిస్తున్నందున ప్రభుత్వ మెనూకూ, సరుకుల ధరలకు పొంతనలేదన్నారు. దీంతో హాస్టల్స్లో కుళ్ళిపోయిన కూరగాయలు, నాసిరకమైన సరుకుల ద్వారా ఫుడ్ పాయిజన్ అవుతున్నదని, ఇంత జరుగుతున్నా మెస్ ఛార్జీలు పెంచాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి రాకపోవడం శోచణీయమని అన్నారు. గురుకులాల్లో అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేదలే చదువుతున్నందున, ఈ విద్యార్థుల భవిష్యత్ను దృష్టిలో పెట్టుకుని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అద్దెలు చెల్లించి భవనాలకు వేసిన తాళాలను తీయించాలని, మెస్ ఛార్జీలతో సంబంధం లేకుండా ప్రభుత్వమే సరుకులను సరఫరా చేయాలని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించే బాధ్యతను తీసుకోవాలని, భవిష్యత్లో చదువులకు ఇలాంటి ఆటంకం కలగకుండా స్వంత భవనాల నిర్మాణానికి తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# టీఆర్ఎస్ హయాంలోనే మత్స్య రంగానికి మహర్దశ

- ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్

**హైదరాబాద్, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** టీఆర్ఎస్ హయాంలోనే మత్స్య రంగానికి మహర్దశ వచ్చిందని ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ తెలిపారు. కొత్తగా పదవిలోకి వచ్చిన ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ముఖ్యమంత్రి దృష్టిని ఆకర్షించేందుకు పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. చేప పిల్లల పంపిణీ ప్రక్రియ మీద దృష్టి పెట్టడం మానేసి అవాకులు, చెవాకులు పేలుతున్నారన్నారు. హరీశ్ రావు, తలసాని గార్ల మీద వ్యాఖ్యలు చేస్తే వార్తల్లో నిలవచ్చనే ఉద్దేశ్యంతో అడ్డగోలుగా మాట్లాడుతున్నారన్నారు. చేపల పంపిణీని ఆలస్యం చేసి, చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు లేనిపోని నిందలు వేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలన విధానంపై మత్స్యకార కుటుంబాలు దుమ్మెత్తి పోస్తున్నా చీమ కుట్టినట్లైనా లేకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి కేవలం 25 సొసైటీలు మాత్రమే ఉండేవని, కెసిఆర్ చొరవ ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం సభ్యత్వ నిబంధనలను సడలించిన ఫలితంగా 6,500 సొసైటీలకు పెరిగిందని, మత్స్య సహకార సంఘాలలో రెండు లక్షలు గా ఉన్న సభ్యుల సంఖ్య ఇవాళ నాలుగు లక్షలు దాటిందని ఈ గణాంకాలే టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ మచ్చరంగం పట్ల అనుసరించిన అనుకూల వైఖరులను స్పష్టం చేస్తున్న వాస్తవాలను గ్రహించాలని ఆయన సూచించారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

- సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్ రెడ్డి.





**నస్పూర్, అక్టోబర్ 17, (జనం సాక్షి):** బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని ఉద్యోగులు,కార్మికులకు సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం శ్రీరాంపూర్ ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి తో కలిసి బొగ్గు ఉత్పత్తి,ఉత్పాదకతపై సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం శ్రీరాంపూర్ ఉపరితల గనిలోని వ్యూ పాయింట్ ను సందర్శించి,క్వారీ లోని పని ప్రదేశాలను,కోల్ బెంచులను పరిశీలించారు.ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నిలువ ఉన్న బొగ్గును వీలైనంత త్వరగా వినియోగదారులకు రవాణా చేయాలన్నారు.సిఆర్ఆర్,జివిఆర్ ఓబి కాంట్రాక్ట్ ప్రతినిధులు,ఉపరితల గని అధికారులను నెలవారి లక్ష్యాలను అధిగమించాలని,రక్షణ నియమాలను పాటిస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎన్.సత్యనారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్లు టి. శ్రీనివాస్,ఏవి రెడ్డి,ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి,డీజీఎం ఐఈడి చిరంజీవులు,డిజీఎం పర్సనల్ అరవింద రావు,ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి, ఎస్ఆర్పి ఉపరితల గని మేనేజర్ బ్రహ్మాజీ,క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి,పర్చేజ్ అధికారి చంద్రశేఖర్,సర్వే అధికారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీపై నేడు బిఆర్ఎస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్, అక్టోబర్17 (జనంసాక్షి) :** సీఎం రేవంత్రెడ్డి మీడియా సమావేశంపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. మూసీపై శుక్రవారం సాయంత్రం 4.30గంటలకు తెలంగాణ భవన్లో పవర్పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తానని తెలిపారు. మూసీపై భారాస ప్రభుత్వం చేపట్టిన పనులు, మూసీ పునరుజ్జీవనం కోసం చేసిన ప్రయత్నాలు, ప్రణాళికలు వివరిస్తామన్నారు. గురువారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలను సీఎం రేవంత్రెడ్డి వెల్లడించారు. విపక్ష నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని స్పష్టం చేశారు. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారని, మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 'మూసీ సుందరీకరణ కోసం ప్రణాళికలు రూపొందించామని కేటీఆర్ అనలేదా? అడ్డుకుంటున్న నేతలు 3 నెలలు మూసీ ఒడ్డున జీవించాలి. కేటీఆర్, హరీశ్రావు, ఈటల 3 నెలలు మూసీ ఒడ్డున ఉండాలి. వాళ్లు 3 నెలలు అక్కడ ఉంటామంటే కావాల్సిన వసతులు కూడా కల్పిస్తాం. ఆ ముగ్గురూ మూడు నెలలు అక్కడ ఉంటే.. ఈ ప్రాజెక్టును ఆ పేస్తాం. మూసీ పరివాహకంలోనే ఉండి ప్రజల కోసం పోరాడాలి, వారి జీవితం బాగుందని నిరూపించాలి' అని సీఎం సవాల్ విసిరారు.

# కొమురం భీ స్ఫూర్తితో గిరిజన గ్రామాల అభివృద్ధి

- ఐటీడీఏల బలోపేతానికి కృషి
- మహిళలను ఇబ్బందులకు గురి చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- మంత్రి సీతక్క



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ( జనం సాక్షి) :** జల్ జంగల్ జమీన్ కొమరం భీమ్ నినాదం స్ఫూర్తితో గిరిజన గ్రామాల అభివృద్ధికి తమ తమ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నట్లు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ అలియాస్ సీతక్క అన్నారు. గురువారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్లో కొమరం భీమ్ 84 వర్ధంతి ఉత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. గిరిజన గ్రామాల్లో తాగునీరు, సాగునీరు, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి జిల్లా అధికారులు సర్వేలు చేపట్టి ప్రభుత్వానికి సమర్ధించాలని ఆదేశించారు. ఐటీడీఏల బలపెతానికి చర్యలు తీసుకొని గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అటవీ శాఖ అధికారులు అత్యుత్సాహంతో దశాబ్దల తరబడి పంటలు సాగు చేసుకుంటున్న రైతుల జోలికి వెళ్లవద్దని వారిని ఘాటుగా హెచ్చరించారు. అటల్ శాఖ అధికారులు హద్దుల్లో ఉండి పనిచేస్తే వారికి మంచిదని మందలించారు. అలాగే జైనూర్ ఘటనలో కేసులు నమోదైన వారి అధికారులతో చర్చించి, వారిపై కేసులు ఎత్తి వేయించేందుకు సభకు హామీ ఇచ్చారు. ఎవరైనా ఆడవారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన , ఇబ్బందుల గురి చేసిన కఠినంగా వ్యవహరిస్తామని ఘాటుగా హెచ్చరికలు జారీ చేశారు.అంతకుముందు నలుగురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన ఐటీడీఏలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని మంత్రి దృష్టికి తీసుకురాగా ఆమె స్పందించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలో 1 లక్ష,60 వేల మంది రైతులకు అటవి హక్కు పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇంతకుముందు మంత్రి సీతక్క జిల్లా ఎంపీ నగేష్, ఎమ్మెల్సీ దండేవిటల్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, హరీష్ బాబు, ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కలెక్టర్, ఎస్పీలతో కలిసి కొమరం భీం స్మారక స్తూపానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గిరిజనులు చేసిన నృత్యాలు ఎంతగా నో ప్రజలను ఆకర్షింప చేశాయి. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ నగేష్, ఎమ్మెల్సీ దండవిటల్,ఆసిఫాబాద్, సిర్పూర్, మంచిర్యాల్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, డాక్టర్ హరీష్ బాబు, ప్రేమ్ సాగర్ రావు, ఎడమ బొజ్జు, జిల్లా కలెక్టర్ వెంకటేష్, ఐ టి డి ఏ పి ఓ కుష్బూ, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి , కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసరావు, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు,తోపాటు ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు రాజేశ్వర్, మాణిక్ రావు, దసరా, కొమరం సోనేరావు, కొట్టినాక తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రూ. 1200 కోట్ల కుంభకోణంపై దర్యాప్తు

- మహిళా ఐపీఎస్పై సీబీఐ కేసు నమోదు



**ముంబయి, అక్టోబర్17 (జనంసాక్షి) :** మహారాష్ట్రలోని ఓ మహిళా ఐపీఎస్పై సీబీఐ కేసు నమోదు చేసింది. రూ. 1200 కోట్ల కుంభకోణానికి సంబంధించిన దర్యాప్తు వ్యవహారంలో ఆమె ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడడమే అందుకు కారణంగా తెలుస్తోంది. ఈ విషయాన్ని సీబీఐ తాజాగా వెల్లడించింది. జల్గావ్ జిల్లాలోని భైచంద్ హీరాచంద్ రైసోనీ క్రెడిట్ సొసైటీ ఫిక్స్డ్ డిపాజిట్ల పేరుతో అనేకమందిని మోసం చేసింది. రూ. 1200 కోట్లకు పైగా కుంభకోణానికి పాల్పడింది. ఈ కుంభకోణం 2015లో వెలుగులోకి వచ్చింది. ఈ కేసు 2020లో సీబీఐకి బదిలీ అయింది. ఈ వ్యవహారానికి సంబంధించిన కేసులను దర్యాప్తు చేసిన సిట్కు ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్టకే నేతృత్వం వహించారు. ఈ క్రమంలోనే ఆమె దర్యాప్తులో ఎన్నో అవకతవకలకు పాల్పడినట్లు సీబీఐ పేర్కొంది. ఒకే రోజు ఒక్క నేరం కింద మూడు కేసులు నమోదు చేయడం.. కేసు కోసం హాజరుకాకుండానే ఫిర్యాదుదారుల సంతకాలను ఫోర్జరీ చేయడంలో అధికారిణి ప్రమేయం ఉన్నట్లు సీబీఐ విచారణలో తేలింది. దీంతో ఆమె నేరపూరిత కుట్రకు పాల్పడినట్లుగా దర్యాప్తు సంస్థ ఫిర్యాదులో ప్రస్తావించింది. ఈ పరిణామాల నేపథ్యంలో సీబీఐ కేసు నమోదు చేసింది. 2020లో ఈ వ్యవహారానికి సంబంధించి కంపెనీ డైరెక్టర్లపై సీబీఐ కేసు నమోదు చేసింది. మరుసటి ఏడాది ప్రధాన నిందితుడు జితేంద్ర కందారేను పుణె పోలీసులు అరెస్టు చేశారు. అతడిపై విచారణ కొనసాగుతోంది.

జనంసాక్షి www.janamsakshi.org
శుక్రవారం
18 అక్టోబర్ 2024

# రైల్వే ఖాళీలను పూరించి ప్రమాదాలను నివారించాలి



దేశంలో ఉన్న అన్ని రవాణా వ్యవస్థలో రైల్వే రవాణా సగటు భారతీయునికి తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం కలిగిన వ్యవస్థగా ఉండేది. కానీ ఇటీవల జరుగుతున్న తరచూ ప్రమాదాల వలన మరియు అమలు చేస్తున్న అసాధారణ నిర్ణయాల వలన రైల్వేల పట్ల నిర్లిప్తత వ్యక్తం అవుతున్నది గతంలో జరిగిన 200 రైల్వే ప్రమాదాల్లో దాదాపు 350 మంది మరణించినట్లు మరియు 970 మంది ప్రమాదాల బారిన పడినట్లు తెలుస్తున్నది 2020 సంవత్సరములో కవాచ్ ప్రవేశపెట్టిన తర్వాత కూడా దాదాపు 200 ప్రమాదాలు జరిగినవి రక్షణ భద్రత బదులుగా ఆధునికమైన నవీకరణకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు మౌలిక సదుపాయాల కల్పన సురక్షిత ప్రయాణం బదులుగా కోట్ల ఖర్చుతో సామాన్య ప్రయాణికునికి ఉపయోగపడని వందే భారత్ రైళ్లను ప్రవేశపెడుతూ జబ్బలు చరుచుకుంటు న్నారు ప్రధానమంత్రి కలల సప్నమైన బుల్లెట్ రైలు ప్రాజెక్టు కోసం లక్షల కోట్లు వెచ్చిస్తున్నారు లోకో పైలట్లు మరియు అసిస్టెంట్ లోకో 18,000 పోస్టులు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నాయని తెలుస్తున్నాయి ఫలితంగా ప్రస్తుతం పనిచేస్తున్న వారు అధిక పనిగంటలు షిఫ్టులలో పనిచేయడం వలన మానవ తప్పిదాలకు దారితీస్తున్నది కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ యొక్క నివేదిక కూడా ఇటీవలి కాలంలో రైలు ప్రమాదాల సంఖ్య తగ్గుదల మానవ రహిత రైల్‌రోడ్ క్రాసింగ్‌లను మార్పు చేయుట వలన అని తెలుపుతున్నది రైల్వేల నిర్వహణ భద్రతకు సంబంధించిన సుమారు 50,000 పోస్టులు ఖాళీలు సంవత్సరాలుగా ఉంటున్నవి కాగ్ నివేదిక కూడా అధిక స్థాయిలో ఆస్తుల

లేఖ

వైఫల్యాలు, ముఖ్యంగా సిగ్నల్ వైఫల్యాలు మరియు పట్టాల పగుళ్లు కొనసాగడం గురించి తీవ్రమైన ఆందోళనలను వ్యక్తం చేస్తున్నది. కేంద్ర రైల్వే మంత్రి ఇటీవల దశాబ్దం క్రితం జరిగిన ప్రమాదాల సంఖ్యను పోల్చి, అభివృద్ధి జరిగిందని చెప్పుతున్నారు రైల్వే మౌలిక సదుపాయాల ఆధునీకరణతో పాటు కవాచ్ వంటి సాంకేతిక రక్షణ భద్రత అమర్చడం యుద్ధప్రాతిపదికన చేపట్టాలి పేరు ప్రఖ్యాతులకు అత్యంత విలాసవంతమైన సౌకర్యాల కోసం ఆసక్తి చూపే బదులు సామాన్యుడు రైలు ఉపయోగించడానికి తగు చర్యలు చేపట్టాలి సాధారణ ప్యాసింజర్ రైళ్లు జనరల్ బోగీల పెంచడం పెంచిన చార్జీలను తగ్గించడం ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా ఎక్స్ప్రెస్ రైళ్లకు స్టాపులను ఏర్పరచాలి స్టేషన్లో అధికంగా మౌలిక వసతులు కల్పించాలి. లిఫ్టులు ఎస్కులేటర్స్ ఆయా స్టేషన్లో సామర్థ్యం దృష్టిలో ఉంచుకొని విస్తృత స్థాయిలో ఏర్పాటు చేయాలి వీలైనంతవరకు అన్ని స్టేషన్లలో ఎస్కులేటర్లు లేదా లిఫ్టులు ఏర్పాటు చేయాలి తెల్ల ఏనుగు అనే సామెతగా మారే ఇతర ప్రయత్నాల కంటే ప్రయాణీకుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

దండంరాజు రాంచందర్ రావు
9849592958

# సింగరేణి భవిష్యత్తు బలరాం చేతుల్లో..



సింగరేణిని బతికి ఉంచడం ప్రస్తుత సంస్థ సీఎండీ ఎన్. బలరాం తోనే సాధ్యం అనేది స్పష్టంగా కనిపిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యంగా సీఎం, డిప్యూటీ సీఎంలు బలరాంకు సింగరేణి సీఎండీగా పూర్తి భాధ్యతలు ఇవ్వడం ఒక మంచి పరిణామంగా పేర్కొనవచ్చు. సంస్థలో డైరెక్టర్ ఫైనాన్స్ గా బలరాం వచ్చిన తర్వాత, అంత వరదాకా గందరగోళంగా ఉన్న సంస్థ ఆర్థిక విభాగం గాడి మీదికి వచ్చింది. ఇక డైరెక్టర్ పాగా కూడ సంస్థ కార్మికుల సంక్షేమంపై అద్భుతంగా పని చేశారు. గృహ నిర్మాణం, పార్కుల ఏర్పాటు, ఆసుపత్రులు, విద్యా సంస్థల బాగుకోసం కృషి జరిగింది. గనుల్లో మంచినీరు, క్యాంటిన్ లలో తినుబండారాల నాణ్యత మీద ప్రత్యేక శ్రద్ధ, కార్మికుల తో కలిసి వారి సమస్యలు తెలుసు కోవడం, పలు ఇన్సూరెన్స్ స్కీమ్ ల అమలు, విలువను పెంచడం ఇలా కార్మికుల, సంస్థ సంక్షేమం కోసం కృషి జరిగింది.

**రాష్ట్రం నుంచి వెయ్యి కోట్ల బాకీ వసూలు**

బలరాం సీఎండీగా పదవీ భాధ్యతలు స్వీకరించిన తర్వాత సంస్థకు రావాల్సిన బకాయిలు వెయ్యి కోట్ల దాకా వసూలు చేశారు. విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్ట్స్ అభివృద్ధి జరిగింది. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెరిగింది. అన్నింటికీ మించి ప్రమాదం లేని ఉత్పత్తి కోసం,టార్గెట్ ల సాధన, రవాణా అనే కాన్సెప్ట్ ను అభివృద్ధి చేసే విధంగా, సంస్థ వాస్తవ పరిస్థితులను కార్మికులకు వివరించడానికి



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

కృషి జరగడం ఒక నూతన ఆలోచనను తీసుకుని వచ్చిందని పేర్కొనవచ్చు!లక్ష్య సాధన కూడ జరుగుతున్నది. కంపెనీ ని వంద శాతం క్యాష్ రిచ్ గా వృద్ధి చేసే పనిలో బలరాం ఉన్నారు.

**సీఎండీ అంటే బలరాంలా ఉండాలి**

సింగరేణికి సీఎండీగా బలరాం బాధ్యతలు చేపట్టిన తర్వాత అందరితో భేష్ అనిపించుకుంటున్నారు. సీఎండీ అంటే బలరాంలా ఉండాలి. అనే టాక్ ప్రభుత్వ పెద్దల నుంచి మొదలు సామాన్య కార్మికుల్లోను ఒక అభిప్రాయం వచ్చింది. ఒక సామాన్యుడి మాదిరి కార్మిక వాడల్లోకి వచ్చేయడం, కుటుంబాలతో, గని ప్రమాదం బాధితులతో, చనిపోయిన కార్మికుల కుటుంబాలతో ఇంటికి వెళ్లి మరి కలిసి, నేను ఉన్నానని భుజం తట్టి మరీ భరోసా ఇవ్వడం కూడ బలరాంతోనే సాధ్యం అవుతున్నది. కోట్ల రూపాయల డిఎంఎఫ్టి ఫండ్స్ సింగరేణి పరిసరాల అభివృద్ధి కోసం విడుదల చేయడం వల్ల కోల్ బెల్ట్ ఎమ్మెల్యే లకు అభివృద్ధి కోసం నిధులు చూపే పరిస్థితి వచ్చింది. అది కూడ కేవలం సింగరేణి వల్లే జరుగుతున్న పరిస్థితి ఉన్నది.

**విస్తరణపై దృష్టి**

సింగరేణి విస్తరణ మీద సీఎండీ ప్రత్యేక దృష్టి పెట్టారు.





కొత్త బొగ్గు బ్లాకుల కోసం కృషి చేస్తున్నారు. ఒడిశాలోని నైని బొగ్గు బ్లాక్ లో కూడ త్వరగా తవ్వకాలకు( ఉత్పత్తి )ఏర్పాట్లు చేస్తున్నారు. జైపూర్ వద్ద గల 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో మరో 800 మేఘవాట్ల ప్రాజెక్ట్ ఏర్పాటుకు త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. గోదావరిఖని లో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభం కు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. సింగరేణి లోని అన్ని రీజియన్లలో లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా ఉన్న వాటిని అప్ గ్రేడ్ చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు కొంత ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నారు. కేవలం బొగ్గు, విద్యుత్ ఉత్పత్తి రంగాలే కాకుండా ఇతర వ్యాపార రంగం లోనూ ప్రవేశం చేయాలి అని దూరదృష్టి తో సీఎండీ బలరాం, రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సూచన, సలహా మేరకు ప్రయత్నాలు, సర్వే లు చేస్తున్నారు. సింగరేణి మీద పూర్తి పట్టును సాధించిన సంస్థ సీఎండీ బలరాం తోనే సంస్థను నాలుగు కాలాలపాటు బలంగా నిలిపే సామర్థ్యం ఉన్నది! సంస్థ నిలబడితేనే భవిష్యత్తు ఉంటుంది. వెంట వెంటనే, తనకు వచ్చిన దరఖాస్తులను డిస్పోస్ చేయడం, సీఎండీ కార్యాలయం లోని కార్మికులు వస్తే వాళ్ళను కలువడం, వారిని వినడం, సూచనలు, సలహాలు ఎవరు ఇచ్చినా స్వీకరించడం, సీఎండీ బలరాం ప్రత్యేకత గా పేర్కొనవచ్చు. అందుకే సింగరేణిని, సంస్థ సీఎండీ బలరాం కు మద్దతు ఇచ్చి, సహకరించి, కాపాడుకుందాం. జై సింగరేణి. జై జై సింగరేణి.

# విశ్వనాథ సత్యనారాయణ, రావూరి భరద్వాజ తెలుగు సాహిత్య చరిత్రలో జ్ఞానపీఠలు

తెలుగు సాహిత్యం అనేది సుదీర్ఘమైన, వైవిధ్యమైన సంపద. ఈ సంపదలో ప్రకాశవంతమైన రత్నాలుగా నిలిచే ఇద్దరు రచయితలు విశ్వనాథ సత్యనారాయణ మరియు రావూరి భరద్వాజ. ఈ ఇద్దరూ జ్ఞానపీఠ అవార్డును అందుకోవడం ద్వారా తెలుగు సాహిత్యానికి ఒక అద్భుతమైన గుర్తింపును తీసుకువచ్చారు. వీరి రచనలు,తెలుగు సాహిత్యానికి ఒక అద్భుతమైన వారసత్వాన్ని అందించారు. వారి రచనలు తెలుగు భాషకు సాహిత్యానికి ఒక కొత్త పరిణామాన్ని చేకూర్చాయి.

**విశ్వనాథ సత్యనారాయణ కవిసమ్రాట్**

విశ్వనాథ సత్యనారాయణను తెలుగు కవిసమ్రాట్ అని అంటారు. ఆయన రచనలు తెలుగు సాహిత్యంలో ఒక మలుపు తీసుకువచ్చాయి. ఆయన కవిత్వం, నవలలు, విమర్శలు అన్నీ కలిపి తెలుగు సాహిత్యాన్ని ఒక కొత్త ఎత్తుకు తీసుకెళ్లాయి. ఆయన రచనలలో సంప్రదాయాలు మరియు ఆధునికత కలిసి మెరిసిపోతాయి. భాషా శైలి, అలంకారాలు, అర్థగర్భితత వంటి అంశాలలో ఆయనకున్న ప్రావీణ్యం అద్భుతమైనది. ప్రధాన రచనలు శ్రీమద్రామాత్యం, గురువు, రాజశేఖరుడు, వేమన.భాషా శైలి, అలంకారాలు, సంప్రదాయాలు మరియు ఆధునికత కలయిక రావూరి భరద్వాజ : జీవితం నుండి సాహిత్యం రావూరి భరద్వాజ తన జీవిత అనుభవాలను సాహిత్యంలోకి తీసుకువచ్చారు. ఆయన రచనలు సామాజిక వాస్తవికతను ప్రతిబింబిస్తాయి. ఆయన కథలు, నవలలు సామాన్య మానవుల జీవితాలను, వారి పోరాటాలను చిత్రిస్తాయి. ఆయన రచనలు మనసులను తాకుతాయి, ఆలోగించేలా చేస్తాయి.

**ప్రధాన రచనలు**

పాకుడు రాళ్లు, జీవన సమరం, కౌముద సామాజిక వాస్తవికత, మానవీయ విలువలు, సరళమైన భాష చాలా సులువుగా రచనలు చేశారు.ఇద్దరి మధ్య సమానతలు మరియు భేదాలువిశ్వనాథ మరియు భరద్వాజ ఇద్దరూ తెలుగు సాహిత్యానికి అమూల్యమైన వారసత్వాన్ని అందించారు. అయితే వారి రచనల మధ్య కొన్ని సమానతలు, భేదాలు కూడా ఉన్నాయి.

ఇద్దరూ తెలుగు భాషపై పట్టు కలిగి ఉన్నారు, సాహిత్యంలో వివిధ ప్రక్రియలలో రాణించారు, సాహిత్యం ద్వారా సమాజాన్ని మార్చాలని కోరుకున్నారు.విశ్వనాథ సంప్రదాయాలను ఆధునికతతో కలిపితే, భరద్వాజ సామాజిక వాస్తవికతను ప్రతిబింబించారు. విశ్వనాథ భాషా శైలి కొంచెం సంక్లిష్టంగా ఉంటే, భరద్వాజ భాష సరళంగా ఉంటుంది.

**తెలుగు సాహిత్యంపై ప్రభావం**

విశ్వనాథ మరియు భరద్వాజ ఇద్దరూ తెలుగు సాహిత్యాన్ని ఒక కొత్త దిశలో నడిపించారు. వారి రచనలు అనేకమంది రచయితలకు స్ఫూర్తిగా నిలిచాయి. వారి రచనలు తెలుగు భాష మరియు సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేశాయి.విశ్వనాథ సత్యనారాయణ మరియు రావూరి భరద్వాజ తెలుగు సాహిత్య చరిత్రలో అజరామరమైన నామాలు. వారి రచనలు మనల్ని ఆలోగించేలా చేస్తాయి, మన జీవితాలను ప్రభావితం చేస్తాయి. వారి రచనలను చదివిన ప్రతి ఒక్కరూ తమ జీవితాలను మరింత అర్థవంతంగా మార్చుకోవచ్చు. విశ్వనాథ సత్యనారాయణ తెలుగు సాహిత్యానికి ఒక కొత్త రూపాన్ని తీసుకొచ్చారు. నవలా సాహిత్యంలో వేయి





పడగలు, స్వర్గానికి నిచ్చెనలు, చెలియలకట్ట, కాశ్మీర్ రాజ అంశం , అమృత తల్లి వంటి ప్రసిద్ధి నవలలు రచించారు. శతక సాహిత్యంలో కూడా అగ్రస్థానం వహించారు విశ్వనాథ సత్యనారాయణ విశ్వనాథ పంచమి, విశ్వేశ్వర శతకమతం, పద్య కావ్యాలలో ప్రముఖ స్థానం వహించారు విశ్వనాథ్ సత్యనారాయణ వారి మధ్య రచనలలో ఆంధ్ర పౌరుషము, వేన రాజు, శివాజీ రోషము వంటి నాటకాలను రచించారు. రావూరి భరద్వాసు గారు ఆధునిక తెలుగు సాహిత్యానికి పునాదులు వేసిన గొప్ప సాహితీవేత. కిన్నెర మిధునం, ఉన్నది–ఊహించేది, పాకుడు రాళ్లు, కదంబరి, శిధిల సంధ్య వంటి సంకలనాలను రచించారు. స్మృతి సాహిత్యంలో అంతరంగిని, అయినా ఒక ఏకాంత, విజ్ఞాన సాహిత్యంలో, అచ్చట ముచ్చట, అవని ఆకాశం, వంటి ప్రముఖ గ్రంథాలను రచించారు. విశ్వనాథ్ సత్యనారాయణ 1921 వ సంవత్సరంలో గాంధీజీ పిలుపుమేరకు సహాయ నిరాకరి ఉద్యమంలో కీలకపాత్ర వహించి 1926 నుంచి 27 వరకు హిందూ కళాశాలలో అధ్యాపక వృత్తిని చేపట్టి స్వతంత్రానంతరము తన పూర్తి కాలము రచన సాహిత్యం వైపు అడుగులు వేసి. తెలుగుతనానికి తెలుగు భాషకు విశేషమైన ఆదరణ తీసుకువచ్చిన పండితుడు తన రచన శిల్పము పాత్ర చిత్రణ చారిత్రక అవగాహన అద్భుతంగా కనిపిస్తాయి. తెలుగు సాహిత్యానికి విశ్వనాథ సత్యనారాయణ కృషికి గాను 1971 వ సంవత్సరంలో మొట్టమొదటిసారిగా తెలుగు సాహిత్యానికి జ్ఞానపీఠ అవార్డు రావడం తెలుగు భాష కే గర్వకారణంగా చెప్పవచ్చు. రావూరి భరద్వాజ్ సులభమైన తెలుగు సాహిత్యానికి ప్రాధాన్యతనిస్తూ, మినీ నవలలు బాల సాహిత్యపు నవలలు, తెలుగు లఘు కథ రచనలు, రేడియో రచనలు, మరియు ముఖ్యంగా సినీ పరిశ్రమలు శర వెనుక దాగి ఉన్న జీవిత కథలను కళ్ళకు కట్టినట్లుగా పాఠకుల మధ్యలో నిలిచిపోయే విధంగా అతి సామాన్యమైన భాషలో తన రచనలను కొనసాగించి. 2012వ సంవత్సరంలో తెలుగు సాహిత్యానికి తాను చేసిన రచనలకు మరియు ముఖ్యంగా పాకుడు రాళు అనే నవలా సాహిత్యానికి జ్ఞానపీఠ అవార్డు లభించడం తెలుగు భాషకు తెలుగుతనానికి తెలుగు వారికే గర్వకారణంగా చెప్పవచ్చు. 20 మరియు 21వ శతాబ్దాలలో తెలుగు సాహిత్యానికి మెరుగులు దిద్ది కొత్త వెలుగులను తీసుకువచ్చిన ప్రముఖులు విశ్వనాథ సత్యనారాయణ మరియు రావూరి భరద్వాజ్ వీరి సాహిత్యమా చరిత్రలో చెరగని ముద్ర వేసింది. నేటి భాష అభిమానులు భాషా ప్రేమికులు మరి ముఖ్యంగా, పాఠశాల నుండి కళాశాల స్థాయి వరకు వీరు సాహిత్యాన్ని చదవవలసిన అవసరము ఆవశ్యకత తోపాటు బలమైన రచనలు చేయవలసిన బాధ్యత నేటి సాహితీవేతలపై ఉంది.

(అక్టోబర్ 18 విశ్వనాథ్ సత్యనారాయణ రావూరి భరద్వాజ్ వర్ధంతి)

పూసపాటి వేదాద్రి
కవి, సాహితి విశ్లేషకులు
9912197694



# మనిషి–చెట్టు



చెట్టంత ఎదగాలి
ఎదిగి ఒదిగితే
అపుడు చెట్టంత మనిషి
లేదా
ఆముదపు చెట్టు

రేడియమ్
9291527757

# సాక్షీ

మాటలు లడ్డు మిఠాయిలు
మాటలు ధంకి బిరియాని మాంసపు రోస్టున్
మాటలు ఎగ్గులు పెగ్గులు
మాటాడు నరుడె ఘనుడును మహిలో సాక్షీ!

రేడియమ్
9291527757

# ఐరాస శాంతి సందేశాలు - ప్రపంచ దేశాలు పాటించడం..



అంతర్జాతీయ చట్టం, భద్రత, ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి, మానవ హక్కులపై సమష్టి కృషిచేయాలి. ఐక్యరాజ్య సమితి (United Nations - UN) అంతర్జాతీయ చట్టం, భద్రత, ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి, మానవ హక్కులపై సమష్టి కృషి చేసేందుకు ప్రపంచ దేశాలు ఏర్పాటు చేసుకున్న ఒక అంతర్జాతీయ సంస్థ. సంస్థ ప్రధాన ఉద్దేశం ప్రపంచంలో దేశాల మధ్య నెలకొన్న వైరుధ్యాలను నివారించి శాంతి సందేశాలను ప్రచారం చేయడానికి పెద్దన్న పాత్ర పోషించే విధంగా, మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ఏర్పాటు చేసిన నానాజాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్) రెండవ ప్రపంచ యుద్ధాన్ని నివారించుటలో విఫలమగుటచే దానికి ప్రత్యామ్నాయముగా 1945లో ఐక్యరాజ్య సమితి స్థాపించబడింది. ప్రస్తుతము 193 దేశాలు ఐక్యరాజ్య సమితిలో సభ్యదేశాలుగా ఉన్నాయి. ఐక్యరాజ్య సమితిలో ప్రధానంగా 6 అంగాలు ఉన్నాయి. సర్వప్రతినిధి సభలో ఐక్యరాజ్య సమితిలో ప్రవేశించిన అన్ని దేశాలకు సభ్యత్వం ఉండగా, భద్రతామండలిలో 15 దేశాలకు మాత్రమే సభ్యత్వం ఉంటుంది. అందులో 10 దేశాలు రెండేళ్ళకోసారి ఎన్నిక ద్వారా సభ్యత్వం పొందగా, మరో 5 దేశాలు శాశ్వత సభ్య దేశాలు. అవి: అమెరికా, రష్యా, బ్రిటన్, చైనా , ఫ్రాన్స్. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. దీని ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుట్టెర్స్. ఐక్యరాజ్య సమితి స్థాపించబడిన అక్టోబరు 24వ తేదీని ప్రతి సంవత్సరం ఐక్యరాజ్య సమితి దినోత్సవంగా పాటిస్తారు. యునైటెడ్ నేషన్స్ అనే పదాన్ని మొదటిగా అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి, రూజ్వెల్ట్ సూచించారు. ఐక్యరాజ్య సమితి రాజ్యాంగ ప్రవేశిక ముసాయిదాను జాన్ క్రిస్టియన్ రూపొందించారు, ఈయన దక్షిణా ఆఫ్రికాకు చెందిన వారు. ఐక్యరాజ్య సమితి పతాకం ఐక్య రాజ్య సమితి సభ్యదేశాలను, ఆయా దేశాల ఆధారిత భూభాగాలను (ఐ.రా.స.) గుర్తింపు ప్రకారం చూపే చిత్రపటం.– ఇందులో కలుపనివి: అంటార్కిటికా (ఒడంబడిక ప్రకారం నియంత్రింపబడుతుంది), వాటికన్ నగరం లేదా హోలీ సీ (ఐ.రా.స.) సాధారణ సభలో అబ్జర్వవర్ హోదా కలిగి ఉంది), పాలస్తీనా భూభాగాలు (ఐ.రా.స. అబ్జర్వర్), పశ్చిమ సహారా (మొరాకో, పోలిసారియో ఫ్రంట్ల మధ్య వివాదంలో ఉంది), తైవాన్ - (చైనా రిపబ్లిక్ (తైవాన్) అనబడే దీనిని పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాలో ఒక భాగంగా ఐ.రా.స. గుర్తిస్తుంది.

2.ఇటీవల పరిణామాలను ఐక్య రాజ్యసమితి ఉత్సవ విగ్ర హంగా మారుతోందనే అభిప్రాయం కలుగక మానదు. యుద్ధ జ్వాలల నుంచి తమను తాము కాపాడుకోవడానికి, శాంతి యుత ప్రపంచ స్థాపనకు మానవులలో ఉన్న ఆకుందిత ఆశయాలే ఐక్య రాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థ స్థాపనక దారి తీశాయి. మొదటి ప్రపంచ యుద్ధం ముగియడంతో "నానాజాతి సమితి'ని ఏర్పాటు చేసి ప్రపంచ శాంతిని పరిరక్షించే బాధ్యతను దానికి కట్ట బెట్టాయి పెద్ద రాజ్యాలు. ఈ సమితి ఎన్నో రకాల శాంతి మార్గాలను సూచిస్తూ అందులో ముఖ్య మైనదిగా నిరాయుధీకరణంను సూచించింది. దానిని పెడచెవిన పెట్టిన ప్రపంచ దేశాలు ఆయు ధాలను సమీకరించుకొని ఆధిపత్య పోరు మొదలు పెట్టి, రెండవ ప్రపంచ యుద్ధం ముంగిట మాన వాళి మరోసారి నిలబడేలా చేశాయి.యుద్ధం ముగిసిన వెంటనే నానాజాతి వైఫల్యం వల్లనే రెండో ప్రపంచ యుద్ధం జరిగిం దని భావించి... దాని స్థానంలో ఐక్యరాజ్య సమితిని ఏర్పాటు చేశాయి ప్రపంచ దేశాలు, ఇక్కడ గమనించవలసిన విషయమేమిటంటే... మొదటి, రెండవ ప్రపంచ యుద్దాల ముందు ఆ యా. దేశాలు యుద్ధం రాబోతుందని గ్రహించి శాంతి శాసభలు నిర్వహించడం, చర్చలు జరపటం జరిపాయి, సంధులు చేసుకున్నాయి. అయినా ప్రపంచ యుద్ధాలు ఆగలేదు. ఇప్పుడు ఐరాసలో సభ్యులుగా 193 దేశాలు ఉన్నాయి. ఇందులో వీటో అధికారం ఉన్న 5 అగ్ర రాజ్యాలు ఉన్నాయి. 25 రకాలుగా పనిచేసే వివిధ రకాల సంస్థలు, అంతర్జాతీయ న్యాయస్థానం ఐరాస కింద పని చేస్తున్నాయి. అయినా కూడా రగిలిపోతున్న యుద్ధాలను ఆపలేకపోవడం బాధాకరం. అలా అని ఐరాస సాధించిన విజయాలు లేవని కాదు. రష్యా–ఇరాన్, ఫ్రాన్స్– సిరియా– లెబనాన్, ఇండోనేషియా సమస్య, ఈజిప్ట్ అంశం, చెకోస్లోవేకియా అంశం. ఇలా ఐరాస మధ్య వర్తిత్వంలో శాంతి ఒప్పందాల ద్వారా సమస్య లను పరిష్కరించుకున్న ఉదంతాలు చాలానే ఉన్నాయి. అలాగే అభివృద్ధి చెందుతున్న దేశాలకు వివిధ రకాల సాయం అందడానికీ ఐరాస ఎంతగానో కృషి చేస్తోంది.ఎన్ని విజయాలు సాధించినప్పటికీ ఐక్యరాజ్య సమితి అగ్రరాజ్యాల జోలికి రానంతవరకే సంస్థకు గౌరవం దక్కుతోంది. ఆ మేరకే దానికి ఆర్థిక వనరులు అందుతున్నాయి. అంతర్జాతీయ శా అడ్డంకిగా మారిన అణ్వాయుధాల తయారీ, యోగానికి అగ్ర రాజ్యాలు స్వస్తి పలకవల సింగ యూఎన్ఓ విజ్ఞప్తి చేసినప్పటికీ అవి పెడచె పెడుతున్నాయి. పైగా ప్రస్తుత తరుణంలో రాజ్యాల షాడో దేశాల మధ్య యుద్ధం మొ– ఆయుధ గోడౌన్ల తలుపులు తెరుచుకుంటున్నా అగ్ర రాజ్యాల ప్రోద్బలంతోనే ఇవి బరిలో ప్పుడు ఇంకా ఐరాస మాట వినే పరిస్థితి లేదనిజ దక మానదు.ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ అందం ఆంటోనియో గుటెరస్ను తమ దేశం క రాకుండా బహిష్కరిస్తున్నాం అంటున్న ఇజ్రావు లకు అగ్రరాజ్యమైన అమెరికా, బ్రిటన్లు మద్దలిపీ ఉన్న విషయం తెలిసిందే. గాజాను పూర్తిగా మట్టం చేసి, లెబనాన్ను పావు వంతు ఆక్రమి ఇరాన్పై పూర్తిస్థాయిలో యుద్ధానికి సిద్ధం సాజె తున్న ఇజ్రాయిల్ ను అగ్రరాజ్యాలు నిలువరి 2 లేకపోతున్నాయి. ఓ పక్క ఇజ్రాయెల్పై క్షల చేస్తూనే అరబ్ దేశాలను ఏకం చేయడానికి ఇద్దమై ముమ్మర ప్రయత్నాలు చేస్తుంటే ఐరాస నేజి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోఐద్యం వస్తోంది. అంతేకాకుండా ఉక్రెయిన్ విషయధ్యకై కూడా అగ్రరాజ్యాలు గ్రూపులుగా సంఘల్ ఇ మవుతూ ఉంటే ఐరాస ఏమి చేయలేక చూ ఉండిపోతోంది. ఈ పరిస్థితులను చూస్తుంటే ఆశయాలతో అయితే ఐక్యరాజ్య సమితిని వాటిని సాధించలేని స్థితికి ఐరాస గల కుందని చెప్పక తప్పదు.

**3. చేతులూడిగిన ఐరాస :** పశ్చిమాసియాలు ఏడాది కిందట ఆద్యం పోసుకున్న యుద్ధ జ్వాలలు నిండు జీవితాన్నింటినో నిలువు నాశనం చేస్తున్నాయి. ఇజ్రాయిల్ ఇరాన్ పరస్పరం కత్తులు దూసుకు ఉండడంతో ఇప్పుడు అక్కడ శాంతి అగమ్మ గోచరంగా మారింది. రష్యా ఉక్రెయిన్ దేశాల మధ్య గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న మారణ హోమం నివారించడంలో ప్రపంచ శాంతి సమస్త ఐక్యరాజ్యసమితి కేవలం ప్రేక్షక పాత్ర పోషిస్తుంది అన్న విమర్శలు వినబడుతున్నాయి. మరోవైపు, రెండున్నరేళ్లుగా రావణకాష్టంగా రగులుతున్న రష్యా– ఉక్రెయిన్ సంక్షోభం అనేక విపరిణామాలకు కారణమవుతోంది. ప్రపంచం గుండెలపై పెనుకుంపట్లుగా పరిణమించిన ఈ యుద్ధాలను నివారించడంలో ఐశ్యరాజ్య సమితి (యూఎన్) ఘోరంగా విఫలమయ్యింది యూఎన్ ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్పై ఇజ్రాయెల్ తాజాగా నిషేధాజ్ఞలు విధిం చడం– కాగితంపై పులిగా మిగిలిపోయిన సమితి దయనీయావస్థకు అద్దంప డుతోంది. గాజాలో తక్షణ కాల్పుల విరమణకు పిలుపిచ్చిన గుటెరస్– ఇజ్రాయెల్ ఒంటెత్తు పోకడలను ఖండిస్తున్నారు. ఆయనపై టెల్ అవీవ్ ఆగ్ర హానికి అదే కారణం కావచ్చు. కానీ, వట్టి మాటలే తప్ప ఆయా దేశాల నడుమ ఉద్రిక్తతలను చల్లార్చి శాంతిని పునరుద్ధరించడంలో ఐరాస సదా చేతులెత్తేస్తోంది. కాలానుగుణమైన సంస్కరణలకు దూరంగా ఉండిపోవడం– సమితి అస్తిత్వాన్నే ప్రశ్నార్థకం చేస్తోంది!రెండో ప్రపంచయుద్ధ నివారణలో నానాజాతి సమితి దారుణ వైఫల్యం తరవాత అలాంటి పెను ఉత్పాతం మళ్లీ తలెత్తకుండా చూడటమే ప్రధానా శయంగా 1945 అక్టోబరు 24న ఐక్యరాజ్య సమితి ఏర్పాటైంది. తదనంతర కాలంలో పర్యావరణం, మానవ హక్కుల పరిరక్షణ తదితర అంశాల్లో విశ్వ జన వాణిగా అది విస్తరించింది. అంతర్జాతీయ శాంతిభద్రతలు, దేశాల నడుమ స్నేహపూర్వక సంబంధాల వృద్ధి తదితర మేలిమి లక్ష్యాలెన్నింటినో సమితి భుజాలకెత్తుకుంది. కానీ, వాటి సాధనలో అది అనేక సార్లు చతికిల బడింది. ప్రచ్ఛన్న యుద్ధం మొదలు పలు దేశాల్లో లక్షల మందిని కబళించిన అంతర్యుద్ధాలు, దురాక్రమణలను సమితి నిలువరించలేకపోయింది. కోవిడ్పై యుద్ధంలోనూ అది తడబడింది. 51తో మొదలైన ఐరాస సభ్య దేశాల సంఖ్య నేడు 193కు చేరింది. ఆనాటితో పోలిస్తే– ప్రపంచ భౌగోళిక రాజకీయ, ఆర్థిక పరిస్థితుల్లో ఎన్నో మార్పులొ చ్చాయి. అవేమీ సమితిలో, ముఖ్యంగా అందు లోని కీలక విభాగమైన భద్రతా మండలిలో ప్రతిఫలించడం లేదు. అందుకే ఐరాసను ఒక పాత కంపెనీతో సరిపోల్చిన కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్– నిస్తేజమైన సమితి తీరును తాజాగా గర్తించారు!భద్రతామండలిలో శాశ్వత సభ్యదేశాలైన అమెరికా, యూకే, ఫ్రాన్స్, రష్యా, చైనా– దాదాపు ఎనిమిది దశాబ్దాలుగా ఐరాసలో పెత్తనం చలాయిస్తున్నాయి. స్వప్రయోజనాలు, తమ మిత్రులకోసం వీటో అధికారాన్ని అవి యథేచ్ఛగా వాడుకొంటున్నాయి. ఈ నేపథ్యంలో మండలిని ప్రజాస్వామ్యీకరించి ఆరు దేశా లకు కొత్తగా శాశ్వత హోదా కల్పించాలని ఇండియా గట్టిగా పట్టుబడుతోంది. తాత్కాలిక సభ్య దేశాల సంఖ్యనూ పెంచా లని వాదిస్తోంది. ఆ మేరకు భద్రతా మండలి పునర్ వ్యవస్థీకరణ సాధ్యపడక పోతే– ప్రపంచ సవాళ్లను పరిష్కరిం చలేని అసమర్థ సంస్థగానే సమితి మిగిలిపోతుంది. అత్యధిక జనాభాకు నెల వైన భారత్– త్వరలో ప్రపంచం లోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవ తరించబోతోంది. వర్ధమాన దేశాలకు నాయకత్వం వహిస్తూ, విశ్వశాంతి పరి రక్షణకు బలంగా గళమెత్తు తోంది. ఈ క్రమంలో మండలిలో ఇండియా శాశ్వత సభ్యత్వానికి అనేక దేశాలు మద్దతు పలుకుతున్నప్పటికీ చైనా మాత్రం మోకా లడ్డుతోంది. సమర్థ దౌత్యనీతితో డ్రాగన్ కుయుక్తులను భారత్ కట్టడి చేయాలి. విశ్వమానవాళి శ్రేయానికి నిజమైన నిజమైన జవాబుదారుగా, అందరి సంస్థగా ఐరాస "వెలుగులీనా లంటే– అందులో సంస్కరణలు అత్యావశ్యకం.



డాక్టర్.రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# విద్యకు నిలయం వికారాబాద్

- గ్రంథాలయ సంస్థలో ఉన్న పుస్తకాలను చదివి పేరు ప్రతిష్టలు సంపాదించాలి
- తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 17 (జనం సాక్షి):**
జిల్లా గ్రంథాలయం పేరు ప్రతిష్టలకు నిలయమని, అట్టి పేరును కంటిన్యూ చేస్తూ ముందుకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారము అంబేద్కర్ భవనములో నిర్వహించిన నూతన జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అయన మరియు రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిదిలుగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా స్పీకర్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఈరోజు ప్రమాణ స్వీకారం చేసిన యస్ రాజేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయం మేరకుగ్రంథాలయ చైర్మెన్ గా నియమించడం జరిగిందన్నారు. చాల గొప్ప వారు గ్రంథాలయ చైర్మెన్ లుగా పనిచేశారు. విద్యకు నిలయం వికారాబాద్ జిల్లా పెట్టింది పేరని, జిల్లా గ్రంథాలయ పేరు ప్రతిష్టలను కంటిన్యూ చేస్తూ ముందుకు వెళ్ళాలని, ముఖ్య మంత్రి జిల్లాకు సంబంధించి నిధులు తీసుకురండి సహకార మందిస్తామన్నారు. నిరుద్యోగులకు ఎలాంటి నిరాశ కలుగకుండా వారికీ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అవుతున్న వారికి ఉపయోగపడే విధంగా అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఏర్పాటు చేయాలన్నారు. గ్రంథాలయ భవన నిర్మాణం కోసం భూమి ఎంత కావాలో ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ను అభివృది పథంలో ముందుకు తీసుకెళ్లాలని, గ్రంథాలయ సేవలు అన్ని గ్రామాలకు తీసుకువెళ్ళే విధంగా పని చేయాల్సిందిగా కోరారు. తెలంగాణా రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వెనుకబడిన ప్రాంతం ప్రతి గ్రామంలో ప్రతి పేదవారి అందరికి గ్రంథాలయ సేవలు అందుబాటులో ఉండే విదంగా చూడాలన్నారు. తను లైబ్రరిలో చదివానని గత స్మృతులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్బంగా నూతన చైర్మెన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ తను లైబ్రరిలో చదివానని, ప్రశాంత వాతావరణంలో అన్ని పుస్తకాలు చదివే వీలు ఉంటుందని, ఉన్నత స్తానం చేరుకోవచ్చని అన్నారు అందరు గ్రంథాలయ పుస్తకాలు చదవాలని, కొత్త పుస్తకాలు, కొత్త భావాలతో యువతకు సందేశమిచ్చే విధంగా ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి, తాండూరు శాసనసభ్యులు టి రాంమోహన్ రెడ్డి, బి మనోహర్ రెడ్డి, వైశ్య ఫెడరేషన్ చైర్మన్ కల్వ సుజాత, అదనపు కల్కెక్టర్ లింగ నాయక్, మున్సిపల్ చైర్మన్ చిగుల్లపల్లి మంజుల రమేశ్, ఆర్‌డిఓ వసుచంద్ర ,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బోయలకు వాల్మీకి స్ఫూర్తిదాయకం



## జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 17 (జనం సాక్షి):**
సమికృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి ముఖ్య అతిథిలుగా పాల్గొని వాల్మీకి మహర్షి చిత్ర ఫటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఈ దినం జాతిని గుర్తుంచుకునే రోజు, ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని ఇతి హాసాల్లో మొదటిది రామాయణం, పెద్దది మహాభారతం. అలాంటి రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయిన వాల్మీకి. ఈయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారని అన్నారు. ఇతిహాసాలోని సారాంశాలను ఈ తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠశాల కరికులంలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి గొప్ప వారి చరిత్రల గురించి తెలుసుకోవడం నేటి తరానికి చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి అభివృద్ధి అధికారి మల్లేశం, డిపిఆర్ఓ చెన్నమ్మ, గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి , జిల్లా వెనుకబడిన తరగతుల అసిస్టెంట్ అధికారి భీమ్ రావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి సహకరించాలి



## గవర్నర్‌కు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో గురువారం కలిశారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సమీకృత రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి సహకరించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ సంస్థను ఆధునీకరణ చేపట్టాలని, అలాగే విశాలమైన ప్రాంగణంలో రెడ్ క్రాస్ బిల్డింగ్ నిర్మాణానికి, ప్రస్తుతం నిర్వహిస్తున్న బ్లెడ్ బ్యాంకును ఇంకా అభివృద్ధి చేసుకొవాలని, మల్టీ పర్పస్ గా ఉండే విధంగా రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఒక సమీకృత అత్యాధునిక ఆసుపత్రిని ఏర్పాటు చేసి, ప్రతి రోజూ అక్కడ డాక్టర్లతో ఔట్ పేషెంట్స్‌కు సేవలందించే విధంగా సౌకర్యాలు కల్పించాలని, అలాగే అన్ని వసతులతో కూడిన ఒక డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ప్రారంభించు కోవడానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని ఆయన గవర్నర్‌కు విన్నవించారు. అలాగే వృద్దులకు సంబంధించి వృద్ధాశ్రమం ఏర్పాటుకు, రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు సహకరించాలని గవర్నర్ కు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో జరుగుతున్న ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ గురించి వివరిస్తూ, ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న 200 మంది నిరుపేద విద్యార్థులకు ఉచితంగా మెడికల్, ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని, రానున్న10 సంవత్సరాల్లో 20 వేల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, ఈ శిక్షణ పొందిన వారికి ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని గవర్నర్ కు వివరించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో, వారిని ఆర్థికంగా ఆదుకొనేందుయు 'విద్యా నిధి' ఏర్పాటు చేస్తున్నట్లు గవర్నర్ కు ఎమ్మెల్యే వివరించారు. తాను చెప్పిన ప్రతి విషయాన్ని గవర్నర్ ఆసక్తిగా విని త్వరలో మహబూబ్ నగర్ జిల్లాను సందర్శిస్థానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. గవర్నర్ ను కలిసిన వారిలో ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ శ్రీరాములు, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్, కాంగ్రెస్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి ఉన్నారు.

# నెత్తురోడిన బీజాపూర్ హైవే

## ఆర్టీసీ బస్సు బైక్ 'ఢీ'కొని ముగ్గురు మృతి

### ప్రమాద స్థలాన్ని పరిశీలించిన వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి





**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 17 (జనం సాక్షి):**
బీజాపూర్ హైవే నెత్తురుడింది. ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైకును ఆర్టిసి బస్సు అతి వేగంగా వచ్చి ఢీ కొట్టింది ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడకక్కడ మృతి చెందారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు గేటు వద్ద గురువారం ఉదయం జరిగింది. పూడూరు మండలం మేడికొండ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు బైకుపై ప్రయాణిస్తుండగా హైదరాబాదు నెంబర్ వన్ డిపోకు చెందిన బస్సు కర్ణాటక రాష్ట్రం సేడంకు వెళుతుండగా పూడూరు గేటు వద్ద యువకులు ప్రయాణిస్తున్న బైకును అతి వేగంగా ఢీ కొట్టింది. దీంతో బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు బీజాపూర్ హైవేపై ఎగిరి పడి అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద వార్త తెలియగానే చ ను గోముల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమక్షించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఒక వ్యక్తి కొన ఊపిరితో ఉండగా పరిగి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోని మృతి చెందాడు ఈ ప్రమాదంలో చనిపోయిన అరుణ్ పాండు నవీన్ లు పూడూరు మండలం మేడికొండ గ్రామానికి చెందిన వ్యక్తులుగా పోలీసులు గుర్తించారు చనుగో ము లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు కాగా ప్రమాద వార్త తెలియగానే వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమక్షించారు రోడ్డు ప్రమాదం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ముగ్గురు యువకుల శవాలను పోస్టుమార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రమాదానికి కారణమైన ఆర్టిసి బస్సు డ్రైవర్ పోలీసులు విచారణ చేస్తున్నారు కాగా యుక్త వయసులో ఉన్న ముగ్గురు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మేడికొండ గ్రామంలో విషాద ఛాయలు అమలుకున్నాయి వారి పిక్కటిల్లెల రోదించడంతో వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు పోస్టుమార్టం అనంతరం శవాలను బంధువులకు అప్పగించారు రోడ్డు ప్రమాదంలో వారు ప్రయాణిస్తున్న బైక్ నుజ్జు నుజ్జు అయిపోయింది.



# హామీలను నెరవేర్చాలి

## హమాలీల బతుకులు మారాలంటే పోరాటాల ద్వారానే సాధ్యం

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు

**శంషాబాద్ అక్టోబర్ 17 (జనంసాక్షి)**
హమాలీల బ్రతుకులు మారాలి అంటే ఏఐటీయూసీ జండా పట్టుకుని సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు సివిల్ సప్లై హామీలను అమలు చేయాలన్నారు. గురువారం సివిల్ సప్లై గోదాము అమాలి కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడుతూ..మూటలు మోసే కార్మికులకు ప్రమాదాలు జరిగితే ఆదుకోవడానికి హెల్త్ కార్డులు ఇవ్వకపోవడం ఈఎస్ఐ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం హమాలిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఎద్దేవా చేశారు. వృద్ధాప్యంలో ఆదుకునే పెన్షన్స్ సౌకర్యం లేకపోవడం వయసులో ఉన్నంతకాలం పనిచేసే రిటైర్మెంట్ అయిన తర్వాత వీరి బ్రతుకులు అగమ్యగోచరంగా మారే పరిస్థితి ఉన్నందున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం హమాలి కార్మికులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అక్టోబర్ 20న ఆదివారం జరిగే హమాలీ సమావేశంలో అందరూ పాల్గొనాలని కోరారు. సమావేశంలో జిల్లా వ్యాప్త సమస్యలను రూపొందించి పోరాటాలకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కార్మిక సంగం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు ప్రభు ముదిరాజ్, ఏఐటీయూసీ నాయకుడు శ్రీనివాస్, అమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండలంలోని అప్పంపల్లి గ్రామంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గతంలో పంటను కల్లాలలో పెట్టుకుని కొను గోలు కేంద్రాల కోసం ఎదురుచూసే వారిని, తమ ప్రభుత్వం 15 రోజులు ముందుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఇది రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని పేర్కొన్నారు. ధాన్యం తూకాల్లో మోసాలకు తావు లేదని, తాలు, తరుగు పేరిట ఎలాంటి కటింగులు ఉండవని అన్నారు. అనంతరం అప్పంపల్లిలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే జిఎంఆర్ భూమి పూజ చేశారు.

# బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి అక్టోబర్ 17 (జనంసాక్షి):**
బాల్య వివాహాలను ప్రోత్సహించడం పనిలో పెట్టుకుని కార్మికులుగా మార్చడం వంటి చర్యలకు పాల్పడేవారిపై తప్పనిసరిగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్‌తో కలిసి జిల్లా బాలల సంరక్షణ శాఖ, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలకు సంబంధించిన సంఘటనలు చోటు చేసుకోవడానికి వీల్లేదని ఆదేశించారు. బాల్య వివాహాలకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని సూచించారు. గత రెండేళ్లలో బాల్య వివాహాలకు సంబంధించిన జాబితా తీసి విచారించి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని చెప్పారు. బాల్య వివాహాల నియంత్రణకు గ్రామ స్థాయిలో గ్రామీణ స్థాయి బాలల సంరక్షణ కమిటీ(వీసీపీసీ), మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి వారం ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతో అంగన్వాడీలు వీసీపీసీ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. అన్ని మతాలకు సంబంధించి వివాహాలు జరిపించే పెద్దలను కూడా ఈ సమావేశాలకు ఆహ్వానించాలని చెప్పారు. బాల్య వివాహాలకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని సమావేశాల్లో అవగాహణ కల్పించాలని చెప్పారు.అక్టోబర్ చివరి వారంలో చైల్డ్ మ్యారేజ్ ప్రివెన్షన్ వీక్ సందర్భంగా అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బాలల సంరక్షణకు 24 గంటలు హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ 1098 అందుబాటులో ఉంటుందని, దీనిపై ప్రజల్లో అవగాహణ కల్పించాలన్నారు.

### దత్తత మాసంగా నవంబర్

నవంబర్ మాసాన్ని దత్తత మాసంగా ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎవరైనా పిల్లల్ని దత్తత తీసుకోవడానికి ఇష్టపడుతున్నట్లయితే జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి సురేందర్ 9966493474 ను సంప్రదించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి లక్ష్మమ్మ, డీసీపీవో రాంబాబు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి(డీసీపీయూ) సురేందర్, ఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సఖి కేంద్రం సీఏ కవిత, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి



- బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి
- అక్రమ గంజాయి రవాణా అరికట్టాలి
- నూతన చట్టాలపై అవగాహన కల్పించాలి
- మునిపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 17 (జనం సాక్షి)**
ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి, బాధితులకు అండగా ఉండాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి పోలీసు స్టేషన్ తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం పోలీసు స్టేషన్ ఆవరణ, సిబ్బంది ఉండే బ్యారెక్ పరిశుభ్రత, పోలీసు స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను చెక్ చేస్తూ...తగు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. స్టేషన్ పరిధిలో ఉన్న కేడి, సస్పెక్ట్, లను తరుచూ చెక్ చేస్తూ, ఆన్లైన్ రికార్డు లలో అప్డేట్ చేయాలని సూచించారు. యన్.బి.డబ్ల్యు ఎగ్జిక్యూషన్ లో ఎలాంటి అలసత్వం చూపరాదని, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నారు. నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి, బాధితులకు అండగా ఉండాలని సూచించారు. జిల్లాలో నిషేదిత గంజాయి, గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ అమ్మకాలు, అక్రమ రవాణాకు తావు లేకుండా తరుచూ వెహికల్ చెక్కింగ్స్ నిర్వహించాలని, హైవే లపై హై-రెసల్యూషన్ సిసి కెమెరాలను ఏర్పాటు చేయించాలని తెలిపారు. సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ గ్రామాలలో పలు ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ లను గుర్తించి, సైన్ బోర్డ్లను ఏర్పాటు చేయాలని, హైవే రోడ్లకు కలుపుతూ ఉండే రోడ్లకు క్లియర్ వ్యూ ఉండేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, కొండాపూర్ ఇన్స్పెక్టర్స్ చంద్రయ్య, మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్ సిబ్బంది ఉన్నారు.



## బొల్లారంలో శిథిలావస్థకు చేరుకున్న ఇండ్ల పరిశీలన

**జిన్నారం అక్టోబర్ 17(జనంసాక్షి)**
సంగారెడ్డి జిల్లా పటాన్ చేరువు నియోజకవర్గం జిన్నారం మండలం ఐడిఏ బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు,15 వార్డులలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా తడిసిన ఇండ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ మేరకు శిథిలావస్థకు చేరిన ఇండ్లను కౌన్సిలర్లు సంతోషా లక్ష్మారెడ్డి, నిహారిక వరప్రసాద్ రెడ్డి,లక్ష్మీ నగర్‌లో గురువారం నాడు మధ్యాహ్నం పరిశీలించారు. శిధిల అవస్థలో నివసిస్తున్న ప్రజలను కాలి చేయించి వేరే చోటకు తరలించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.



## జీహెచ్ఎంసి నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఇలంబర్తి

**హైదరాబాద్ సిటీ, అక్టోబర్ 17 (జనంసాక్షి):**
జీహెచ్ఎంసీ నూతన కమిషనర్‌గా ఇలంబర్తి బాధ్యతలు స్వీకరించారు. ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఇలంబర్తిని జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం ఆయన జీహెచ్ఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## తప్పనిసరిగా పశువులకు టీకాలు వేయించాలి

**సంగారెడ్డిప్రతినిధి, అక్టోబర్ 17(జనంసాక్షి)**



తప్పనిసరిగా పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా స్పెషల్ జడ్జీ సునీత రవీందర్‌లు పేర్కొన్నారు. జాతీయ పశువ్యాధి నివారణ 5వ విడత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా స్పెషల్ జడ్జి సునీత రవీందర్ రెడ్డి సంగారెడ్డిలోని వైకుంటపురం గోశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతారని, రైతులు ఈ వ్యాధి సోకకుండా తమ పశువులకు తప్పనిసరిగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. వసంత కుమారి, జిల్లా పశువైద్య,పశుసంవర్ధక శాఖ అధికారి, వైకుంటపురం గోశాల నిర్వాహకులు, వరదాచార్యులు, జిల్లా సహాయ సంచాలకులు డా. సిహెచ్ రవీంద్ర ప్రసాద్, జిల్లా సహాయ సంచాలకులు డా. రాజేశ్వర్ గార్లు, పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డా. యామిని, డా. అజిత్ చంద్ర,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఉజ్జెల్లి పునారాసుల ఖాతాల్లో డబ్బులు

### అందరికీ అందేలా కమిటీ సభ్యులు చూడాలి

### స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి

**మాగనూర్ అక్టోబర్ 17 (జనం సాక్షి):**
మాగనూరు మండలం ఉజ్జలి గ్రామ పునరావాసుల ఖాతాల్లో శుక్రవారం నుండి డబ్బులు జమ అవుతాయని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి తెలిపారు. గురువారం ఉజ్జల్లి పునర్వాస గ్రామంలో కమిటీ సభ్యులు గ్రామస్తులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 900 ఇల్లకుగాను అమౌంట్ రావాల్సి ఉండగా ఇదివరకే 400 ఇళ్ళకు డబ్బులు అందాయని మిగతా లబ్ధిదారులకు రేపటి నుండి డబ్బులు అకౌంట్లో వేయడం జరుగుతుందని అన్నారు. బాధితుల పేర్లు కానీ అకౌంట్ నెంబర్ కానీ ఏమైనా తప్పులు ఉంటే ఆర్అండ్ఆర్ కమిటీ సభ్యులు ముందుండి అందరకీ అందేలా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డిటి రవీందర్ రెడ్డి, ఆర్ ఐ.శ్రీశైలం, ఎస్సై అశోక్ బాబు, కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ రాజు,మధుసూదన్ రెడ్డి, కనకరాజు, నర్సింగప్ప, బస్వరాజు పాల్గొన్నారు.

## మండలానికి కొత్తగా 30 మంది ఉపాధ్యాయులు నియామకం

**మక్తల్ అక్టోబర్ 17 (జనంసాక్షి)**
డీఎస్సీ 2024లో ఎన్నికై నూతనంగా మక్తల్ మండలంలోని వివిధ పాఠశాలలకు 30 మంది ఉపాధ్యాయులు చేరారు. ఎస్ జి టి -19, ఎస్ఎ సోషల్-3, ఎల్ పి తెలుగు -2, ఎస్ఎ బయోసైన్స్ -2, ఎస్ఎ మాథ్స్ - 1, ఎస్ఎ ఇంగ్లీష్ -1, ఎస్ఎ తెలుగు -1, ఎస్ఎ ఉర్దూ-1 మొత్తం 30 మంది ఆయా విషయాలలో వివిధ పాఠశాలలలో చేరారు అని ఒక ప్రకటనలో మండల విద్యాధికారి అనిల్ గౌడ్ తెలియజేశారు. విద్యార్థిలో మండలాన్ని ముందంజలో ఉంచాలని, మీ ప్రతిభకు పదును పెట్టి పిల్లలకు నూతన ఉత్తేజంతో బోధించాలని ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.ఎల్లప్ప, జి.బాబు, రాష్ట్ర అసోసియేట్ రమేష్, గాయత్రి, విదుర్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, రామ్ కిరణ్, మండల అధికార ప్రతినిధి డి వెంకటేష్, ఉపాధ్యాయ మిత్రులు వరుణ్, మారుతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ నిర్మాణంలో గ్రంథాలయాల పాత్ర ఎనలేనిది

### రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**వనపర్తి,అక్టోబర్17(జనంసాక్షి):**
సమసమాజ నిర్మాణంలో గ్రంథాలయాల పాత్ర ఎనలేనిదని,అవి లుగా నిలుస్తున్నాయని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉద్బోధించారు. గురువారం వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా నియమితులైన లంకల గోవర్ధన్ సాగర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఆర్జీ ఫంక్షన్ హాల్లో నిర్వహించగా మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ జిల్లాలోని ప్రతి మండలంలో గ్రంథాలయా లను పండుగ వాతావరణంలో ప్రారంభిస్తామని అన్నారు. సమాజంలో నైతిక విలువలు, సంస్కృతి తో పాటు ధైర్య సాహసాలకు గ్రంధాలయాలు ఎంతో తోడ్పడతాయని రాష్ట్ర అన్నారు. తాను గ్రాడ్యూట్ పూర్తి చేయడానికి హైదరాబాద్ అఫ్జల్ గంజ్లోని స్టేట్ లైబ్రరీ ప్రధాన కారణమని, తాను అందులో చదువుకొని డిగ్రీ పాస్ అయినట్లు జ్ఞాపకం చేసుకున్నారు. విద్యార్థులకు నాణ్యత, విలువలతో కూడిన విద్యాభ్యాసం లేనందున విద్యార్థులు చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడని, విద్యార్థులు పెడదారి పట్టకుండా నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు బాగా ఆడాలని సూచించారు. విద్యతో పాటు ఆటలు ఆడటం వల్ల నైపుణ్యం, ధైర్య సాహసాలు వస్తాయని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో ప్రతి మండలంలో గ్రంథాలయాలను పండగ వాతావర ణంలో ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవా లని, అందుకు అవసరమైన నిధులు తాను మం జూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రంథాల యంలో తెలుగు, ఆంగ్ల పత్రికలు ఉండాలని వాటితో పాటు ఉద్యోగ పోటీ పరీక్షలకు ఉపయో గపడే పుస్తకాలను గ్రంథాలయాల్లో ఉంచాలని సూచించారు. గత ప్రభుత్వం దాదాపు 8 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిందని, వాటికి ప్రతి నెల వడ్డీ చెల్లించేందుకు రూ. 5 వేల కోట్లు అవసరం అవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగులేనప్పటికిని ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వెళుతున్నామని తెలియజేశారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ చదువుల పర్తిగా పేరుగాంచిన వనపర్తి జిల్లాలో విద్యార్థులను ఉద్యోగ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి గ్రంథాలయాలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రంథాలయంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గంధాలయాన్ని బాగా అభివృద్ధి చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచాల్సిన బాధ్యత కొత్తగా ఎంపికైన గ్రంథాలయ చైర్మన్ పై ఉందని తెలిపారు. గ్రంథాలయంతో పాటు వనపర్తి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించాల్సిందిగా మంత్రిని కోరారు. జిల్లాకు ట్యాంక్ బండ్గా ఉన్న నల్ల చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచేందుకు సహకరించాలని జిల్లా ప్రజలు సాయంత్రం పూట ఆహ్లాదం కొరకు ఒక బోట్ మంజూరు చేయమని మంత్రిని కోరగా వెంటనే మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా గ్రంథాలయ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన లంకల గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ మనిషి మనో విజ్ఞానానికి గ్రంథాలయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో గ్రంథాలయాల అభివృద్ధికి సురవరం ప్రతాపరెడ్డి కృషి చేశారని కొనియాడారు. విద్యార్థులు పోటీ పరీక్షల సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### నల్ల చెరువులో చేప పిల్లల విడుదల

గురువారం జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక నల్ల చెరువులో రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జుపల్లి కృష్ణారావు, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డితో కలిసి 70 వేల చేప పిల్లలను వదిలారు. జిల్లాలో చెరువులు, రిజర్వాయర్లు బాగా ఉన్నాయని, వర్షాలు బాగా కురువడంతో నీటి లభ్యత సైతం పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ద్వారా చేపల పెంపకం పెంచి ఉపాధి కల్పనకు కృషి చేస్తుందని తెలిపారు. డిసిసిబి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, జిల్లా మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, గ్రంథాలయ కార్యదర్శి మనోజ్ పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు. సైకిలింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు గత నెల 14 ,15 తేదీలలో నిజామాబాద్ జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో దక్షిణ భారతదేశ స్థాయి (సౌత్ జోన్) కేలో ఇండియా ఉమెన్స్ రోడ్ స్పీడ్ పది కిలోమీటర్ల సైకిల్ పోటీలలో, నారాయణపేట జిల్లా నుండి 22 మంది బాలికలు పాల్గొని ,ప్రశంసా పత్రాలు మెడల్స్ పొందిన బాలికలను అలాగే మెదక్ జిల్లా రామాయణం పేట లో జరిగిన మౌంటెన్ సైకిల్ రేస్ లో పాల్గొన్న విద్యార్థులను గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేసి అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి బాగా ఆడాలని సూచించారు. క్రీడల్లో బాగా రాణిస్తే రెండు శాతం స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని, రాబోవు జాతీయ స్థాయి క్రీడల్లో బాగా రాణించాలని, క్రీడల వలన బంగారు భవిష్యత్తు ఉంటుందని మరియు మానసిక ఉల్లాసము, శారీరక దారుఢ్యం ఆరోగ్యము ఉంటాయని, మీకు సైకలింగ్ క్రీడల్లో కోచింగ్ ఇస్తు గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికితీస్తున్న విశ్రాంత పీఈటి బి గోపాలంను, పిటి మాస్టర్లను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పిటీ మాస్టర్లు సి.అమ్రేష్, స్వరూప, పుష్పలత, దామోదర్, మధు, సైక్లింగ్ పోటీలలో పాల్గొన్న బాలికలు: బి.అనిత, సి. అక్షయ, గాయత్రి, వి.లావణ్య, బి.పల్లవి, జైత్ర, ఎం.సృజన, పి .శ్రావణి, ఎం. శైలజ, ఆర్.అశ్విని, శోభ,శృతి, శ్రావణి, అక్షర, హారిక, మల్లేశ్వరి, సింధు, పల్లవి, త్రివేణి, శిరీష, జయలలిత పాల్గొన్నారు.

## ఈనెల 29న ముసాయిదా ఓటర్ల జాబితా

- జనవరి 6న తుది ఓటరు జాబితా
- జిల్లాలో 87 కొత్త పోలింగ్ కేంద్రాలు
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,అక్టోబర్17 (జనంసాక్షి):**
స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025లో భాగంగా కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన, నవంబర్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం, డ్రాఫ్ట్ రోల్ ప్రచురణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై గురువారం కలెక్టరేట్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సీతారామారావు,తో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 29న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచూరించడం జరుగుతుందని, అందుకు సంబంధించి మార్పులు, తొలగింపులు కోసం ఈ నెల 29 నుండి వచ్చే నవంబర్ 28వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే డిసెంబరు 24 న మార్పులు తొలగింపులు దరఖాస్తులనుపరిష్కరించడం జరుగుతుందని, వచ్చే జనవరి 6వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచూరించడం జరుగుతుందని తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 11, అచ్చంపేట నియోజకవర్గంలో 61, కొల్లాపూర్ నియోజకవర్గంలో 15 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలను రూపొందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట కొల్లాపూర్ నియోజకవర్గాల పరిధిలో ప్రస్తుతం 793 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, కొత్తగా ప్రతిపాదించిన 87 పోలింగ్ కేంద్రాలతో కలిపి మొత్తం మూడు నియోజకవర్గల పరిధిలో 880 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, తొలగింపులు కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో తహసిల్దారు, ఆర్డిఓ కార్యాలయాలలో, ఓటరు నమోదు అధికారి కార్యాలయాలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఆన్లైన్ ద్వారా అంతేకాకుండా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. నవంబర్ 9వ, 10వ తేదీల్లో రెండు రోజుల పాటు అర్హత ఉన్న వారందరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని, వారి వివరాలను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో, ఎన్నికల సెక్షన్ విభాగం సూపరింటెండెంట్ రవికుమార్ ఎలక్షన్ డిటి రఘు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గంజాయిపై ఉక్కుపాదం..!

- నిషేధిత 40కిలోల ఎండు గంజాయి, 50గ్రాముల హష్ ఆయిల్ స్వాధీనం
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



**సంగారెడ్డిప్రతినిధి, అక్టోబర్ 17(జనంసాక్షి)**
అక్రమ గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. అక్రమంగా తరలిస్తున్న నిషేధిత 40కిలోల ఎండు గంజాయి, 50గ్రాముల హష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గురువారం మనూర్ మండలం డవూర్ ఎక్స్రోడ్డులో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా నాగలగిద్ద వైపు నుండి నారాయణఖేడ్ వైపు వస్తున్న ఒక స్విఫ్ట్ డిజైర్ కారు నెంబర్ కేఎ29ఎన్1640 గల దానిని ఆపి తనిఖీ చేయగా కారు డిక్కీలో ప్లాస్టిక్ కవర్ కనిపించగా ప్లాస్టిక్ కవర్ లో ఘాటైన వాసనతో ఆకు పచ్చ రంగులో ఉండి, ఆకు ముద్దలుగా,దానిని ఎండు గంజాయిగా గుర్తించినట్లు తెలిపారు. నిందితుడు మల్లగొండ దొంగతనం కేసులో బీదర్ జైలులో ఉండగా, అక్కడ మల్కాన్గిరి, ఒడిస్సా రాష్ట్రానికి చెందిన రాహుల్ చక్రవర్తి అనునతడు పరిచయమై.., అతను గంజా కేసులో బీదర్ జైలులో ఉన్నానని, నువ్వు కూడా గంజా సరఫరా చేస్తే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని చెప్పి, భాల్కికి చెందిన మల్లేష్ గతంలో కూడ గంజా సరఫరా చేసి జైలుకు వెళ్లాడని, అతను కూడా ఇదే జైలులో ఉండేవాడు కొన్ని రోజుల క్రితమే జైలు నుండి విడుదలైనాడని, నువ్వు అతనిని కలువు అని చెప్పిగా అత్యాశతో జైలు నుండి విడుదలైన వెంటనే మల్లేష్ ను కలిసి ఒడిస్సా, ఛత్తీస్ ఘడ్ లనుండి గంజాయి తీసుకువచ్చి, అమ్మి అధిక డబ్బులు సంపాదింస్తున్నాం అని, గత సెప్టెంబర్ నెలలో చిరాగ్ పల్లి పోలీసులు స్వాదీన పరుచుకున్న 140 కిలోల ఎండు గంజాయి ప్యాకెట్స్ తమవే నని, అప్పుడు పోలీసులకు దొరకకుండా తప్పించుకొని వెళ్ళిన డిజైర్ కారు నాదే అని తన కారులో ఉన్న 40 కిలోల ఎండు గంజాయిని తరలిస్తుండగా పట్టుకోవడంజరిగిందన్నారు. మరో నిందితులు మల్లేష్ జాదవ్, దాదాపాటిల్, రాహుల్ చక్రవర్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. భీరంగూడ వేంకటేశ్వర స్వామి గుడి వద్ద ముగ్గురు వ్యక్తులు నిషేదిత హష్ ఆయిల్ (గంజాయి సంభందిత) వినియోగిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు అమీనపూర్ ఎస్ఐ విజయ్ రావ్ తన సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్ళి అట్టి వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా అఖిలేష్, ప్రేమ్ మరియు సాయి శివ ముగ్గురు నిందితులు చదువుకునే రోజుల నుండి కళాశాలలో హష్ ఆయిల్ తాగుటకు అలవాటుపడి బిలాల్, నివాసం సంగారెడ్డి మరియు శంకర్, లింగంపల్లి ల వద్ద కొనుగోలు చేసి తాగే వారు అని, అరకులో సుబ్బారావు అనే వ్యక్తి వద్ద హష్ ఆయిల్ లభిస్తుందని తెలుసుకొని, వీళ్ళు వినియోగించుకోగా మిగిలిన హష్ ఆయిల్ అమ్మి డబ్బులు సంపాదించుకోవాలని దురుద్దేశంతో.., నిందితుడు సాయి అరకు వెళ్లి 50 గ్రాముల హష్ ఆయిల్ ను తీసుకొని వచ్చి బీరంగూడ వెంకటేశ్వర టెంపుల్ వద్ద 11 చిన్న, చిన్న డబ్బాలలో నింపి గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయించడానికి వేచి చూస్తూ ఉండగా, అమీన్పూర్ పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని హష్ ఆయిల్ స్వాధీనపర్చుకొని, క్రైమ్ నెంబర్ 648/2024 నందు అమీన్ పూర్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిందితులలు: దాసు సాయి ,కోయిలకండ్ల అఖిలేష్ ,మంద్రగుట్టి ప్రేమ్లను అదుపులోకి తీసుకోగా మరో నిందితులు సుబ్బారావ్, శంకర్, జాయ్ , బిలాల్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సంగారెడ్డి జిల్లా నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని, వివరాలు తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి, రివార్డ్ లు ప్రకటించారు. ఈ సమావేశంలో పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి,ఎస్-ఎన్ఎబి ఇన్స్పెక్టర్ రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నాగరాజు, నారాయణ్ ఖేడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సిసియస్ ఎస్ఐ శ్రీకాంత్, మనూర్ ఎస్ఐ రాజశేఖర్ సిసిఎస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**దౌల్తాబాద్ అక్టోబర్ 17 (జనం సాక్షి)**
మండల పరిధిలోని శేరిపల్లి బందారం, దీపాయంపల్లి దొమ్మాట గ్రామాలలో గురువారం ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజలకు ప్రభుత్వం ధర మొదటి రకానికి 2320 , రెండో రకానికి 2300 రూపాయలు చొప్పున ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. అదే మాదిరిగా రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కేటాయించిన లారీలతో పాటు సొంత వాహనాల ద్వారా ధాన్యాన్ని మన ప్రాంతంలో ఉన్న రైస్ మిల్ లోకి చేరవేసే క్రమాన్ని ప్రభుత్వం రైతులకే ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు తొందరపడి దళారులను ఆశ్రమించినట్లయితే మీరు భారీ ఎత్తున నష్టానికి గురవుతారని ఆయన అన్నారు. అనంతరం దౌల్తాబాద్లో హనుమాన్ దేవాలయాన్ని సందర్శించారు. దీపయంపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ చిక్కుడు సత్యనారాయణ, నల్ల ఆంజనేయులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్, బిఆర్ఎస్ నాయకులు రణం శ్రీనివాస్ గౌడ్, డప్పు శివరాజ్, నర్ర రాజేందర్, స్టీవెన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బందారు లాలు,కాంగ్రెస్ నాయకులుపడాల మల్లేశం, సంపత్ రెడ్డి, పంజ రమేష్, సీఈఓ మల్లేశం,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## తండ్రే బిడ్డలకు స్ఫూర్తి

**శివ్వంపేట అక్టోబర్ 17 (జనంసాక్షి):**
కన్న తండ్రి తన ఇద్దరి బిడ్డలకు స్ఫూర్తిగా నిలిచారు. సికింద్రాబాద్ మోండ మార్కెట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడిగా మెదక్ జిల్లా లోని మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన మంగలి హనుమంతు విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఆయన ఇద్దరు కూతుర్లు తన తండ్రిని ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలోనే ముందుకు సాగారు. అందులో భాగంగానే ఇటీవల జరిగిన డీఎస్సీలో హనుమంతు పెద్ద కూతురు శ్రావణి ఎస్జిటి ఇంగ్లీష్ మీడియంలో 1127 ర్యాంకు సాధించి, ప్రభుత్వ టీచర్ ఉద్యోగం పొందారు. ఆయన చిన్న కూతురు సంగీత తెలుగు మీడియంలో సాంఘిక శాస్త్ర స్కూల్ అసిస్టెంట్గా ప్రభుత్వ టీచర్ ఉద్యోగం సంపాదించారు. మొదటి డీఎస్సీ లోనే తన ఇద్దరు కూతుళ్లు ప్రభుత్వ ఉద్యోగులు పొందడంపై మంగలి హనుమంతు బాల్య స్నేహితులైన రాజం భిక్షపతి యాదవ్, ఎన్. శ్రీనివాస్, ఎండి ఉమార్, మంగాదేవి, జమున, సంముద్రాల శ్రీదేవిలు గురువారం వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ, వర్షం వ్యక్తం చేశారు. ఇద్దరి కూతుళ్లకు వారు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలి



### జిల్లా కలెక్టరు ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో అక్టోబర్17 (జనంసాక్షి)**
నూతనంగా నిర్మించిన వనపర్తి సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టరు ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఉదయం మర్రికుంట మెడికల్ కళాశాల వద్ద రూ. 2.6 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పరిశీలించారు. భవనం వినియోగంలోకి తీసుకురావడానికి గల ఇబ్బందుల పై కాంట్రాక్టర్ ను ప్రశ్నించగా పనులు పూర్తి అయినప్పటికీ కేవలం రోడ్డు మార్గం సరిగ్గా లేనందున పెండింగ్ లో ఉంచినట్లు కాంట్రాక్టర్ తెలిపారు. స్పందించిన కలక్టర్ జిల్లాకు నేరుగా రావాల్సిన విలువైన వైద్య మందులు స్టోర్ లేకపోవడం వల్ల మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్లి అక్కడి నుండి వనపర్తి జిల్లాకు రావడానికి తీవ్ర ఆలస్యం అవుతుందనీ తెలిపారు. రోడ్డుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని, రోడ్డు పూర్తి చేసి పదిరోజుల్లో భవనం వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అంతకు ముందు పాత ఎస్టీ.ఒ కార్యాలయం వద్ద ఉన్న మందుల నిల్వ కేంద్రాన్ని సందర్శించారు. స్టోర్ లో ఉన్న మందుల నిల్వలు, వాటి గడువు తేదీలను పరిశీలించారు. పాత ఎస్టీ. ఒ కార్యాలయాన్ని పరిశీలించిన కలక్టర్ పాతబడిన ఎస్టీఒ భవనాన్ని తొలగించి క్షయ వ్యాధి చికిత్స కేంద్రం భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డి. ఈ. నీ ఆదేశించారు. బాల సదనం భవనాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ సదనంలో ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు. బాల సదానంలో ఎంతమంది ఆశ్రయం పొందుతున్నారు, వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రహరీ గోడ, దోమలు లోపల రాకుండా మేష్ చేయించాల్సి ఉందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ కలక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలక్టర్ ప్రతిపాదనలు రోడ్లు భవనాలు శాఖ ఇంజనీర్లతో చర్చించి చేయిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డిప్యూటీ డి.యం.అండ్ హెచ్. ఒ డా. సాయినాథ్ రెడ్డి, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, కలక్టర్ వెంట ఉన్నారు.

## సమాజ సమూల మార్పుకు గురువు వాల్మీకి

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి,అక్టోబర్17(జనంసాక్షి):**
వేటగాడిగా జీవితాన్ని ప్రారంభించి ప్రేమాప్యాయతలను సమాజానికి పంచిన సహజ గురువు మహర్షి వాల్మీకి అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక నాగవరం వార్డులో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి మాజీ మంత్రి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రామాయణ మహాకావ్యాన్ని అందించిన జ్ఞాన నిధి, తపస్వి వాల్మీకి మహర్షి అని అన్నారు. అనంతరం పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో కలసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్,పి.రమేష్ గౌడ్, విజయ్ కుమార్, పెడెం కురుమూర్తి యాదవ్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, బండారు కృష్ణ, ఉంగ్లమ్ తిరుమల్,గులాం ఖాదర్ ఖాన్, జోహెబ్ హుస్సేన్, జాత్రూ నాయక్, దేవర్ల నరసింహ, చిట్యాలరాము,పెద్ద ముక్కుల రవి, సుధాకర్, వెంకటేష్ గౌడ్, చెన్నారెడ్డి, మధులత, మన్నెం, సునీల్ వాల్మీకి, బొబ్బిలి ప్రేమ్ కుమార్,రేగు రాములు, మన్నెం, జె.శ్రీనివాసులు, ఆరీఫ్, బాబు నాయక్, ఖాదర్బా తదితరులు పాల్గొన్నారు.







## ఎలాంటి భయాందోళనకు గురికావద్దు

**ఎల్బీనగర్ అక్టోబర్ 17 (జనం సాక్షి) :** మూసి పరివాహక ప్రాంత ప్రజలు ఇలాంటి భయాందోళనకు గురికావద్దని కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా అన్నారు. చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా మూసి పరీవాహక ప్రాంతం లో పర్యటించి మరిఒకసారి వారికీ భరోసా ఇవ్వడం జరిగింది. మూసి ఇండ్ల కూల్చివేత విషయంలో బయాఆందోళన లకు లోనై హాస్పిటల్ పాలైన లక్సమమ్మ హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన సందర్భంగా పరామర్శించడం జరిగినది. అందరిని పలకరించి ధైర్యం చెప్పడం జరిగింది. అక్కడి ప్రజలు స్టే తీసుకున్న విషయాన్ని పెద్దగా వ్రాయంచిన ఫ్లెక్సీ లును తమ ఇంటి కి కట్టుకున్నారు.

## కన్న కూతుర్నే వ్యభిచార రొంపిలోకి దించే యత్నం

- బాలిక ఫిర్యాదుతో తల్లిపై పోక్సో కేసు
- బాలికను సఖి సెంటర్‌కు అప్పగించిన పోలీసులు
- పోలీసు విధులకు ఆటంకం కలిగించడంతో మరో కేసు





**అల్వాల్, అక్టోబర్ 17 (జనం సాక్షి) :** నవ మాసాలు మోసి కని పెంచిన కన్న కూతురినే వ్యభిచార రొంపిలోకి దించే ప్రయత్నం చేసిన సంఘటన అల్వాల్ సర్కిల్‌లో చోటు చేసుకుంది. కన్నతల్లి అమానవీయంగా ప్రవర్తిస్తూ గత కొన్ని రోజులుగా తనను వ్యభిచారం చేయాలంటూ ఒత్తిడి చేస్తుందని ఓ మైనర్ బాలిక తన తల్లిపై అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెస్ట్ వెంకటాపురం కాలనీకి చెందిన నగీన అనే మహిళ వ్యవహార శైలి సరిగ్గా లేకపోవడంతో భర్తకు దూరమై వెంకటాపురంలో తన కుమార్తెతో కలిసి నివాసం ఉంటుంది. గత కొన్ని రోజులుగా నగీన తన మైనర్ కుమార్తెపై వ్యభిచారం చేయాలంటూ ఒత్తిడి చేయడం ప్రారంభించింది. తల్లి వేధింపులు తట్టుకోలేక ఇంటి నుండి పారిపోయిన బాలిక అల్వాల్ పోలీసులను బుధవారం రాత్రి ఆశ్రయించింది. బాలిక ఫిర్యాదుతో తల్లి నగీనాపై పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం బాలికను సఖీ సెంటర్‌కు తరలించారు. ఫోక్సో కేసు నమోదు అవ్వడంతో బాలిక తల్లి పోలీస్ స్టేషన్‌లో గురువారం హంగామా సృష్టించింది. తనపైనే కేసు నమోదు చేస్తారా అంటూ పోలీసులకు ఎదురు తిరిగింది. పోలీసులకు శాపనార్థాలు పెట్టడం మొదలు పెట్టింది. పోలీసులు తమ విధులు చేసుకోకుండా అడ్డుపడుతూ విధులకు ఆటంకం కలిగించింది. దీంతో పోలీసులు బాలిక తల్లి అయిన నగీనాపై పోక్సో కేసుతోపాటు పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన కేసు సైతం నమోదు చేశారు. నగీనాతో పాటు ఆమె వెంట వచ్చిన పలువురు మహిళలపై సైతం కేసు నమోదు అయింది.

## ఫేక్ డాక్యుమెంట్‌తో వృద్ధురాలి ఆస్తిపై కన్ను



**కొత్తగూడెంలో ఓ డాక్యుమెంట్ రైటర్ నిర్వాకం.!**

**ఆయనో డాక్యుమెంట్ రైటర్.. అదే అతని అస్త్రం. ఎంతో బాధ్యతాయుతమైన ఈ వృత్తిని ఆసరాగా మార్చుకుని అక్రమాలకు తెరలేపాడు.. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి ఇతరుల ఆస్తిపై కన్నేయడం పరిపాటిగా మార్చుకున్నాడు. వివాదం సృష్టించడం చివరికి సెటిల్మెంట్ చేసుకుని డబ్బులు దొబ్బేయడం అతనికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది. వేయి గొడ్లను తిన్న రాబందైనా ఒక్క గాలివానకు నేల కూలినట్లు చివరికి ఓ వృద్ధురాలు తన ఆస్తిని అమ్ముకుంటుంటే తల దూర్చి అడ్డంగా దొరికిపోయాడు.**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి(జనం సాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణం త్రీటౌన్ ప్రాంతంలోని గణేష్ బస్తీలో కాసర్ల లక్ష్మి అనే వృద్ధురాలు తన అవసరాల కోసం ఇంటిని విక్రయించింది. బయానా నగదు తీసుకుని ఓ వ్యాపారికి రిజిస్ట్రేషన్ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంది. సరిగ్గా అదే సమయంలో అదే ప్రాంతానికి చెందిన డాక్యుమెంట్ రైటర్ మహ్మద్ జావిద్ రంగ ప్రవేశం చేశాడు. తన భార్య నస్రీమా సుల్తానా పేరిట ఒక లాయర్ ద్వారా నోటీస్ పంపి ఆ వృద్ధురాలిని హడలెత్తించాడు. అంతేకాదు.. ఆ ఆస్తిని కొనుగోలు చేస్తున్న వ్యాపారిని సైతం బెదిరిస్తూ విక్రయానికి అడ్డుపడ్డాడు. కొత్తగూడెం రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్ గా పని చేస్తున్న అనుభవంతో150 గజాలకు తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలు చూపుతూ మధ్యవర్తుల ద్వారా డబ్బులు డిమాండ్ చేయడం మొదలు పెట్టాడు. అక్కడ తనకు ఒక గుడిసె ఉందని, ఒక ఫేక్ ఇంటి నెంబర్ ని చూపుతూ ఆ వృద్ధురాలిపై ఒత్తిడి చేయసాగాడు. అతను చూపుతున్న డాక్యుమెంట్ లో అసలు సర్వే నెంబరే లేకపోవడం విడ్డూరం. వాస్తవానికి ఆ వృద్ధురాలు ఆ ఇంట్లో 40 సంవత్సరాలుగా నివాసం ఉంటోంది. నాటి నుంచి ఇంటి పన్ను రశీదులు కూడా భద్రంగా ఉన్నాయి. అయినా ఆమెను హడలెత్తిస్తూ విక్రయానికి అడ్డు పడ్డాడు. దీంతో మానసికంగా కుంగిపోయిన ఆమె అనారోగ్యంపాలైంది. తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టిస్తూ పేదల ఆస్తులపై కన్నేసే ఆ అక్రమార్కుడికి ఓ "పాషా"ణ హృదయుడు అండగా నిలవడం విమర్శలకు తావిస్తోంది.

**బంధువుల చొరవతో..**

ఆ వృద్ధురాలి పరిస్థితిని గమనించిన ఆమె బంధువులు రంగంలోకి దిగారు. ఆ డాక్యుమెంట్ రైటర్ బండారం బయట పెట్టేందుకు పూర్తి స్థాయిలో వివరాలను ఆధారాలతో సహా సేకరించి పోలీసు లకు ఫిర్యాదు చేశారు. దీంతో సమగ్ర విచారణ జరిపిన పోలీసులు ఆ డాక్యుమెంట్ రైటర్ ఫేక్ డాక్యుమెంట్ తో ఆ వృద్ధురాలిని బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లు తేల్చారు. దీంతో ఆ డాక్యుమెంట్ రైటర్ తన సామాజిక వర్గ అనుచర గణంతో పాటు రాజకీయ పైరవీకి సైతం తెరలేపాడు. పోలీసులపై తీవ్రమైన ఒత్తిడి తెస్తూ తన పంతం నెగ్గించుకుని లక్షల సొమ్ము కాజేయాలని చూశాడు. కాగా ఆ వృద్ధురాలి తరపు బంధువులు కూడా రాజీ పడకుండా ఉన్నతాధికారులను ఆశ్రయించి జరుగుతున్న విషయాన్ని వారి కళ్ళకు కట్టారు. ఫలితంగా ఎట్టకేలకు ఆ డాక్యుమెంట్ రైటర్ జావిద్ పై త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

**బాధ్యత మరిచి.. పైసలు మరిగి..**

ఆస్తి విక్రయ సమయంలో అటు విక్రయించిన వారికి, ఇటు కొనుగోలు చేసిన వారికి సమన్వయ కర్తగా వ్యవహరిస్తూ ఎంతో కీలకమైన పాత్ర పోషించాల్సింది డాక్యుమెంట్ రైటరే. అలాంటి గురుతర బాధ్యతను, విధ్యుక్త ధర్మాన్ని విస్మరించిన సదరు డాక్యుమెంట్ రైటర్ జావిద్ ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్నాడు. ఖాళీ జాగా కనిపిస్తే పాగా వేసేందుకు కుయుక్తులు పన్నుతున్నాడు. పాత స్టాంపు పత్రాలను వినియోగిస్తూ తప్పుడు పత్రాలను సృష్టిస్తూ ఇలా చాలా మందిని అతను బ్లాక్ మెయిల్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి వ్యక్తికి రాజకీయ పెద్దలు న్యాయ, అన్యాయాలను విస్మరించి వెన్నుదన్నుగా నిలవడమే విస్మయం కలిగిస్తోంది.

## పదకొండు కేంద్రాల్లో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు

**రంగారెడ్డి కలెక్టర్ కె.శశాంక**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనంసాక్షి):** గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించి రంగారెడ్డి జిల్లాలో 8008 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని, అందుకు పదకొండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ కె.శశాంక తెలిపారు.ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతాయని, హాల్ టికెట్లు 14వ తేదీ నుంచి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ... పరీక్షలు రాసే అభ్యర్థులను కేంద్రాల్లోకి మధ్యాహ్నం 12:30 గంటల నుండి అనుమతించడం జరుగుతుందని,మధ్యాహ్నం 1:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లు మూసివేయబడతాయన్నారు. ఆ సమయం తర్వాత అభ్యర్థులు ఎవరిని పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించగరని చెప్పారు .మొదటి రోజు పరీక్షకు ఉపయోగించిన అదే హాల్ టికెట్‌ను మిగిలిన ఆరు పరీక్షలకు ఉపయోగించాలని, అభ్యర్థులు నలుపు/నీలం బాల్ పాయింట్ పెన్నులు, పెన్సిల్, ఎరేజర్ వెంట ఉంచుకోవాలని, హాల్ టికెట్‌ను దానిపై అతికించిన ఫోటో, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డుని మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకెళ్లాలని సూచించారు. అన్ని సమాధానాలు బాల్ పాయింట్ పెన్ (నీలం,నలుపు)తో మాత్రమే రాయాలని, అభ్యర్థి ఫోటోగ్రాఫ్ , సంతకం ముద్రించిన చిత్రాలు స్పష్టంగా ఉన్నట్లయితే మాత్రమే ఈ హాల్ టికెట్ చెల్లుబాటు అవుతుందని, దీన్ని నిర్ధారించుకోవడానికి, లేజర్ ప్రింటర్‌తో ఏ4 సైజు కాగితంపై ముద్రించిన హాల్ టిక్కెట్‌ను తీసుకురావాలన్నారు. తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్ ను పరీక్షా కేంద్రానికి వచ్చే ముందు ప్రింటెడ్ హాల్ టికెట్‌లోని నిర్దేశిత స్థలంలో అతికించాలని లేకుంటే అభ్యర్థి దరఖాస్తు తిరస్కరణకు గురవుతుందని తెలిపారు.డౌన్‌లోడ్ చేసిన హాల్ టిక్కెట్‌లో అస్పష్టమైన ఛాయాచిత్రం ఉంటే, అభ్యర్థి మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను సక్రమంగా చివరిగా అధ్యయనం చేసిన సంస్థ యొక్క గెజిటెడ్ అధికారి, ప్రిన్సిపాల్ చేత ధృవీకరించబడిన ఒక అండర్‌టేకింగ్‌తో పాటు (www.tspsc.gov) వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌ను తీసుకువచ్చి పరీక్ష హాల్‌లోని ఇన్విజిలేటర్‌కు అప్పగించాలని, విఫలమైతే అభ్యర్థి పరీక్ష హాల్‌లోకి అనుమతించబడరని కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థి తమ గ్రూప్-1 సర్వీసెస్ ఆన్‌లైన్ అప్లికేషన్‌లో ఎంచుకున్న భాషలో అన్ని మెయిన్స్ పరీక్షలను (జనరల్ ఇంగ్లీష్ మినహా) రాయాలని, పరీక్షను ఎంచుకున్న భాషలో కాకుండా ఇతర భాషలో రాసినట్లయితే, అటువంటి సమాధానాల బుక్‌లెట్‌లు మూల్యాంకణం చేయబడవు అని ఆయన పేర్కొన్నారు.అభ్యర్థులు తమ హాల్ టికెట్‌పై ముద్రించిన సూచనలను తప్పకుండా చదవాలని సూచించారు.

## జెమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తూ నేడు సదస్సు

**సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం**



**కాప్రా, అక్టోబర్ 17 (జనంసాక్షి):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు, జెమిలి ఎన్నికలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నేడు సదస్సు నిర్వహి స్తున్నామని మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ.. కేంద్ర పభు త్వ ప్రజా వ్యతిరేక విధానాలకి నిరసనగా, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న జెమిలి ఎన్నికలను తిరస్కరించాలని, నిరుద్యోగం, అధిక ధరలను అదుపు చేయాలని, అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలకు అనుగుణంగా పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమలా నగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో సదస్సు నిర్వహిస్తున్నామని, ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య హాజరవుతున్నారు. కావున పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ప్రజాసంఘాల సభ్యులు, పెద్ద ఎత్తున హాజరై సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అమ్రాబాద్ నల్లమల్ల ప్రాంతంలో మరొకరి మిస్సింగ్



- శ్రీశైల దైవ దర్శనానికి వెళ్లి మూడు రోజులైన దొరకని యాదయ్య
- విషాదంలో కుటుంబ సభ్యులు
- పోలీసులు, అటవీ అధికారుల స్పందన లేదంటున్న బంధువులు ?

**అచ్చంపేట సెప్టెంబర్ 17 ( జనం సాక్షి) :** అమ్రాబాద్ మండలం శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారిలో మన్ననూర్ గ్రామ సమీపంలోని నల్లమల అడవిలో యాదయ్య(32) అనే వ్యక్తి గత మూడు రోజుల క్రితం శ్రీశైలం వెళుతున్నానని ఇంటి నుండి వెళ్లిన వ్యక్తి ఎంతకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం శేరుపల్లి గ్రామానికి చెందిన యాదయ్య కనిపించకపోవడంపై అమ్రాబాద్ పోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సదరువ్యక్తికి చెందిన కొన్ని ఆనవాలు బుధవారం సాయంత్రం హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి మన్ననూరు గ్రామ శివారులో బైకు, బ్యాగు, హెల్మెట్, ఫోన్ లభ్యకావడం పలు అనుమానాలకు దారి తీస్తుంది.

ఈనెల 15న శ్రీశైలానికి వెళ్తున్న.. కనిపించకుండా పోయిన యాదయ్య ఈనెల 15న తన స్నేహితులతో కలిసి శ్రీశైల దైవ దర్శనానికి వెళ్తున్నానని తన భార్యకు ఆ రోజు సాయంత్రం ఫోన్ చేసి సమాచారం అందించాడని, మరికొంతసేపటికి నేను ఒక్కడినే శ్రీశైలం వెళుతున్నాను స్నేహితులు రావడం లేదంటూ భార్యకు మెసేజ్ పాస్ చేశాడన్నారు. తదుపరి మరుసటి రోజు నుండి ఈదయ్య ఫోన్ కలవకపోవడంతో భార్య పిల్లలు, కుటుంబ సభ్యులు మరింత ఆందోళన గురయ్యారు. అమ్రాబాద్ పోలీసుల ద్వారాపై వ్యక్తి సంబంధించిన కొన్ని ఆనవాళ్లు నల్లమల అడవి ప్రాంతం శ్రీశైలం జాతీయ రహదారి వద్ద పడి ఉన్న విషయాన్ని కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో గురువారం కుటుంబ సభ్యులు బంధువులు హుటాహుటిన మన్ననూరుకు చేరుకొని యాదయ్యకు సంబంధించిన వస్తువులు పడి ఉన్న చోట అడవి లో కుటుంబ సభ్యులు కొన్ని గంటల పాటు వర్షంలో సైతం గాలింపు చేశారు. అయినా అతని ఆచూకీ లభ్యం కాలేదు.. మరోపక్క భారీగా నల్లమల్లలో వర్షం కురుస్తూనే ఉన్నది. గత నాలుగు రోజులు గడుస్తున్న పోలీసు అధికారులు ఎవరు కూడా స్పందించడం లేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ అడవిలో తప్పిపోయిన వ్యక్తి ఏమయ్యాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాదయ్య ఆచూకీ కోసం గ్రామస్తులు బంధువులు సుమారు 100 మంది గాలింపు చేస్తున్న అటవీ శాఖ పోలీసుల సరైన రీతిలో వారి నుండి స్పందనలేదని బంధువులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అడవిలో తప్పిపోయిన యాధయ్య ఆచూకీ కోసం అధికారులు స్పందించాలని ఆ గ్రామస్తులు కోరుచున్నారు.

## తక్షణమే పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

**హైదరాబాద్ :** రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి 8 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు కోట రమేష్,ఆనగంటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫీ రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయకపోవడం తో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవు తున్నాయని పేద విద్యార్థులు తమ అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారని అన్నారు. ఒక్క ప్రక్కన విద్యార్థులు ఇబ్బందులు, మరోవైపు యాజమాన్యాలు అప్పులు తెచ్చి నడిపిస్తు న్నామని ,జీతాలు చెల్లించలేమని కళాశాలల బంద్ చేశారు. ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద విద్యార్థులకు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని,రాష్ట్రంలో ప్రభుత్వ రంగం లో డిగ్రీ, పి.జి. కళాశాలలు కంటే ప్రైవేట్ రంగంలో ఎక్కువ ఉన్నాయని వాటిలో ఎక్కువ మంది పేద విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ విద్యార్థులే నష్టపోతారనితక్షణమే ప్రభుత్వం ఫీజులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## త్వరలో సీవేరేజ్ టన్నెలింగ్ ప్రాజెక్ట్ పూర్తి

- జనవరి వరకు 90 శాతం పనులు పూర్తి.. మార్చి నాటికి ప్రారంభం
- 4,5,6 ఓ అండ్ ఎం డివిజన్లలో మురుగు సమస్యకు పరిష్కారం
- నేరుగా ఎస్టీపీలో శుద్ధిచేయనున్న జల మండలి



**హైదరాబాద్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** సీవరేజ్ ఓవర్ ఫ్లో నివారణ పై జలమండలి చేపట్టిన 90 రోజుల స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఓ అండ్ ఎం డివిజన్ 5 పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎండీ అశోక్ రెడ్డి పర్యటించారు. బర్కత్ పురా, బాగ్ లింగంపల్లి ప్రాంతాల్లో చేపడుతున్న డీ-సిల్టింగ్, సీవరేజ్ టన్నెలింగ్ పనుల్ని ఆయన పరిశీలించారు. కింగ్ కోటి, కాచిగూడలో జరుగుతున్న సీవరేజ్ టన్నెలింగ్ పనులు పరిశీలించిన ఎండీ.. త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. డిసెంబర్ లోపు పూర్తి చెయ్యడానికి అవసరమైతే రెండు షిఫ్టుల్లో పనులు చేపట్టాలని సూచించారు. పనులు జరిగే సమయంలో రక్షణ చర్యలను పాటించాలని అన్నారు. ఈ రెండు ప్రాంతాల్లో జరుగుతున్న టన్నెలింగ్ పనులు దాదాపు కింగ్ కోటి వద్ద 200 మీటర్లు, కాచిగూడ వద్ద 200 మీటర్ల .. బషీర్ బాగ్ వద్ద 200 మీటర్లు టన్నెలింగ్ పనులు పూర్తి చెయ్యనున్నారు. అనంతరం కాచిగూడలోని సత్య నగర్, బాగ్ లింగంపల్లిలోని అచ్చయ్య నగర్ ప్రాంతాల్లో ఎండీ పర్యటించారు. అక్కడ సీవరేజ్ డీసిల్టింగ్ పనులను పరిశీలించారు. ధ్వంసమైన మ్యాన్ హోళ్లను గుర్తించి, వాటి స్థానంలో వెంటనే కొత్త వాటి నిర్మాణం చేపట్టాలని సూచించారు.

## పిల్లలకు విద్య అనే ఆయుధాన్ని అందిద్దాం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**




**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** మన పిల్లలకు విద్య అనే ఆయుధాన్ని అందిద్దామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ ఫంక్షన్ హాల్‌లో మిల్లీ మహాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన, ఆల్ ఇండియా మిల్లీ తాలిమి కాన్ఫరెన్స్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఒక మహిళ విద్యావంతురాలు అయితే, ఒక కుటుంబంలోని వాలందరూ కూడా విద్యావంతులుగా మారుతారని, అందుకే ఆడపిల్లలకు విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. విద్య అనేది ఆయుధం లాంటిదని, వారికి జీవితాంతం రక్షణగా ఉంటుందని, ప్రపంచంలో ఎక్కడైనా మెరుగైన జీవనోపాధి పొందవచ్చని ఆయన చెప్పారు. గతంలో మహబూబ్ నగర్ జిల్లా వలసల తో లేబర్ పనులు చేస్తూ జీవనం సాగించే వారని, కానీ మారుతున్న కాలాను గుణంగా మనం కూడా మారాలని, అందుకే ఇప్పుడు పూర్తిగా మహబూబ్ నగర్ రూపురేఖలు మార్చాల్సిన అవసరం ఉన్నందున మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.

ఈ నెల 23 న మహబూబ్ నగర్ జిల్లా లో అడ్వాన్స్ ట్రేనింగ్ సెంటర్ (ఐటిఐ) కళాశాలకు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఐటిఐ కళాశాలలో నూతనంగా కోర్సులను ప్రారంభిస్తున్నామని, ఇక్కడ శిక్షణ పూర్తి చేసిన వారికి పలు కంపెనీలు ఉద్యోగాలు కల్పిస్తాయని ఆయన చెప్పారు. ఇలాంటి కాన్ఫరెన్స్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని కాన్ఫరెన్స్ లు మహబూబ్ నగర్ విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మహ్మద్ జహీరోద్దిన్, తఫిసీర్, రియాజ్, సమీర్ అహ్మద్ సిద్ధిఖీ, ఎగ్బాల్, షాహీన్ ఎడ్యుకేషనల్ గ్రూప్ అధినేత అబ్దుల్ ఖదీర్, కరీం, అబ్దుల్ ఖాదర్, తఖి తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు కళల్లోనూ రాణించాలి





- జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి
- అలరించిన మేడ్చల్ జిల్లా స్థాయి 'కళా ఉత్సవ్ "
- విజేతలకు ప్రశంస పత్రాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** విద్యా ర్థులు చదువుతో పాటు పాటలు, నటన, నృత్యా లు, సంగీతం, వాద్య సంగీతం కళల్లో కూడా ప్రా వీణ్యం సంపాదించాలని, అప్పుడే విద్యా ర్థుల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని, దీనికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయకుమారి సూచించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయి కళా ఉత్సవం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఫైన్ ఆర్ట్స్ ఎదులాబాద్ ఆవరణలో గురువారం విజయవంతంగా నిర్వహించారు. జిల్లాలోని మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు డాన్స్, వోకల్, ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్, థియేటర్ డ్రామా, విజువల్ ఆర్ట్స్, ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ అంశాలలో వివిధ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్సవం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయ కుమారి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మ కతను వెలికితీసేందు జిల్లా స్థాయి కళా ఉత్సవాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. జిల్లాలో ని వివిధ రకాల కళల్లో విద్యార్థులు పాల్గొన్నారని, ఇందులో ప్రతిభ గల వారిని ఎంపిక చేసి, రాష్ట్ర స్థాయికి పంపిస్తామన్నారు. ఈ ఉత్సవాలు విద్యార్థులకు ఒక వరం లాంటిదని, చిన్నప్పటి నుంచే కళల పట్ల ఆసక్తిని పెంచుకో వాలన్నారు. కళలతో మానసిక ఉల్లాసం, విజ్ఞా నంతో పాటు ఉపాధి సైతం లభిస్తుందన్నారు. అనంతరం విజేతలకు మొమెంటును, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎఎంఓ రవీందర్ రాజు, మండల విద్యాధికారి శ్రీధర్, మండల నోడల్ అధికారి పాపిరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాములు, రాధా, పద్మజ, హేమలత, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మధులత వైస్ ప్రిన్సిపాల్ రాములు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ లేని విధంగా బొట్టు గూడ పాఠశాల నిర్మాణం

**పూర్తి స్థాయిడిజిటల్ తరగతులతో పాటు,ఏసి సౌకర్యం**

**ప్రత్యేక తరగతులు స్పోకెన్ ఇంగ్లీష్ సౌకర్యాలు**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడి**



**నల్లగొండ బ్యూరో,అక్టోబర్17,(జనంసాక్షి):** ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 3 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడ ఉన్నత పాఠశాలను రాష్ట్రంలో ఏ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు లేనివిధంగా తీర్చి దిద్దనున్నట్లు రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.గురువారం ఆయన బొట్టు గూడా ఉన్నత పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా నిర్మిస్తున్న ఈ పాఠశాల నిర్మాణ పనులకు ఇటీవలే మంత్రి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఇప్పటివరకే పాఠశాల బేస్మెంట్ పిల్లర్ పనులు పూర్తి కాగా,మంత్రి ఆ పనులను పర్యవేక్షించడమే కాకుండా,కాంట్రాక్టర్ కు, పాఠశాల హెడ్ మాస్టర్ కు పలు సూచనలు చేశారు.బొట్టు గూడ ఉన్నత పాఠశాలను కార్పొరేట్ స్థాయికి మించి నిర్మాణం చేపట్టాలని,అన్ని తరగతి గదులలో డిజిటల్ టీవీల ఏర్పాటు,ప్రత్యేకించి 9,10 తరగతులకు ప్రత్యేక డిజిటల్ తరగతులు,శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేలా పాఠశాల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.అన్ని తరగతుల విద్యార్థు లకు స్పోకెన్ ఇంగ్లీష్ తో పాటు,స్పోర్ట్స్,ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకించి ఆదనపు తరగతులను నిర్వహిస్తామని, పాఠశాలలో అన్ని గదులలో ఏసీతో పాటు, విద్యార్థులకు లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని,పార్కింగ్,అలాగే అధునాతన టైల్స్, ఫ్లోరింగ్,ఎలక్ట్రికల్ లైటింగ్ వంటి పనులలో ఎలాంటి నాణ్యత లోపించకుండా నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. భవిష్యత్తులో అవసరమైతే మరో అంతస్తు నిర్మించేందుకు అవకాశం ఉండేలా నిర్మాణం ఉండాలని అన్నారు. పాఠశా లలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన అధికారులను ఆదేశించారు.నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య,గుమ్మల మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సుకు

# ఎంతో ప్రాముఖ్యత ఉంది

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్గొండ బ్యూరో,అక్టోబర్ 17, (జనంసాక్షి):** సయ్యద్ లతీప్ ఉల్లా షా ఖాద్రి ఉర్స్ ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్గొండ పట్టణం లోని క్లాక్ టవర్ వద్ద ఉన్న మదీనా మజీద్ నుండి ప్రారంభమైన సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి గంధం ఉత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా విలేకరులతో మంత్రి మాట్లాడుతూ కష్టాలు,ఆపదలో ఉన్నవారు మొక్కుకొని దర్శించుకునే సయ్యద్ లతీపుల్ల షా ఖాద్రి దర్గాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు.వారం రోజులపాటు జరుగుతున్న సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్స్ ఉత్సవాలలో లక్షలాది మంది భక్తులు పాల్గొంటారని అన్నారు. ఈ ఉర్స్,దర్గా భివృద్ధిలో భాగంగా గతంలోగుట్ట పైకి వెళ్లేందుకు మెట్లు, కమాన్, ఇతర అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు.హిందూ,ముస్లింలు కుల మతాల కతీతంగా గుట్టపైకి వెళ్లి సయ్యద్ లతీప్ ఉల్లా షా ఖాద్రి ని దర్శించుకునేందుకు త్వరలోనే సుమారు 30 కోట్ల రూపాయల తో ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ ఇన్చార్జి ఆర్ డి ఓ శ్రీదేవి,డిఎస్పి శివరాం రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్ ఇతర అధికారులు ముస్లిం మతపెద్దలు తదితరులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు , వ్యసనాలకు

# బానిస కాకూడదు

- ప్రతిభ గల క్రీడాకారులను వెలికి తీయడం సీఎం ఉద్దేశం
- కలెక్టర్ కార్యాలయం నుంచి భువనగిరి కోట వరకు
- సీఎం కప్ టచ్ ర్యాలీ కి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ ,కలెక్టర్



**భువనగిరి కలెక్టరేట్ ,అక్టోబర్ 17 (జనంసాక్షి)** యువత చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఉద్బోధించారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్న సీఎం కప్ టర్చ్ ర్యాలీ ని ప్రభుత్వ విప్ జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే ఘనంగా స్వాగతం పలికారు . ర్యాలీ కలెక్టరేట్ కార్యాలయం నుంచి భువనగిరి కోట వరకు నిర్వహించారు. సుమారు 600 మంది విద్యార్థులు క్రీడాకారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల మాట్లాడుతూపల్లెల నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీయడాని కి సీఎం కప్ చక్కటి వేదిక అన్నారు.జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల ప్రతిభను గుర్తించి రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయి క్రీడాకారులు గా తీర్చిదిద్దే ప్రయత్నమే సీఎం కప్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలోని యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థా లకు బానిసలు కాకుండా, క్రీడల వైపు మొగ్గు చూపాలి అనే ఉద్దేశంతో సి యమ్ కప్ ముఖ్య ఉదేశ్యం అని తెలిపారు.గ్రామీణ స్థాయి నుండి మండల ,జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామీణ యువతలో క్రీడాకారు లను వెలికి తీసి వారికి మంచి సౌకర్యాలు కల్పించి, మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ క్రీడలను ప్రారంభించడం జరుగుతుందన్నారు.యువత క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా దృఢంగా ఉండడమే కాకుండా, మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉంటా రన్నారు. కలెక్టర్ మాట్లడుతూ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు. విద్యార్థులు చదువు లతో పాటు..క్రీడల్లో రాణించాలని అన్నారు..సీఎం కప్ పట్ల విస్తృతంగా చైతన్యం కలిగించి పట్టణ, గ్రామీణ ప్రాం తాల నుంచి ఎక్కువమంది క్రీడాకారులు పాల్గొనేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ముఖ్య కార్యనిర్వాహక అధికారి, జిల్లా పరిషత్ శోభారాణి, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి, కె. ధనంజనేయులు, ఎగి క్యూటివ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా అధికారులు జైపాల్ రెడ్డి రమణి ఇతర అధికారులు ఉమెన్ అండ్ వెల్ఫేర్ అధికారులు హేమలత నికిత పుష్ప భార్గవి, పర్వతారోహిని అన్విత రెడ్డి వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు సీనియర్ క్రీడాకారులు ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు

**సీఎం కప్ -2024 టార్చ్ ర్యాలీని ప్రారంభించిన..**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం సీఎం కప్ -2024 టార్చ్ ని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల వద్ద జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వెలిగించి ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై శ్రద్ధ పెట్టి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. ఓలంపిక్ క్రీడా పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పథకం తేచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడ లకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు.పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేత కొరకు నినాదంతో క్రీడాకారులతో సీఎం కప్ -2024 టార్చ్ ని రాష్ట్రమంతా పర్యటన చేస్తున్నారని తెలిపారు.సీఎం కప్ -2024 టార్చ్ ర్యాలీ ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీ నుండి కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెజ్లింగ్ కోచ్ నందకిషోర్, నోడల్ అధికారి మధు, స్పోర్ట్స్ స్కూల్ అధికారి ఆర్ కె బోస్, చీఫ్ అథ్లెటిక్ కోచ్ ఎండి గౌస్, డివైఎస్ఓ రామచంద్రరావు, అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, క్రీడాకారులు, పిఈటిలు, ఉపాధ్యాయులు, యువజన సంఘం నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బాపట్ల కేంద్రంగా

# పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా

**బాపట్ల టు ముంబై గుజరాత్..**

**రవాణా చేస్తున్న నిందితుల అరెస్టు**

**రిమాండ్ కు తరలింపు**

**504.40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం,**

**రెండు లారీలు స్వాధీనం**

**రు.18 లక్షల విలువ**





**నల్గొండ బ్యూరో, అక్టోబర్ 17, (జనంసాక్షి)** పిడిఎస్ బియ్యాన్ని మిల్లుల్లో పాలిష్ చేసి అక్రమ రవాణా చేస్తున్న నిందితులను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.ఈ సందర్భంగా నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ నిందితుల వివరాలు వెల్లడించారు. పాలిష్ చేసిన పిడిఎస్ బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ నుండి కర్ణాటక,మహారాష్ట్ర,గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలకు అక్రమంగా రవాణా చేస్తున్న నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించా మన్నారు. జిల్లాలో పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా సంక్షేమం దృశ్య రాష్ట్ర ప్రభుత్వం పేదల అందిస్తున్న పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టించ కుండా అంతరాష్ట్ర సరిహద్దు వద్ద 24 గంటలు నీగా ఉంటుందని, పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.అక్రమ రవాణా సమాచారం మేరకు పౌరసరఫరాల అధికారులతో కలిసి వాడపల్లి గ్రామ శివారులో ఆర్టిఏ బార్డర్ చెక్పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా బుధవారం ఉదయం 6:30 గంటల సమయంలో ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు కె ఏ 56 2700 నెంబర్ గల లారీ లో 245.40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని,జి జె 25 యు 2727 గల వాహనంలో బాపట్ల నుండి గుజరాత్ తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పౌరసరఫరాల అధికారుల సమక్షంలో స్వాధీన పరుచుకొని డ్రైవర్ భీమయ్యను అదుపులోకి తీసుకొని విచారించి అరెస్టు చేసి రిమాండ్ పంపించడం జరిగిందన్నారు.మొత్తం వీటి విలువ 18 లక్షల రూపాయలు ఉంటుందని ఎస్పి వెల్లడించారు. అక్రమ రవాణాకు పాల్పడిన నిందితుల్లో చీమకుర్తి సుధాకర్ బాపట్ల వాసి వ్యాపారి, సయ్యద్ సలావుద్దీన్ లారీ డ్రైవర్ కర్ణాటక వాసి,అశోక్ గుంటూరు చెందిన వ్యక్తి వరహారిలో ఉన్నాడు.వీరిలో చీమకుర్తి సుధాకర్ వ్యాపారి గత కొన్ని సంవత్సరాలుగా బాపట్లను కేంద్రంగా చేసుకొని తన సొంత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర అయ్యప్ప ట్రేడర్స్ లో రైతుల నుండి సేకరించిన వడ్ల ధాన్యంతో పాటు,పిడిఎస్ బియ్యాన్ని గుంటూరు బాపట్ల నరసరావుపేట లలో తక్కువ ధరకు కొనుగోలు చేసి తన యొక్క మిల్లులో వాటిని సన్న బియంగా పాలిష్ చేసి అట్టి బియ్యాన్ని 25 కేజీలు,30 కేజీల ప్లాస్టిక్ సూపర్ బ్యాగుల్లో పార్సిల్ చేసి వాటికి సంబంధించిన నకిలీ బిల్లుల పత్రాలు సృష్టించి అనుమానం రాకుండా తనకు తెలిసిన అశోక్ గుంటూరు జిల్లా కు చెందిన ఏజెంట్ ద్వారా నెలకు 10,12 లారీల లోడ్లను ఆంధ్రప్రదేశ్ సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ తమిళనాడు కర్ణాటక మహారాష్ట్ర గుజరాత్ రాజస్థాన్ లకు అక్రమ రవాణా చేస్తున్నాడని ఎస్పీ తెలిపారు. అదేవిధంగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన సయ్యద్ సల్లావుద్దీన్ తన యొక్క సొంత లారీ తో అశోక్ సుధాకర్ ల ద్వారా తెలంగాణ మీదుగా ముంబైకి తరలిస్తున్నారని పేర్కొన్నారు.వీరందరిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించడం జరిగింది చెప్పారు.ఈ కేసును చాకచక్యంగా వ్యవహరించిన మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో మిర్యాలగూడ రూరల్ సీఐ కె వీరబాబు,వాడపల్లి ఎస్సై,పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి

**పోచంపల్లి ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ**

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి**

**సాధారణ ప్రసవాల ను ప్రోత్సహించాలి**

**అధికారులకు ఆదేశాలు**

**కలెక్టర్ హనుమంత్ కె జెండా**





**భువనగిరి కలెక్టరేట్ ,అక్టోబర్ 17 (జనంసాక్షి):** ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మరింత సేవలు అందించా లని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రోజున పోచంపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఫార్మసీ రిజిస్టర్లను తనిఖీ ఏ ఏ మందులు అందుబాటులో వున్నాయని,మందులు ఎంత మేరకు స్టాక్ వున్నాయని, అవసరం ఉన్న మందులను వెంటనే తెప్పించి మందులు అందుబాటులో ఉంచాలని , వైద్య అధికారులకు కలెక్టర్ సూచించారు.వైద్యాధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు మరింత వైద్య సేవలు అందించాలన్నారు. ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ, మలేరియా, విష జ్వరాల కేసులు ఎన్ని వస్తున్నయని, సరిపడ రాపిడ్ కిడ్స్ అందుబాటులో ఉంచాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఏ టెస్టులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్ సీలో నార్మల్ డెలివరీలు ఎన్ని జరుగుతున్నయని, నార్మల్ డెలివరీలను పెంచాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమం లో వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 4 క్రస్ట్ గేట్ల ద్వారా కొనసాగుతున్న కృష్ణమ్మ పరవళ్లు



**నాగార్జునసాగర్,అక్టోబర్ 17(జనంసాక్షి) :** కృష్ణానది పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ దిగువన ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు చేరుతుంది.దీనితో సాగర్ జలాశయం నాలుగు క్రస్ట్ గేట్లను 5అడుగుల మేర ఎత్తి 32,400 క్యూసెక్కుల నీటిని ఎన్ఎస్పీ అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నుండి నాగార్జునసాగర్ కు79,916 క్యూసెక్కుల వరదనీరు సాగర్ జలాశయానికి వచ్చి చేరుతుంది.వచ్చిన నీటిని వచ్చినట్లు వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.దీనితో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 590 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 312.0450 టీఎంసీలు పూర్తిస్థాయిలో నీరు నిల్వ ఉంది.ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,476 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 8067 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 6173 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 2400 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.రిజర్వాయర్ నుండి మొత్తం 78,916 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# ప్రాజెక్టుల కింద భూసేకరణను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి : కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**నల్లగొండ బ్యూరో,అక్టోబర్17,(జనంసాక్షి)** వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఇంజనీరింగ్,రెవెన్యూ అధికారు లను ఆదేశించారు.ఆయా ప్రాజెక్టుల కింద భూ సేకరణ పై గురువారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ప్రాజక్ట్ ల కింద భూ సేకరణకు గుర్తించిన భూమి, ముందుగా అత్యవసరంగా అవసరమయ్యే భూమి జాబితా తయారు చేసుకుని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ఇందుకుగాను రెవెన్యూ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.ప్రభుత్వ భూములు, పట్టా భూములు, ఫారెస్ట్ భూముల విషయంలో ఆర్డీవో ,తహసిల్దార్, డీఎస్ఓలు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే, పరిష్కరించా లని అన్నారు. భూసేకరణ బడ్జెట్ కు ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ తెలిపారు.అన్ని ఎత్తిపోతల పథకాల కింద భూసేకరణ పివి స్థాయిలో ఉన్న వాటన్నిటికీ వారం రోజుల్లో అవార్డు పాస్ చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని ఆయన కోరారు.పట్టా భూములు,జనరల్ అవార్డు లకు సంబంధించి రైతుల సమ్మతితో అవార్డులు పాస్ చేయాలని సూచించారు. ఇక పై ప్రతివారం క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. నెల్లికల్, నక్కలగండి తదితర ఎత్తిపోతల పథకాల కింద ఫారెస్ట్ భూములకు సంబంధించి ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ముందుకు వెళతామని డిఎఫ్ఓ రాజశేఖర్ తెలిపారు. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డీఎఫ్ఓ రాజశేఖర్, ఆర్డీవోలు శ్రీరాములు, సుబ్ర మణ్యం, శ్రీదేవి, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# బజాజ్ ఆటో షేర్లు భారీగా పతనం



**ముంబై, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** ట్రేడింగ్‌లో ఉన్న బజాజ్ ఆటో షేర్లు గురువారం భారీగా పతనమయ్యాయి. దాదాపు 13శాతానికిపైగానే నష్టపోయాయి. కరోనా మహమ్మారి అంటే మార్చి 2020 తర్వాత కంపెనీకి చెందిన షేర్లు ఇంత భారీగా పతనం కావడం ఇదే తొలిసారి. కంపెనీ షేర్లు పడిపోవడానికి ప్రధాన కారణం పండుగ సీజన్‌లో అంచనా వేసిన దానికంటే తక్కువ అమ్మకాలు సాగడమేనని తెలుస్తున్నది. మధ్యాహ్నం 3.30 గంటల వరకు కంపెనీ షేర్లు 1523.25 పాయింట్లు తగ్గి రూ.10,093.50 వద్ద ముగిసింది. బజాజ్ ఆటో షేర్ల పతనం ద్విచక్ర వాహనరంగానికి ఆందోళన కలిగించే అంశమని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే, హీరో మోటాకార్ప్ షేర్లు 3.39శాతం తగ్గి రూ.5,214.95 వద్ద ముగిసింది. టీవీఎస్ మోటార్ కంపెనీ షేర్లు 3.43శాతం పతనమై రూ.2,679 వద్ద ముగిసింది. బజాజ్ ఆటో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేశ్ బుధవారం మాట్లాడుతూ అక్టోబర్‌-నవంబర్ పండుగ సీజన్‌లో మోటార్ సైకిల్ విక్రయాలు ఒకటి నుంచి 2శాతం పెరుగుతాయని అంచనా వేస్తున్నామన్నారు. అయితే, ద్విచక్ర వాహన రంగం 5శాతం నుంచి 6శాతం అమ్మకాలు పెరుగుతాయని అంచనా వేయగా.. తక్కువగా పెరుగుతాయని ప్రకటించారు. ఈ క్రమంలో ఊహించినదాని కంటే తక్కువ అమ్మకాలు జరిగే జరుగుతున్నాయన్న అంచనాలు పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ని నిరాశకు గురి చేశాయి. కేవలం బజాజ్ ఆటో షేర్లు మాత్రమే కాకుండా హీరో మోటోకార్ప్, టీవీఎస్ మోటార్ తదితర కంపెనీల షేర్లు సైతం 5శాతం వరకు పడిపోయాయి. బజాజ్ ఆటోలో పెట్టుబడులపై ఇన్వెస్టర్లు అచితూచి వ్యవహరించగా.. మొత్తం మార్కెట్ సెంటిమెంట్‌ని ప్రభావితం చేసింది. సాధారణంగా భారతీయులు పండుగ సీజన్‌లో ద్విచక్ర వాహనాలు, కార్లను పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తుంటారు.

అయితే, ఇటీవల పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ముఖ్యంగా కూరగాయలు, పప్పుల ధరల పెరుగుదల నేపథ్యంలో జేబులపై భారీ ప్రభావం చూపుతున్నది. ఈ క్రమంలో కొనుగోలుదారులకు కొత్త వాహనాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదని రిటైలర్లు ఇటీవల తమ నివేదికలో వెల్లడించారు. ఇక త్రైమాసిక ఫలితాల్లో బజాజ్ ఆటో ఇచ్చిన లాభాల వృద్ధి, మార్జిన్ సమాచారం మార్కెట్ అంచనాలకు అనుగుణంగా ఉన్నప్పటికీ.. కంపెనీ షేరు ఇప్పటికే హై వాల్యుయేషన్‌తో ట్రేడవుతుండడంతో మరింత వృద్ధికి అవకాశం లేకుండాపోయిందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని.. ఈ క్రమంలో షేర్లు అమ్ముడవుతున్నాయన్నారు. ఇది కేవలం బజాజ్ ఆటోకే సవాల్ కాదని.. రాబోయే కాలంలో పరిశ్రమపై ప్రభావం చూపుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.




# టాటా సన్స్ బోర్డులోకి నోయెల్ టాటా!



**ముంబై, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** రతన్ టాటా మరణించి వారం కూడా పూర్తి కాకమునుపై టాటా గ్రూప్ వరుసగా పెద్ద ప్రకటనలతో పాటు, భారీ విజయాలను సైతం సొంతం చేసుకుంటోంది. ఈ క్రమంలో రతన్ టాటా సోదరుడు నోయెల్ టాటా ప్రస్తుతం దలాల్ స్ట్రీట్ లో టాక్ ఆఫ్ ద టౌన్ గా మారిపోయారు. పైగా షాపూర్ జీ పల్లోంజీ గ్రూప్ సైతం ఈయన రాకతో సంతోషంగానే ఉంది. ఇదే క్రమంలో మరో పెద్ద అడుగు వేసేందుకు నోయెల్ టాటా ప్రయత్నిస్తున్నారు. దీనికి సంబంధించి అంతర్గతంగా కొన్ని మార్పులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. టాటా ట్రస్ట్‌కు కొత్తగా నియమితులైన నోయెల్ టాటా, టాటా సన్స్ బోర్డులో చేరబోతున్నారని టైమ్స్ ఆఫ్ ఇండియా తాజాగా నివేదించింది. వాస్తవానికి టాటా గ్రూప్ కంపెనీలకు హెూల్డింగ్ కంపెనీ టాటా సన్స్.. దీనిలో టాటా ట్రస్ట్ 66 శాతం వాటాను కలిగి ఉన్న సంగతి తెలిసిందే. కొత్తగా నియమితులైన తర్వాత టాటా సన్స్, టాటా ట్రస్ట్ రెండింటి బోర్డుల్లో కుటుంబం నుంచి ప్రాతినిధ్య వహిస్తున్న ఏకైక వ్యక్తిగా నోయెల్ టాటా కొనసాగుతున్నారని తెలుస్తోంది. వేణు శ్రీనివాసన్, విజయ్‌సింగ్‌తో పాటు టాటా సన్స్ బోర్డులో ట్రస్ట్‌కు నామినేట్ చేసిన ముగ్గురిలో నోయెల్ టాటా ఒకరుగా ఉంటారని నివేదిక పేర్కొంది. అయితే ఏకకాలంలో రెండింటిలో కొనసాగవచ్చా లేదా అనే అంశంపై ప్రస్తుతం ఆయన లీగల్ ఒపీనియన్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

రతన్ టాటా మరణం తర్వాత అక్టోబర్ 11న టాటా ట్రస్ట్ బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే నాన్‌-ఎగ్జిక్యూటివ్ రోల్ ఉన్నందున కొన్ని గ్రూప్ సంస్థల ఛైర్మన్‌గా నోయెల్ కొనసాగడంపై ఎటువంటి నిషేధం లేదని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో గ్రూప్‌కు ఏది ఉత్తమమో తెలుసుకోవడానికి టాటా ట్రస్ట్‌ల ఛైర్మన్‌కు కొంత సమయం పడుతుందని అంతర్గత వర్గాల నుంచి సమాచారం. అయితే రెండు పాత్రల్లో ఇకపై కొనసాగుతారా లేదా అనే విషయంపై త్వరలోనే క్లారిటీ రానుందని ప్రస్తుత పరిణామాలు చెబుతున్నాయి.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 512 | ₹ 61 |
| వరంగల్ | ₹ 512 | ₹61 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
**హైదరాబాద్**

| | |
|---|---|
| ₹75,110 (24 క్యారెట్లు) | ₹ 68,850 (22 క్యారెట్లు) |

**చెన్నై**

| | |
|---|---|
| ₹68,850 (22 క్యారెట్లు) | ₹75,110 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹97,500

# టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత

- మెటాలో భారీగా ఉద్యోగుల తొలగింపు




**న్యూఢిల్లీ, అక్టోబర్17 (జనంసాక్షి) :** టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత కొనసాగుతూనే ఉంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మాతృసంస్థ మెటా మరింతమంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. లేఆఫ్‌ల విషయాన్ని కంపెనీ ధ్రువీకరించినప్పటికీ ఎంత సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తుందనే సమాచారాన్ని మాత్రం వెల్లడించలేదు. మెటా పరిధిలో ఉన్న వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, వర్చువల్ రియాలిటీపై పనిచేస్తున్న రియాలిటీ ల్యాబ్.. ఇలా అన్ని వ్యాపారాల్లో ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోనున్నట్లు తెలుస్తోంది. రిక్రూటింగ్, లీగల్ ఆపరేషన్, డిజైన్... వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఈ ప్రభావం పడనుంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాలు, ప్రాంతీయ వ్యూహాల్లో మార్పులు చేస్తున్నామని మెటా అధికారిక ప్రతినిధి తెలిపారు. అందులోభాగంగానే ఈ తొలగింపులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అయితే మెటా నుంచి ఉద్వాసన పలికిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ అవకాశాలు అందించేందుకు కంపెనీ ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2022లో మెటా ఏకంగా 11వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. గతేడాదిలో మరో 10వేల మందిని ఇంటికి పంపింది. తాజాగా మరో రౌండ్ లేఆఫ్‌లకు సిద్ధమైంది. అయితే ఈసారి తొలగింపులు తక్కువ సంఖ్యలోనే ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మెటా నుంచి లేఆఫ్‌కు గురైనట్లు కొందరు ఉద్యోగులు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఇదిలాఉండగా.. టెక్ కంపెనీలు ఆర్థిక ఒత్తిళ్లు, సైబర్ సెక్యూరిటీపై పెట్టుబడులు, ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవడం కోసం పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నారు. ఇక ఖర్చుల్ని తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నారు. ఇప్పటికే ఇంటెల్, సిస్కో, ఐబీఐ కంపెనీలు పెద్ద ఎత్తున ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటెల్ ఏకంగా 15శాతం మంది ఉద్యోగులను తగ్గించుకుంది. ఇలా ఈ ఏడాది ఆగస్టు నాటికి 422 కంపెనీలు ఏకంగా 1,36,000 మందిని తొలగించాయి.

# జాతీయం అంతర్జాతీయం

## తమిళనాడు సుస్థిరాభివృద్ధికి ఎంజిఆర్ పునాది

- అన్నాడిఎంకె ఆవిర్భావం సందర్భంగా పవన్ ట్వీట్



**అమరావతి, అక్టోబర్17 (జనంసాక్షి) :** తమిళనాడు సుస్థిరాభివృద్ధికి ఎంజీ రామచంద్రన్(ఎంజీఆర్) గొప్ప పునాది వేశారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. అన్నాడీఎంకే పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ట్విట్టర్ వేదిక ద్వారా జనసేన తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఎంజీఆర్ పార్టీని స్థాపించి పేదలు, అన్నార్థులకు సాయం చేశారని, ఆయన పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు. ప్రజల అవసరాలను గుర్తించడంతో పాటు భావితరాల బాగు కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని వెల్లడించారు. ప్రజలకు సేవ చేయడంలో ఎంజీఆర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకున్నానని అన్నారు. ఎంజీఆర్ వారసత్వాన్ని జయలలిత విజయవంతంగా కొనసాగించారని తెలిపారు. తమిళనాడు ప్రజలకు సేవ చేయడం, ఎంజీఆర్ ఆశయాలను నెరవేర్చడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం , రాష్ట్రాన్ని అభివృద్ధి , సంక్షేమంలో ఉన్నత శిఖరాల వైపు పార్టీని నడిపించాలని కోరారు. తమిళ భాష, సంస్కృతి పట్ల నాకున్న గౌరవం, తమిళుల అలుపెరగని పోరాట పటిమంటే నాకు ఎప్పటినుంచో గౌరవమని అన్నారు.

## షేక్ హసీనా అరెస్ట్‌కు వారెంట్..

- నవంబర్ 18లోగా హాజరుపరచాలని క్రైమ్ ట్రైబ్యునల్ ఆదేశం..



**ఢాకా, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో పాటు 45 మందిపై బంగ్లాదేశ్ ఇంటర్నేషన్ క్రైమ్ ట్రైబ్యునల్ గురువారం అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. అరెస్టు వారెంట్లు జారీ అయిన వారిలో అవామీ లీగ్‌కు చెందిన పలువురు నాయకులు సైతం ఉన్నారు. విద్యార్థుల ఉద్యమం నేపథ్యంలో జరిగిన మారణహెూమం, ఇతర నేరారోపణలపై క్రైమ్ ట్రైబ్యునల్‌లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేయాలని కోరుతూ ప్రాసిక్యూషన్ దాఖలు చేసిన రెండు పిటిషన్లపై జస్టిస్ మహ్మద్ గోలం ముర్తాజా మజుందార్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని చీఫ్ ప్రాసిక్యూటర్ మహ్మద్ తాజుల్ ఇస్లాం వెల్లడించారు. నవంబర్ 18లోగా షేక్ హసీనా సహా మొత్తం 46 మందిని అరెస్ట్ చేసి హాజరుపరచాలని ధర్మాసనం అధికారులను ఆదేశించింది.

బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమం హింసాత్మకంగా సాగిన విషయం తెలిసిందే. ఉద్యమాన్ని అణిచివేసేందుకు షేక్ హసీనా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విద్యార్థి నేతలు ఆరోపించారు. హింసాత్మక ఘటనలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. నిరసనలు మరింత ఉధృతం కావడంతో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి భారత్‌కు వచ్చారు. ఆమె ప్రస్తుతం భారత్‌లోనే ఆశ్రయం పొందుతున్నారు. హసీనా రాజీనామా తర్వాత నోబెల్ గ్రహీత, ఆర్థిక వేత్త మొహమ్మద్ యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వం విద్యార్థి ఉద్యమంలో హింసకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నది.

# ముంబయి-లండన్ ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు




**ముంబై, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** విమానాలకు బాంబు బెదిరింపులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే గురువారం విస్తారా విమానానికి బెదిరింపులు రావడంతో విమానాన్ని దారి మళ్లించిన విషయం తెలిసిందే. తాజాగా ఎయిర్ ఇండియా విమానానికి సైతం బెదిరింపులు వచ్చాయి. ముంబయి నుంచి లండన్‌కు బయలుదేరి విమానానికి బెదిరింపులు రావడంతో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఫ్లైట్ మానిటరింగ్ వెబ్‌సైట్ 'ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం.. ఎయిర్ ఇండియా బోగింగ్ 777 విమానం ముంబయి నుంచి ఉదయం 7:05 గంటలకు (భారత కాలమానం ప్రకారం) టేకాఫ్ అయ్యింది. తూర్పు ఇంగ్లండ్ వైపు వెళ్తున్న సమయంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. విమానం ఏఐ 129 లండన్‌లోని హీత్రూ విమానాశ్రయంలో మధ్యాహ్నం 12:05 గంటలకు (యూకే కాలమానం ప్రకారం) దిగాల్సి ఉంది. అయితే, గంట ముందుగానే ఎమర్జెన్సీని ప్రకటించారు. విమానం హీత్రూ విమానాశ్రయంలో సేఫ్‌గా ల్యాండ్ అయ్యిందని వెబ్‌సైట్ పేర్కొంది. ఇదిలా ఉండగా.. వరుసగా నాలుగు రోజులుగా విమానాలకు బాంబు బెదిరింపులు కొనసాగుతున్నాయి. నాలుగు రోజుల్లో కనీసం 20కిపైగా విమానాలకు బెదిరింపులు రావడంతో కలకలం సృష్టిస్తున్నది. ఇంతకు ముందు ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి ముంబయికి వస్తున్న విస్తారా విమానానికి సైతం బెదిరింపులు వచ్చాయి. బోయింగ్ 787 విమానంలో 147 మంది ప్రయాణికులు ఉన్నారు. సోషల్ మీడియా బెదిరింపులు వచ్చిన తర్వాత సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినట్లు విస్తారా ప్రతినిధి తెలిపారు.

ఆ తర్వాత విమానాన్ని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారన్నారు. విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించారన్నారు. అలాగే, ఇస్తాంబుల్ నుంచి ముంబయికి వస్తున్న ఫ్లైట్ 6ఈ 18కి సెక్యూరిటీ అలర్ట్ అందిందని ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. గురువారం రెండు విస్తారా, రెండు ఇండిగో, ఐదు ఎయిర్ ఇండియా విమానాలకు బెదిరింపులు వచ్చాయి. విమానాలు ఆకాశంలో ఎగురుతున్న సమయంలో ఫలానా విమానంలో బాంబు పెట్టామంటూ ఈమెయిల్స్, సోషల్ మీడియా పోస్ట్, ఫోన్స్ కాల్స్ వస్తుండడం ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. విమానాలను ఆయా సంస్థలు దారి మళ్లించి తనిఖీలు నిర్వహించిన సమయాల్లో ఫేక్ కాల్స్‌గా తేలుతున్నాయి. అయితే, హెచ్చరికలను తేలిగ్గా కొట్టిపడేస్తే.. కొన్ని సందర్భాల్లో నిజమైతే పరిస్థితి ఏంటన్నది తలనొప్పిగా మారింది. అయితే, ఇటీవల మూడు విమానాలకు వచ్చిన బాంబు బెదిరింపుల నేపథ్యంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 17 సంవత్సరాల బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. ఓ షాప్ యజమానితో ఉన్న ఆర్థిక వివాదాల నేపథ్యంలో ఆ బాలుడు ఎక్స్‌లో అకౌంట్ క్రియేట్ చేసి బాంబు బెదిరింపుల జారీ చేస్తున్నట్లుగా ముంబయి పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. బుధవారం ఏడు విమానాలు, మంగళవారం తొమ్మిది విమానాలు, సోమవారం మూడు విమానాలకు, గురువారం మరికొన్ని బెదిరింపులు వచ్చాయి. ఇక విమానాలకు బాంబు బెదిరింపులు రావడాన్ని కేంద్రం నిశితంగా పరిశీలిస్తుందని పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయి

- గాలికి కొట్టుకు పోయిన బాబు సూపర్ సిక్స్‌లు
- కేబినేట్‌లో ఒక్కటైనా ఎందుకు చర్చించలేదు
- ఉద్యోగాల కల్పనపై మోడీతో శ్వేతపత్రం విడుదల చేయండి
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ షర్మిల



**విజయవాడ, అక్టోబర్17 (జనంసాక్షి) :** ఎన్నికల ముందు పథకాల పేరుతో మభ్యపెట్టి.. అధికారం చేపట్టాక ఆ హామీలను అమలు చేయడం లేదనికూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. గురువారం విజయవాడలో మీడియాతో మాట్లాడిన వైఎస్ షర్మిల.. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'నిన్నటి క్యాబినెట్ మీటింగ్‌లో సూపర్ సిక్స్‌లో ఒక్క సిక్స్ గురించి అయినా చర్చిస్తారు. ఒక్కటైనా అమలు చేస్తారని అనుకున్నాం. మహిళలకు శుభవార్త చెప్తారని అనుకున్నాం. ఉచిత సిలిండర్లు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఈ రెండూ లో బడ్జెట్ స్కీమ్‌లు. వీటిని అమలు చేస్తారని భావించాం. కానీ, ఎక్కడా వాటిని ప్రస్తావించలేదు. బాబు సూపర్ సిక్స్‌లు గాలికి కొట్టుకు పోయాయి. కొత్తగా సిక్స్ పాలసీలు వచ్చాయి. కొత్త పరిశ్రమలు వస్తే మంచిదే. పెట్టుబడులు రావాలి. ఉద్యోగాలు రావాలి. రూ. 30 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువస్తామన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. జాబ్ ఫస్ట్ అనేది తమ నినాదం అని సీఎం చంద్రబాబు చెప్పారని షర్మిల గుర్తు చేశారు. 'మాటలన్నీ బాగానే చెప్పారు. కానీ, ఇక్కడే బిలియన్ డాలర్ల ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇవన్నీ అమలు చేసే చిత్తశుద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉందా? 2014లో పెద్ద పెద్ద పథకాలు అన్నారు. అమరావతిని సింగపూర్ అన్నారు. 3ఆ గ్రాఫిక్స్ చూపించారు. అప్పుడు చెప్పిన వాటికి, ఇప్పుడు చెప్పిన వాటికి తేడా లేదు. పాత సినిమాకి కొత్త టైటిల్ పెట్టారు. చంద్రబాబు చెప్తుంటే ఈ కథ ఎక్కడో విన్నట్లుంది అనిపించింది. పాత గిఫ్ట్ కొత్త బాక్స్‌లో ఇస్తున్నారు. ఇవి అమలు అవుతాయా లేదా అనే అనుమానాలు ఉన్నాయని సందేహం వ్యక్తం చేశారు. 'సూపర్ సిక్స్ పాలసీలు సరే.. సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడికి పోయాయి. 20 లక్షల ఉద్యోగాలు అని అన్నారు. అంటే నిరుద్యోగ భృతి ఉన్నట్లా ? లేనట్లా ? నిరుద్యోగ భృతి మీద 2014 లోనే మీరు రూ. 2 వేలు ఇస్తాం అన్నారు. ఇప్పుడు రూ. 3 వేలు అంటున్నారు. ఇంత వరకు భృతిపై జాడ లేదు. జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఛీదరించుకున్నారు. లిక్కర్ విషయంలో జగన్‌కి, చంద్రబాబుకు పెద్దగా తేడా ఏమీ లేదు. జగన్ హయంలో లిక్కర్ మాఫియా, తాడేపల్లి ప్యాలెస్‌కి లింక్ ఉంది. చంద్రబాబు హయాంలో నియోజకవర్గంలోని తమ్ముళ్ల చేతుల్లోకి మాఫియా ఉంది. ఇద్దరూ దొందూ దొందే. లిక్కర్ విషయంలో మొత్తం మాఫియా రాజ్యమే.' అంటూ వైఎస్ షర్మిల తనదైన శైలిలో హాట్ కామెంట్స్ చేశారు.

# చెన్నయ్‌కి భారీ వర్ష సూచన

- ఇల్లను వదిలి హోటళ్లు చూసుకుంటున్న జనం



**చెన్నై, అక్టోబర్17 (జనంసాక్షి) :** చెన్నై నగరవ్యాప్తంగా అత్యంత భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజల్లో భయం పెరిగింది. ప్రత్యేకించి ఐటీ నిపుణులు, ధనవంతుల్లో చాలామంది విలాసవంతమైన హోటళ్లలో గదులు బుక్ చేసుకుని కుటుంబాలతో కలిసి దిగిపోతున్నారు. గతేడాది డిసెంబరులో ఒక్కసారిగా భారీ వర్షాలు కురవడంతో ఇళ్లలోకి వరద నీరు చేరి, కార్లు కొట్టుకుపోయిన నేపథ్యంలో ఈసారి అలాంటి పరిస్థితులు తలెత్తకుండా వారు హోటళ్లలో దిగుతున్నారు. కార్ల పార్కింగ్‌కు ప్రత్యేక వసతి, తాగునీరు, విద్యుత్ సరఫరాతోపాటు వైఫై ఉండేలా చూడాలన్న షరతులతో గదుల్లో దిగినట్లు సమాచారం. గురువారం భారీ నుంచి అతిభారీ వర్షసూచన చేశారు. బుధవారం రెడ్ ఎలర్ట్ ఇచ్చినా, సాయంత్రం వరకు తేలికపాటి జల్లులే పడటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. భారీ వర్షాలకు బెంగళూరు నగరంలో జనజీవనం స్తంభించింది. చిక్కబళ్లాపుర, కోలారు, రామనగర, మైసూరు, చామరాజనగర, ఉడుపి, మంగళూరు, ఉత్తర కర్ణాటక, చిత్రదుర్గ తదితర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఐటీ, బీటీ కేంద్రాలకు నిలయమైన బెంగళూరులోని మాన్యత టెక్‌పార్కు ఆవరణలో నూతన నిర్మాణాల కోసం తీసిన పునాదుల్లో మట్టి పెళ్లలు విరిగిపడ్డాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షం నీరు ప్రవేశించింది. బెంగళూరు ఇందిరానగర్ సమీప మెట్రో మార్గంపై ఓ చెట్టు కూలడంతో కాసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
18.10.2024

## సంక్షిప్తంగా..



### వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నిజాంసాగర్ అక్టోబర్ 17 (జనంసాక్షి) మండలం లోని మల్లూరు గ్రామంలో వ్యవసాయ సహకార సంఘం లో వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఛైర్పర్సన్ ఒంటరి కల్యాణి విఠల్ రెడ్డి, నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, తాసిల్దార్ బిక్షపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారుల కు ధాన్యం విక్రయించవద్దని సూచించారు. ఏవో అమర ప్రసాద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒంటరి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది హనుమాన్లు,పెద్ది అంజయ్య, బుడిమే శ్రీనివాస్, గొల్ల హనుమాన్లు, పురటి విట్టల్, బింగి శేఖర్, భాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి, సీఈవో సాయిలు, సొసైటీ సిబ్బంది, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

**ఉత్తర తెలంగాణ రాష్ట్ర పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి**




ఆర్మూర్, అక్టోబర్ 17 (జనంసాక్షి): హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దూషించిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పకుంటే ఇంటిని ముట్టడిస్తామని ఉత్తర తెలంగాణ రాష్ట్ర పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి అన్నారు. ఆర్మూర్ ప్రెస్క్లబ్ భవనంలో ఆమె మాట్లాడుతూ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హిందువులను అవమానకర రీతిలో దూషించి అసభ్యకరంగా మాట్లాడారన్నారు. హిందువుగా పుట్టిన రాకేష్ రెడ్డి హిందువులనే దూషించడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ఎమ్మెల్యే తన మాటలను ఉపసంహరించు కోవాలని లేదా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఒకవేళ క్షమాపణలు చెప్పకుంటే మహిళలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించి ఆందోళన చేసామని ఆమె హెచ్చరించారు. హిందువుగా పుట్టి హిందువులను దూషించి అవమానిస్తే సహించేది లేదన్నారు. నాయకులు రూప, భాగ్య, వజ్రమ్మ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేపై బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు



ఆర్మూర్(జనంసాక్షి):బిఆర్ఎస్ ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్ ఆధ్వర్యంలో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్మూర్ ఎమ్మెల్యేగా ఎన్నికైనటువంటి పైడి రాకేష్ రెడ్డి తన బాధ్యతను మరిచిపోయి సికింద్రాబాద్ లో ముత్యాలమ్మ ఆలయంలో జరిగిన విషయంపై హిందువులను హేళన చేసిన వ్యక్తి పైన చట్టరీత్య చర్య తీసుకోవాలని ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు సమాజంలోని సామాన్యులు రెచ్చిపోయి ఇబ్బందులు జరుగుతాయని మాట్లాడారు.వెంటనే ఎమ్మెల్యే పైన కేసు నమోదుచర్యలు తీసుకోవాలన్నారు.యువజన విభాగం అధ్యక్షులు గుంజల పృథ్వీరాజ్,యువజన విభాగం మండల అధ్యక్షులు అగ్గు క్రాంతి,మీర శ్రావణ్ ,భారత్, వింటూ,వంశి తదితరులు పాల్గొన్నారు.

### లక్షలు వెచ్చించారు.. లక్షణంగా వదిలేశారు

**నిర్లక్ష్యపు నీడలో డెడ్ బాడీ ఫ్రీజర్స్.. ఫైట్ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు దినేష్..**

గోదావరిఖని, జనంసాక్షి: నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లకు సంబంధించి ఎవరైనా మరణిస్తే వారికి ఉచితంగా ఫ్రీజర్లు అందజేయాలనే ఉద్దేశంతో గతంలో ఫ్రీజర్స్,వైకుంఠ రథాలు అందుబాటులో ఉంచాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని డిహెచ్పిఎస్ నాయకులు మద్దెల దినేష్, ఏర్రల రాజయ్య తెలిపారు. దీంతో స్పందించిన నాటి ఐఏఎస్ అధికారి వాహనాలతో పాటు 3 ఫ్రీజర్స్ కూడా తెప్పించడం జరిగిందన్నారు.కాకపోతే అవి దాదాపు మూడు నాలుగు ఏళ్ల నుండి అమలుకు నోచుకోక శిదిలవస్థకు చేరుకున్న పట్టించుకునే నాథుడు లేకుండా పోయిందని సామాన్య ప్రజలు ఎవరైనా మృతి చెందితే బైటి నుండి ఫ్రీజర్స్ కిరాయి తెచ్చుకోవాలంటే ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వాటిని మారుమత్తులు చేయాలని డిమాండ్ చేశారు.



## ప్రైవేట్ వైద్యంపై ఐఎంఏ పెత్తనం

**వారు నిర్ణయించిన ధరలు వసూలు చేయాల్సిందే.. మందులు సైతం వారు చెప్పినవే!**



- పేదలకు తక్కువ ధరకు వైద్యం చేస్తే.. వైద్యులపై చివాట్లు
- మాట వినకుంటే అధికారులతో దాడులు చేయిస్తున్న వైనం
- ఎదిరించి ఆస్పత్రులు నడిపించుకోలేని స్థితిలో పలువురు డాక్టర్లు

కామారెడ్డిబ్యూరో (జనంసాక్షి): వైద్యుడిని ప్రత్యక్ష దైవంగా భావించే సంప్రదాయం మనదేశంలో ఉంది.ఒక వ్యక్తి ప్రాణాప్రాయ స్థితిలో ఉన్నాడం టే వైద్యుడు ఎంతో కృషిచేసి ఆ వ్యక్తిని రక్షించే ప్రయత్నం చేస్తాడు.అంతటి మహోన్నతమైన కృషిచేసి ఆవ్యక్తిని రక్షించే ప్రయత్నం చేస్తాడు.అంతటి మహోన్నతమైన వైద్య వృత్తికి పలువురు సేవ చేస్తుంటే మరికొందరు కళంకం తీసుకొస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో ఐఎంఏ (ఇండియన్ మెడికల్ కౌన్సిల్) చెప్పిన ధరలే ఆసుపత్రులు వసూలు చేయాల్సి ఉంటుంది. పేదలన గుర్తించి ఎవరైనా వైద్యులు ముందుకు వచ్చి ఉచిత వైద్య సేవలు అందిస్తే ఐఎంఏ రంగంలోకి దిగి చివాట్లు పెడుతున్నట్లు సమాచారం.దీంతో సేవాభావంతో వైద్య వృత్తిలోకి వచ్చినా..ఐఎంఏ వల్ల సేవా చేసుకోలేకపోతున్నట్లు పలువురు వైద్యులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందులు సైతం వారు చెప్పిందే రాయల్సి వస్తుండటంతో పేదలకు వేలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది.కామారెడ్డి జిల్లాలో ప్రవేట్ వైద్యం.. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అసోసియేషన్ కనుసన్నల్లో నడుస్తుందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.అసోసియేషన్ తీరుతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు ప్రవేట్ వైద్యులు సైతం వాపోతున్నట్లు సమాచారం.అసోసియేషన్ (ఐఎంఏ)ను ఎదిరించి కామారెడ్డి జిల్లాలో ఆసుపత్రిని నడిపించుకోలేదని పరిస్థితిలో పలువురు వైద్యులు ఉన్నట్లు సమాచారం.

వారు చేయరు...? చేసేవారిని చేయనివ్వరు: కొందరు డాక్టర్లు ధనర్ధానే ధ్యేయంగా పెట్టుకొని వారి ఆసుపత్రిలకు వచ్చిన రోగుల నుండి ఇష్టం వచ్చినట్లుగా డబ్బులను దండుకుంటున్నారు.ఆ వైద్యుల్లో మానవత్వం ఉన్న కొందరు వైద్యులు తక్కువ ఫీజుతో ఎక్కువ సేవ చేసి తమ ఆసుపత్రికి వచ్చిన రోజులకు ఎంతో కొంత మేలు చేస్తామంటే ఐఎంఏ నాయకులు వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం.ఒకానొక సమయంలో వారి ఆసుపతుల్ర పైకి అధికారులను పంపించి మూసి వేసే ప్రయత్నం వరకు వెళ్లారని సమాచారం.దీంతో చేసేది లేక మానవత్వం ఉన్న వైద్యులు పేద ప్రజలకు సేవ చేయలేకపోతున్నామని మానసిక వేదనకు గురి అవుతున్నారు.ఇప్పటికైనా డిఎంహెచ్ఓ అధికారులు ప్రతి ఆసుపత్రిపై నిఘా ఉంచి ఏ ఆసుపత్రిలో మందులు చీటీలు ఎలా రాస్తున్నా రని పరిశీలించి కంపెనీల పేరు రాసే డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కొరుతున్నా రు.

**పార్ములాకు బదులు కంపెనీ పేరుతో మందులు:**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అదుపులో పెట్టుకున్న పార్మసిస్టులు తమ ఇష్టం వచ్చిన మందులను విక్రయిస్తూ డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారు.దీన్ని ఆసరా చేసుకున్న డాక్టర్లు సైతం ఫార్ములా పేరు రాయకుండా కంపెనీ పేరు రాస్తూ బారీ దోపిడికి జిల్లాలో తెరలేదు.బయట మార్కెట్లో 100 రూపాయలకు దొరికే ఫార్ములా ఉన్న మందులు కంపెనీ పేరుతో 500 నుంచి 1000 రూపాయల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం.ఆ రెండు ఆసుపత్రిలే కానీ ఒక ఆసుపత్రిలో రాసిన మందులు మరో ఆసుపత్రిలో దొరకవు దీంతో విధిలేని పరిస్థితిలో రోగుల సైతం ఆ మందులనే కొనుగోలు చేయవలసి వస్తుంది.తద్వారా రోగి తనకు జబ్బు నయమయ్యే వరకు సుమారుగా 4 వేల నుంచి 5 వేల వరకు నష్టపోవాల్సి వస్తుంది.దీంతో ఫార్మ కంపెనీల్లో రూపాయి పెట్టుబడికి వంద రూపాయల లాభం చేకూరేలా మూకుమ్మడి దోపిడికి పాల్పడుతన్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**తనిఖీలు చేయని డిఎంహెచ్వో:**

జిల్లాలో ప్రతి ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి తనిఖీ చేయవలసి ఉంటుంది. కానీ జిల్లాలో ఎక్కడా తనిఖీలు చేసిన దాఖలాలు లేవు.తప్పనిసరి పరిస్థితిలో తనిఖీ చేసినా లోలోపలనే చేస్తూ ఏం తనిఖీ చేస్తున్నారో ఎవరికి తెలియని పరిస్థితి నెలకొంది.ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యులు మందుల చీటిలో రాసిన మందుల పేర్లు ఆసుపత్రిలో ఆవరణలో ఉన్న మెడికల్ వారికి తప్ప మరొకరికి తెలియకుండా పోతుంది. తద్వారా రోగులు వారికి కావాలసిన మందులు బయట తక్కువ ధరకు లభించే అవకాశం ఉన్నా అక్కడ కొనుగోలు చేయలేకపోతున్నారు.

**ఐఎంఏ కనుసన్నల్లోనే డిఎంహెచ్వో..**

ప్రవేట్ ఆసుపత్రులను డిఎంహెచ్వో కార్యాలయం నుండి తనిఖీలు చేయకపోవడానికి ఐఎంఏ నేనా కారణమా అని అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి.ఐఎంఏ కనుసన్నల్లోనే డిఎంహెచ్వో కార్యాలయం నడుస్తుందని జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు.కామారెడ్డిలో కొన్ని రాయతీలను ఇస్తూ ఆసుపత్రిలను నెలకొల్పుతున్నారు.వైద్యుల లక్ష్యం పేద ప్రజలకు సేవ చేయాలని ఉన్న ఐఎంఏ నాయకులు వారిని బెదిరిస్తూ డిస్కౌంట్ ఫ్రీ గా వైద్యం ఎలా చేస్తారు అని నిలదిస్తున్నట్లు సమాచారం.పేద ప్రజలకు ఎంతో కొంత సేవ చేయాలని ఉన్న వైద్యులు వీరి ఒత్తిడి తట్టుకోలేక ప్రజల నుండి అధిక వసూలు చేస్తున్నారు.

## కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దు
- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం గాంధారి మండలం సీతాయిపల్లి గ్రామంలో పాక్స్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, వర్షాలు కురుస్తున్నాయి ధాన్యం తడిసి పోకుండా టార్పాలిన్ సిద్ధంగా ఉంచుకోవాలని, ధాన్యం తూకం వేయడానికి వేయింగ్ మిషన్, గాని సంచులు, తదితర ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, పౌరస రఫరాల అధికారులు, జిల్లా సహకార అధికారి, గ్రామస్తులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

### మహర్షి వాల్మీకి గొప్ప కవి తత్వవేత్త

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ నివాళి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):మహర్షి వాల్మీకి గొప్ప కవి అని, తత్వవేత్త గా పేరుగడించారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మహర్షి వాల్మీకి జయంతినీ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ గా ప్రకటించినందున గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి జయంతి ఆశ్వీయుజ పౌర్ణమి రోజున నిర్వహించుకోవడం జరుగుతున్నదని, తెలిపారు. మహర్షి వాల్మీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఒక కవి గా, తత్వవేత్తగా పెరుగడించారని, మహర్షి వాల్మీకిని ఆదికవిగా అభివర్ణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, కుల సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.



## ఆర్టీసీకి భారీగా దసరా ఆదాయం

**రీజియన్ పరిధిలో రూ. 31.50 కోట్లు**



కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 17 (జనంసాక్షి) :ప్రభుత్వం దసరా సందర్భంగా ఆర్టీసీలో ప్రత్యేక బస్సులను నడిపించగా మంచి ఆదాయం సమకూరింది. ఇందులో భాగంగా కరీంనగర్ ఆర్టీసీ రీజియన్ పరిధిలో 11 డిపోల పరిధిలో అక్టోబర్ 01నుంచి 16వ తేదీ వరకు ప్రత్యేక బస్సులను నడిపారు. దీంతో కరీంనగర్ ఆర్టీసీ రీజియన్ పరిధిలో రూ.31.50 కోట్ల ఆదాయం సమకూరినట్లు కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరిఖని డిపో పరిధిలో రూ. 52 లక్షలకు పైగా, హుస్నాబాద్ డిపో పరిధిలో రూ. 14 లక్షలు, హుజురాబాద్ రూ.21 లక్షలు, జగిత్యాల రూ. 42 లక్షలు, కరీంనగర్ 1 రూ. 33 లక్షలు, కరీంనగర్ 2 రూ. 42 లక్షలు, కోరుట్ల రూ. 22 లక్షలు, మంథని రూ. 18 లక్షలు, మెట్ పల్లి రూ. 21 లక్షలు, సిరిసిల్ల రూ. 22 లక్షలు, వేములవాడ రూ. 23 లక్షలకు పైగా ఆదాయం సమకూరినట్లు ఆమె పేర్కొన్నారు. సహకరించిన సిబ్బందికి, ప్రయాణికులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**ఆసుపత్రులలో అవసరమైన పరికరాల ప్రతిపాదనలు రూపొందించాలి :జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,అక్టోబర్ 17(జనంసాక్షి) : రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రులలో అవసరమైన పరికరాలకు ప్రతిపాదనలు రూపొందించాలని, వాటిని మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,సబ్ సెంటర్లు, రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన పరికరాలు కల్పించాల్సిన సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లాలో ఉన్న పి.హెచ్.సిలు, సబ్ సెంటర్ల పరిధిలో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన పరికరాలు, సామాగ్రి, మౌలిక వసతుల ప్రతిపా దనలు తయారు చేసి నివేదికను సమర్పించాలని, అవసరమైన నిధులను కేటాయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారికి సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ రీయంబర్స్మెంట్ చెల్లించాలి

**ఆర్థిక భారంతో విద్యార్థులకు విద్యను అందించలేకపోతున్నాం**

**రాష్ట్ర ఉపాధ్యక్షులు-జిల్లా కోఆర్డినేటర్అలెంకి శ్రీనివాస్**



పెద్దపల్లి,అక్టోబర్ 17(జనంసాక్షి) : ఆర్థిక భారంతో విద్యార్థులకు విద్యను అందించలేక పోతున్నామని ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యం ఆవేదన వ్యక్తం చేస్తూ గురువారం నల్ల బ్యాడ్జీలతో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు.ప్రైవేట్ కళాశాలల బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విధి లేని పరిస్థితుల్లో విద్యాసంస్థలను నిరవధిక బంద్ పాటిస్తున్నట్లు తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ పేర్కొంది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డిగ్రీ అండ్ పీజీ కళాశాల యాజమాన్యాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించడం లేదని దీంతో విద్యాసంస్థలను నడపడం భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దసరా పండుగకు ముందు విడతల వారీగానైన నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నా ఇప్పటి వరకు స్పందించలేదు, దసరా పండుగకు ముందు విడతల వారీగానైన నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నా ఇప్పటి వరకు స్పందించలేదు,గత మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ తో పాటు విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ రావడం లేదన్నారు. నిరుద్యోగులు ఉపాధి కోసం విద్యాసంస్థలను స్థాపిస్తే ప్రభుత్వాలు బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నయని వారు ఆరోపించారు. ఆర్థికంగా ఇబ్బందులతో కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఉన్నాయని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని లేని పక్షంలో రాష్ట్ర స్థాయిలో ఆందోళనలు ఉధృతం చేస్తామని అలెంకి శ్రీనివాస్ ( రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా కో ఆర్డినేటర్) తెలిపారు.

## ఉజ్వల సింగరేణిలో ఉద్యోగుల పాత్ర ఆమోఘం



గోదావరిఖని, జనం సాక్షి: ఆర్జీ.1 జియం ఆఫీస్ ఆవరణలో అన్ని డిపార్ట్ మెంట్స్ల అద్వర్యంలో ఉజ్వల సింగరేణి-ఉద్యోగుల పాత్ర బడకాన సహ పంక్తి బోజనాల కార్యక్రమం నిర్వహించడము జరిగినది. ఇట్టి కార్యక్రమమునకు 29 డివిజన్ కార్పోరేటర్ మహంకాళి స్వామి, ఆర్జీ.1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ముఖ్య అతిథితులుగా హాజరయి బోజనాల కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు నిరంతరం భూగర్భ బొగ్గు గనుల్లో పని చేస్తూ ఎంతో ఓర్పుతో నిరంతరం శ్రమకు గురి అవుతూ బొగ్గును వెలికి తీస్తూ వారి కన్నులలో వెలుగును చూసుటకు రేవంత్ రెడ్డి తెలంగాణా రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు, డిప్యూటి సియం శ్రీ మల్లు బట్టి విక్రమార్క ఆదేశాలతో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు అన్ని గనులు డిపార్ట్ మెంట్స్ మీదా బడకాన - సహపంక్తి బోజనాలు నిర్వహిం చడము చాల అభినందనీయం అని కొనియాడారు. జియం, మహంకాళి స్వామి తదితరులు బోజనాలు వడ్డించడము జరిగినది. ఆలాగే జియం కార్యాలయం ఉద్యోగులు కంట్రాక్టు ఉద్యోగులతో కలిసి బోజనాలు చేయడం జరిగినది. జియం సేఫ్టీ ఆర్జీ రీజియన్ గుప్త, ఇంచార్జ్ యస్.ఒ.టు.జియం ఆంజనేయ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, పి.వో చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు అధికారులు కుమార స్వామి, జితేందర్ సింగ్, హన్మంత రావు, కర్ణ, ధనలక్ష్మి బాయి, వీరారెడ్డి, ఫిట్ సెక్రటరి రాజు పాల్గొన్నారు.

### 'బిష్ణోయ్ గ్యాంగ్'పై చర్యలు తీసుకోవడంలో కెనడా విఫలం

భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్ధీర్ జైశ్వాల్ ఈ విధంగా స్పందించారు."లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులను అరెస్టు చేయాలని కెనడాకు కొన్నేళ్ల క్రితం, ఇటీవల అనేకసార్లు విజ్ఞప్తి చేశాం. భారత్ ఆందోళనలను వారు పట్టించుకోలేదు. ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీని వెనక రాజకీయ ఉద్దేశం ఉంది. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఆగడాల గురించి వివరించాం. వారిని అరెస్టు చేసి భారత్కు అప్పగించాలని కోరాం. కానీ, కెనడా నుంచి మాత్రం ఎటువంటి స్పందన లేదు. నేరస్థుల అప్పగింత కేసులకు సంబంధించి ఇప్పటివరకు 26 విజ్ఞప్తులు పెండింగులోనే ఉన్నాయి" అని రణ్ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు.ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్యలో భారత్ ఏజెంట్ల హస్తం ఉందని చేసిన ఆరోపణలకు సంబంధించి గతేడాది నుంచి కెనడా ఎటువంటి ఆధారాలు ఇవ్వలేదని, ఎంక్వైరీ కమిషన్ ముందు ఇదే విషయాన్ని ట్రూడో అంగీకరించారని భారత్ గుర్తుచేసింది. ఆ తర్వాత కూడా మళ్లీ భారత్పై ఆరోపణలు చేయడం శోచనీయమని పేర్కొంది. భారత దౌత్యవేత్తలపై చేసిన ఆరోపణలను మరోసారి ఖండిస్తున్నామని, భారత వ్యతిరేక చర్యలను కెనడా ప్రోత్సహిస్తోందని స్పష్టం చేసింది. అయితే, ఇరు దేశాల మధ్య దౌత్యపరంగా సంక్షోభం ఏర్పడినప్పటికీ ఆర్థిక సంబంధాలు మాత్రం బలంగా ఉన్నాయని తెలిపింది.

## నమ్మించి మోసం చేశారు

**డబుల్ ఇళ్లకేటాయింపులో అన్యాయంపై దళితుల ఆగ్రహం.. న్యాయం చేయాలని డిమాండ్..రాస్తారోకో**



రాజన్న సిరిసిల్ల బ్యూరో(జనంసాక్షి). సిరిసిల్ల బైపాస్ సమీపంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు వ్యవహారం ఆందోళనలకు దారి తీస్తోంది. దళితులకు ఇస్తామన్న డబల్ బెడ్ రూములు బీసీలకు ఇచ్చారన్న సమాచారంతో దళితులు గురువారం డబుల్ బెడ్ రూమ్ లా వద్దకు చేరుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ఆందోళన వ్యక్తం చేస్తూ నర్సింగ్ కళాశాల సమీపంలో రెండవ బైపాస్ పై రాస్తారోకో నిర్వహించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గతంలో సిరిసిల్ల పట్టణంలోని ఇండ్లు లేని పేదలను గుర్తించి లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి మండపల్లి కేసీఆర్ నగర్, పెద్దూరు, రగుడు సమీపంలోని నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారు. బైపాస్ సమీపంలోని నర్సింగ్ కాలేజీ వద్ద నిర్మించిన 202 ఇండ్లు లబ్ధిదారులకు పంపిణీ చేయలేదు. ఎన్నికల ముందు హడావుడిగా కొంతమంది లబ్ధిదారులకు ఇల్లు కేటాయిస్తున్నట్లు ప్రచారం చేసిన అలాట్మెంట్ ఇవ్వలేదు.ఇదిలా ఉంటే గతంలో ప్రస్తుతం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిన ప్రాంతం దళితులకు సంబంధించింది. ఇక్కడ గతంలోని ఇందిరమ్మ కాలనీ ఉండేది. రవాణా సౌకర్యాలు మౌలిక సౌకర్యాలు లేకపోవడం నివాసయోగ్యం కాకపోవడంతో అక్కడ ఉండే పరిస్థితి లేకపోవడంతో కాలనీ నిర్మానుషంగా మారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులతో మాట్లాడి నర్సింగ్ కాలేజీ అంబేద్కర్ భవన్ తో పాటు దళితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలపడంతో అప్పట్లో దళితులు సానుకూలత వ్యక్తం చేశారు. అలా అక్కడ 202 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం అయ్యాయి.నిర్మాణం పూర్తయి ఏళ్లు గడుస్తున్నా అప్పటి ప్రభుత్వం పంపిణీ చేయకుండా పెండింగ్లో పెడుతూ వచ్చింది. తమకే కేటాయిస్తుందన్న నమ్మకంతో దళితులు ఉన్నారు. ఈ విషయంలో గత ఎన్నికల ముందు సుమారు 100 ప్లాట్లను మినహాయించి మిగిలిన పాట్లను లబ్ధిదారులకు ఇస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఏడది పైగా గడుస్తున్న ప్లాట్లు అలాట్మెంట్ చేయకపోవడంతో ఆగ్రహించిన పేదలు ఏకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించేందుకు సిద్ధం కావడం విషయం తెలుసుకున్న దళితులు అడ్డుకోవడం కోసం డబల్ బెడ్ రూమ్ ల వద్దకు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ విషయంలో ఆగ్రహించిన దళితులు నర్సింగ్ కాలేజీ సమీపంలో బైపాస్ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.



**నమ్మించి గొంతు కోశారు... కత్తెర దేవదాస్, అంబేద్కర్ సంఘం నాయకులు.**

భూములను ఆక్రమించడమే పనిగా పెట్టుకున్న కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా దళితుల భూములను లాక్కోవడమే పనిగా పెట్టుకున్నారు. గతంలో ఇందిరమ్మ ప్రభుత్వం దళితులకు భూమి కొనుగోలు చేసి ఇచ్చింది. దళితుల దగ్గర డబ్బులు లేకపోవడంతో శ్రమదానంతో కొంత మేరకు నిర్మాణం చేయగా అప్పట్లో ప్రభు త్వం హడ్కో ద్వారా ఇళ్ల నిర్మాణం చేసింది. మౌలిక వసతులు లేకపోవడంతో అక్కడ నివసించే పరిస్థితి లేకుండా పోయింది. గతంలో కేటీఆర్ నర్సింగ్ కాలేజీ నిర్మాణంతోపాటు అంబేద్కర్ భవన్, దళితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తామని చెప్పారు.కొంతమంది కావాలనే చిట్టీలు రాసిచ్చి డబుల్ బెడ్ రూములు కేటాయింపు చేశామని ప్రచారం చేయడంతో ఇలాంటి పరిస్థితి వచ్చింది. ఈ విషయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాం పూర్తి స్థాయిలో విచారణ జరిపి దళితులకు ఇండ్లు కేటాయింపు చేయాలని కోరుతున్నాం.



## టీమిండియా విఫలమైంది

### జట్టు నిర్ణయాలపై కుంబ్లే అసంతృప్తి

న్యూజిలాండ్ మొదలైన తొలి టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా ఘోరంగా విఫలమై కేవలం 46 పరుగులకే కుప్పకూలడంపై మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే అసంతృప్తి వ్యక్తం చేశాడు. జట్టులో ఒకే రకమైన ఆటతీరు లోపించిందన్నాడు. భారత్ పూర్తిగా ఎదురు దాడి చేద్దామని ప్రయత్నించిందని అభిప్రాయపడ్డాడు. "విరాట్ కోహ్లి నాలుగో స్థానంలోనే బరిలోకి దిగాలి. ఆ స్థానంలో అతడే మీ టాప్ బ్యాటర్. ఇక 3వ స్థానం కోసం చతేశ్వర్ పుజారా వంటి ఆటగాడు అవసరం. కొన్నేళ్లపాటు నెంబర్-3గా అతడు జట్టుకు సేవలు అందించాడు. నేడు పుజారా జట్టులో ఉంటే. అలా వికెట్ పోగొట్టుకొనేవాడు కాదు. బంతి మీదకు వచ్చే వరకు ఆగి ఓపిగ్గా ఆడేవాడు. జట్టులో అలాంటి ఆటగాడు లోపించాడు. ఈ అంశంలో భారత్ కచ్చితంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంది" అని కుంబ్లే పేర్కొన్నాడు.. 2023 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ తర్వాత జట్టుకు దూరమయ్యాడు. గిల్ అతడి స్థానంలో టీమ్ ఇండియాలోకి వచ్చాడు. టీమ్ కుప్పకూలిపోయే పరిస్థితుల్లో ఉన్నప్పుడు పుజారా కాపాడిన సందర్భాలు కోకొల్లలు. తన బలమైన డిఫెన్స్‌తో జట్టుకు అండగా నిలిచాడు. తాజాగా న్యూజిలాండ్ మ్యాచ్‌కు గిల్ దూరం కావడంతో కోహ్లి ఓ స్థానం ముందుకు వచ్చి నెంబర్-3గా దిగాడు. ఈ స్థానంలో బరిలోకి దిగడం ఎనిమిదేళ్లలో ఇదే తొలిసారి. రోహిత్ వికెట్ పడగానే మైదానంలోకి వచ్చిన అతడు పరుగులేమీ చేయకుండానే పెవిలియను చేరుకొన్నాడు. ఈ స్థానంలో అతడు డకౌట్ కావడం ఇదే తొలిసారి. బెంగళూరులోని చిన్నస్వామి మైదానంలో భారత్‌కు న్యూజిలాండ్ బౌలర్లు చుక్కలు చూపించారు. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 31.2 ఓవర్లలోనే 46 పరుగులకే ఆలౌటైంది. ఐదుగురు బ్యాటర్లు డకౌట్ కావడం గమనార్హం. ఇద్దరు మాత్రమే రెండంకెల స్కోరు చేశారు.



# టీమిండియా చెత్త రికార్డ్

## 46 పరుగులకే ఆలౌట్

- 134 పరుగుల ఆధిక్యంలో న్యూజిలాండ్
- రెండో రోజు ముగిసిన ఆట

**బెంగళూరు:** టీమ్ ఇండియాతో జరుగుతున్న మ్యాచ్‌లో న్యూజిలాండ్ భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. తొలుత బంతితో అదరగొట్టి మొదటి ఇన్నింగ్స్‌లో భారత జట్టును 46 పరుగులకే ఆలౌట్ చేసిన కివీస్.. తర్వాత బ్యాటింగ్‌లోనూ సత్తాచాటుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర (22 బ్యాటింగ్), డారిల్ మిచెల్ (14 బ్యాటింగ్) నాటౌట్‌గా క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం న్యూజిలాండ్ 134 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఓపెనర్ డేవాన్ కాన్వే (91, 105 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సులు) దూకుడుగా ఆడి శతకం ముంగిట పెవిలియన్ చేరాడు. విల్ యంగ్ (33), టామ్ లాథమ్ (15) పరుగులు చేశారు. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, అశ్విన్ తలో వికెట్ పడగొట్టారు. కాన్వే ఆరంభం నుంచే దూకుడుగా ఆడగా.. టామ్ లాథమ్ అతడికి సహకరించాడు. లాథము కుల్‌దీప్ యాదవ్ వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో 67 పరుగుల వద్ద కివీస్ మొదటి వికెట్ కోల్పోయింది. తర్వాత విల్ యంగ్‌తో కలిసి కాన్వే ఇన్నింగ్‌ను ముందుకు నడిపించాడు. విల్ యంగ్‌ను జడేజా ఔట్ చేయడం తో 75 పరుగుల పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కాసేపటికే అశ్విన్ బౌలింగ్లో కాన్వే రివర్స్ స్విప్ షాట్ ఆడబోయి క్లీన్‌బోల్డ్ అయ్యాడు.

భారత్ 44 పరుగులకే ఆలౌట్ తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా 44 పరుగులకే కుప్పకూలింది. స్వదేశంలో టీమిండియాకిదే అత్యల్ప స్కోరు. రిషబ్ పంత్ (20), యశస్వి జైస్వాల్ (13) మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. రోహిత్ శర్మ, కోహ్లి, సర్ఫరాజ్ ఖాన్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా డకౌటయ్యారు. మ్యాట్ హెన్రీ (15/5), విలియం ఓరౌర్క్ (4/22) టీమ్ ఇండియా పతనాన్ని శాసించారు. టిమ్ సౌథీ ఒక వికెట్ తీశాడు.

**రిషభ్ పంత్‌కు గాయం :**

భారత వికెట్ కీపర్ రిషబ్ పంత్ గాయం కారణంగా మైదానం వీడాడు. కివీస్ ఇన్నింగ్స్ 37 ఓవర్‌లో జడేజా వేశాడు. ఈ ఓవర్లో చివరి బంతికి కాన్వే షాట్ ఆడేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. ఈ క్రమంలో బంతి ఆఫ్ స్టంప్ మీదుగా వెళ్లి పంత్ మోకాలికి తగిలింది. దీంతో అతడు నొప్పితో విలవిల్లాడాడు. ఫిజియోలు వచ్చి పంత్‌కు చికిత్స అందించారు. అయితే, బాధ తాళలేక అతడు మైదానాన్ని వీడాడు. అనంతరం ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ చేశాడు.

**బెంగళూరు తొలి టెస్టు రెండో రోజు వర్షం ఆగగానే ఆట మొదలైంది. కానీ ఆ క్రమంలో న్యూజిలాండ్ బౌలర్ల దాటికి టీమిండియా అతి తక్కువ పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఈ క్రమంలో టీమిండియా 10 ఓవర్లలో 12 పరుగులు మాత్రమే చేసి, 3 వికెట్లు కోల్పోయింది. గత 18 ఏళ్లలో స్వదేశంలో తొలి 10 ఓవర్లలో టీమిండియా సాధించిన అత్యల్ప స్కోరు ఇదే కావడం విశేషం. అంతకుముందు 2006లో నాగ్‌పూర్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలి 10 ఓవర్లలో 10 పరుగులు మాత్రమే చేసి ఒక వికెట్ కోల్పోయింది. అంటే గత 23 ఏళ్లలో స్వదేశంలో టీమిండియాకు ఇంత దారుణమైన పరిస్థితి రావడం ఇది రెండోసారి.**

### "ఇక మీరిద్దరు టెస్టుల్లోనూ రిటైరైతే బెటర్'..

భారత స్టార్ ద్వయంపై ట్రోలింగ్ టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలైంది. న్యూజిలాండ్ మొదటి టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 2 పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. 3స్థానంలో వచ్చిన విరాట్ కోహ్లి పరుగుల ఖాతా తెరవలేదు. దీంతో వారిద్దరిని టార్గెట్ చేస్తూ విమర్శలు వచ్చాయి. బౌలర్లకు సహకరిస్తున్న పిచ్‌పై టాస్ నెగ్గిన రోహిత్ బ్యాటింగ్ తీసుకోవడం ఏంటని ప్రశ్నలూ తలెత్తాయి. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 46 పరుగులకే ఆలౌట్ కాగా.. ఐదుగురు బ్యాటర్లు డకౌట్‌గాపెవిలియన్‌కు చేరారు. బాధ్యతగా ఆడాల్సిన సమయంలో వికెట్‌ను ఇచ్చేయడంపై రోహిత్‌పై క్రికెట్ అభిమానులు విమర్శనాస్త్రాలు సంధించారు. బంగ్లాదేశ్‌తో టెస్టులో కనీసం 30 పరుగులు కూడా చేయలేదని.. ఇప్పుడు సింగిల్ డిజిట్‌కు పరిమితం కావడం దారుణమని వ్యాఖ్యలు చేస్తున్నారు. పిచ్ చాలా ట్రికీగా ఉన్నప్పుడు అనవసర షాట్లకు వెళ్లకుండా ఉండాలి" "ఇన్నాళ్లుగా టెస్టు క్రికెట్ ఆడింది చాలు. ఇకనైనా యువ క్రికెటర్లకు మార్గం చూపించు" "గత పది ఇన్నింగ్స్ ల్లో విరాట్ కోహ్లి ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. అతడు జట్టులో ఉండటం నష్టమే. ఇలాగే కొనసాగితే ఫ్యాబ్ 4 నుంచి తొలగాల్సి ఉంటుంది" "రోహిత్ దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించడం తప్పులేదు. కానీ, పరిస్థితులను అంచనా వేయాలి. పిచ్ బౌలింగ్‌కు బాగా సహకరించింది. అలాంటి సమయంలో కాస్త ఓర్పు ప్రదర్శిస్తే బాగుండేది"

## వివాన్ కపూర్‌కు రజతం



ప్రతిష్ఠాత్మక ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ ఫైనల్‌లో భారత షూటర్ వివాన్ కపూర్ సత్తాచాటాడు. గురువారం అతడు పురుషుల ట్రాప్ ఈవెంట్లో రెండో స్థానంలో నిలిచి పతకం సాధించాడు. అంతకుముందు మరో భారత షూటర్ అనంత్ జిత్ సింగ్ నరుకా పురుషుల స్కీట్ విభాగంలో కాంస్యం దక్కించుకున్నాడు. దీంతో ఈ టోర్నమెంట్‌లో భారత్ పతకాల సంఖ్య నాలుగుకి చేరింది. ఫైనల్లో వివాన్ 44 స్కోరు చేసి రెండో స్థానంలో నిలవగా.. యింగ్ క్వి (చైనా) స్వర్ణ పతకం గెలుచుకున్నాడు. తుర్కియేకి చెందిన టోల్గా ఎన్ టన్సర్ 35 స్కోరుతో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. స్కీట్ ఫైనల్లో అనంత్జిత్ సింగ్ 43 స్కోరు సాధించి కాంస్యం అందుకున్నాడు. ఇటలీకి చెందిన తమ్మరో కసాండ్రో (ఇటలీ) 57 స్కోరుతో స్వర్ణం, గాబ్రియెల్ రోసెట్టి 56 స్కోరుతో రజత పతకాలను సొంతం చేసుకున్నారు. మంగళవారం జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్లో సోనమ్ మస్కర్ రజతం గెలుచుకోగా, బుధవారం జరిగిన పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లో అఖిల్ షెరాన్ కాంస్యం సాధించాడు. పారిస్ ఒలింపిక్‌లో స్కీట్ మిక్స్ టీమ్ ఈవెంట్లో అనంత్‌జిత్ సింగ్ నరుకా, మహేశ్వరి చౌహాన్ కాంస్య పతక పోరులో చైనా చేతిలో ఓడి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నారు.

### మెంటార్ విశ్వనాథన్ ఆనంద్‌పై గెలిచి..

## సహచరుడి చేతిలో ఓడిన ప్రజ్ఞానంద



లండన్ వేదికగా జరుగుతున్న వరల్డ్ చెస్ మాస్టర్స్ 2024లో ప్రజ్ఞానంద సెమీస్‌లో ఓటమి పాలయ్యాడు. అంతకుముందు క్వార్టర్స్‌లో తన మెంటార్ విశ్వనాథన్ ఆనంద్‌ను అనంత్‌జిత్ ప్రజ్ఞానంద ఓడించాడు. అదే జోష్‌లో సెమీస్‌లో అడుగు పెట్టిన అతడికి అర్జున్ ఇరిగైసి నుంచి ఓటమి తప్పలేదు. ఇరిగైసి తొలి గేమ్‌ను గెలిచి ఆధిక్యం సాధించాడు. అయితే, రెండో గేమ్ డ్రాగా ముగించారు. దీంతో 1.5 0.5 తేడాతో అర్జున్ విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లాడు. తుదిపోరులో మాక్సిమ్ వాచీర్‌తో అర్జున్ తలపడనున్నాడు. గురువునే ఓడించి.. సెమీస్‌కు వచ్చే క్రమంలో ప్రజ్ఞానంద తన గురువు విశ్వనాథన్ ఆనంద్‌పై గత మంగళవారం జరిగిన పోరులో విజయం సాధించాడు. రెండు క్లాసికల్ గేమ్స్‌లో ఆనంద్, ప్రజ్ఞానంద తలపడ్డారు. రెండు గేమ్‌లూ డ్రాగా ముగిశాయి. తొలి గేమ్‌లో ప్రజ్ఞానంద తెల్ల పావులతో బరిలోకి దిగాడు. ఆనంద్ నల్లపావులతో ఆడి డ్రాగా ముగించాడు. ఇక రెండో గేమ్లో ఆనంద్ డిఫెన్స్కే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వగా ప్రజ్ఞానంద దూకుడుగా ఆడాడు. కానీ, అది కూడా డ్రా దిశగా సాగింది. విజేతను తేల్చే కీలకమైన (ఆర్మగెడ్డన్) పోరులో ఆనంద్‌ను ప్రజ్ఞానంద ఓడించాడు. ఆనంద్ నల్లపావులతో ఆడి.. డ్రా దిశగా తీసుకెళ్లినా ప్రజ్ఞానంద మాత్రం అంగీకరించలేదు. చివరికి ఆనంద్‌పై ప్రజ్ఞానంద ఆధిక్యం సాధించాడు.

### టెస్టు క్రికెట్‌లో భారత్ అత్యల్ప స్కోర్లు ఇవే..

**బెంగుళూరు:** న్యూజిలాండ్‌తో బెంగుళూరులో జరుగుతున్న తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఇండియా 31.2 ఓవర్లలో 46 పరుగులకు ఆలౌటైంది. ఇప్పటి వరకు టీమిండియా స్వదేశీ గడ్డపై 293 టెస్టు మ్యాచ్‌లు ఆడింది. దాంట్లో ఇవాళే అత్యల్ప స్కోరు నమోదు అయ్యింది. పేస్ బౌలర్లతో న్యూజిలాండ్ అటాక్ చేయడంతో.. రోహిత్ సేన కుప్పకూలిపోయింది. అయిదుగురు బ్యాటర్లు ఖాతా తెరవకుండానే నిష్క్రమించారు. స్వదేశీ గడ్డపై ఓ ఇన్నింగ్స్‌లో 50 పరుగులు స్కోర్‌ను కూడా దాటకపోవడం ఇదే మొదటిసారి. కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లో అయిదుగురు బ్యాటర్లు డకౌట్ కావడం ఇది రెండోసారి. 1999లో మొహాలీలో జరిగిన టెస్టులోనూ అయిదుగురు భారత బ్యాటర్లు డకౌట్ అయ్యారు. గతంలో 37 ఏళ్ల క్రితం భారత్ అత్యల్ప స్కోరుకే ఆలౌటైంది. 1987లో ఢిల్లీలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఇండియా చాలా తక్కువ రన్స్ చేసింది. నాలుగేళ్ల క్రితం అడిలైడ్‌లో ఆస్ట్రేలి యాతో జరిగిన ఓ మ్యాచ్‌లో 36 పరుగులకే ఇండియా ఆలౌటైంది.

**స్వదేశీ గడ్డపై అత్యల్ప స్కోర్లు ఇవే..**

బెంగుళూరు(2024)లో కివీస్‌తో టెస్టులో 46 రన్స్‌కే ఆలౌట్
ఢిల్లీ(1987)లో వెస్టిండీస్‌తో 75 రన్స్‌కే ఆలౌట్
అహ్మదాబాద్(2008)లో సౌతాఫ్రికాతో 76 రన్స్‌కే ఆలౌట్
మొహాలీలో కివీస్(1999)తో 83 రన్స్‌కే ఆలౌట్
ముంబైలో కివీస్(1965)పై 88 రన్స్‌కే ఆలౌట్

విదేశాల్లో అత్యల్ప స్కోర్లు ఇవే..

అడిలైడ్(2020)లో ఆస్ట్రేలియాపై 36 రన్స్‌కే ఆలౌట్
లార్డ్స్(1974)లో ఇంగ్లండ్‌పై 42కే ఆలౌట్
బ్రిస్బేన్(1947)లో ఆస్ట్రేలియాపై 58 ఆలౌట్
మాంచెస్టర్(1952)లో ఇంగ్లండ్‌తో 58 ఆలౌట్
డర్బన్(1996)లో సౌతాఫ్రికాపై 66 కే ఆలౌట్

## అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా ధోనీ వద్దు..

### చెన్నై సూపర్ కింగ్స్‌కు స్పిన్నర్ అశ్విన్ అడ్వైజ్..!

చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీకి భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అడ్వైజ్ ఇచ్చాడు. ఐపీఎల్-2025 మెగా వేలానికి ముందు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనిని అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా తీసుకోవద్దంటూ మరో ఆటగాడి పేరును ప్రతిపాదించాడు. సీఎస్కే ధోనిని క్యాప్డ్ ప్లేయర్‌గా కొనసాగించి.. ఐదు ప్రైమరీ రిటెన్షన్లలో ధోనీని ఎంచుకోవాలన్నాడు. వాస్తవానికి మెగా వేలానికి ముందు ధోనీని తక్కువ మొత్తానికి రిటైన్ చేసుకోవాలని సీఎస్కే భావిస్తున్నది. ధోనీ కేవలం 2025 సీజన్‌కు మాత్రమే అందుబాటులో ఉండే అవకాశం ఉన్నది. 2026 సీజన్‌కు దాదాపు అందుబాటులో ఉండే అవకాశాలు తక్కువే. ఈ క్రమంలో జట్టును పటిష్టంగా తీర్చిదిద్దాడానికి ప్రస్తుత జట్టులోని ఆటగాళ్లైన రుతురాజ్ గైక్వాడ్, రవీంద్ర జడేజా, మతీష పతిరనాన, శివం దూబే, సమీర్ రిజ్వీని మాత్రమే రిటైన్ చేసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తున్నది. రవిచంద్రన్ అశ్విన్ స్పందిస్తూ.. సమీర్ రిజ్వీని రూ.4కోట్లకు ఉంచుకోవాలని తాను అనుకోవడం లేదని.. రూ.4కోట్లకు ఆడేందుకు ఒప్పుకుంటాడో లేదో తెలియదని పేర్కొన్నారు. 2024 ఐపీఎల్ సీజన్‌కు ముందు జరిగిన వేలంలో రిజ్వీని రూ.8.4కోట్లకు సీఎస్కే కొనుగోలు చేసింది. గత సీజన్‌లో పెద్దగా రాణించలేకపోయాడు. 118 స్ట్రయిక్ రేట్‌తో ఎనిమిది మ్యాచుల్లో కేవలం 51 పరుగులు మాత్రమే చేశాడు. అయితే, యూపీ టీ20 లీగ్‌లో అతని ఫామ్‌ను ప్రశంసిస్తూ సీఎస్కే జట్టుకు అడ్వైజ్ ఇచ్చారు. పేయర్లు చాలామంది అందుబాటులో ఉన్నారని.. దాంతో రిజ్వీ ధర పెద్దగా పెరగదని చెప్పాడు. రిజ్వీ దేశవాలీ టోర్నీల్లో రాణిస్తున్నాడని.. అతడో పవర్ హిట్టర్ అని చెప్పాడు. షారుక్ ఖాన్, అభినవ్ మనోహర్, ధ్రువ్ జురెల్ కేటగిరిలోకి వస్తాదన్నారు. ఇదిలా ఉండగా.. ఐదేళ్లు అంతకంటే ఎక్కువ కాలం నుంచి ఇంటర్నేషన్ క్రికెట్ ఆడని భారత ఆటగాళ్లు 'అన్‌క్యాప్డ్'గా కొనసాగించాలని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఇటీవల నిర్ణయించింది. దాంతో ఐదుసార్లు సీఎస్కేను విజేతగా నిలిపిన ధోనీని రూ.4కోట్లకు అట్టిపెట్టుకునే అవకాశం సీఎస్కే దక్కనున్నది. ఈ క్రమంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు టీమిండియా స్పిన్నర్ సలహా ఇచ్చాడు.



## మినీ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయండి

- పెండింగ్ లో వేతనాలు వెంటనే చెల్లించాలి
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్

**తాండూరు అక్టోబర్ 17(జనంసాక్షి) :**
మినీ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్ పేర్కొన్నారు.గురువారంసిఐటియు ఆధ్వర్యంలో తాండూర్ ఐసిడిఎస్ కార్యాలయంలో తాండూర్ ఎసి డిఓకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక పోరాటాల ఫలితంగా 4 వేల మంది మినీ అంగన్వాడీ టీచర్స్‌ను 2024 జనవరి 1 నుండి మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో 4 వేల మంది అంగన్ వాడీ టీచర్స్ మా బతుకులు ఇప్పటికైనా బాగుపడే అవకాశం లభించిందని, వెట్టి చాకిరీ నుండి విముక్త అయ్యామని, పెరిగిన వేతనం ఆర్థికంగా కటుంబ అవసరాలకు ఎంతగానో తోడ్పడుతుందని సంతోషపడ్డారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల వీరికి నిరాశే మిగిలింది. మార్చి, ఏప్రిల్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ 5 నెలల వేతనాలు పాత పద్ధతిలో సగం వేతనాలే చెల్లించారు, ఎందుకు ఈ సమస్య పరిష్కారం కావడం లేదని అధికారులను అడిగితే ఆర్థిక శాఖ ట్రెజరీలో ఈ నాలుగు వేల మందిని మెయిన్ టీచర్స్‌గా గుర్తించినట్లు అప్డేట్ కాలేదని అధికారులు చెప్తున్నారు. దీంతో ఈ నాలుగు వేల మంది అంగన్ వాడీ టీచర్స్ తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని మెయిన్ టీచర్స్ గుర్తించిందా... లేక మోసం చేసిందా అని అనేక అనుమానాలు వీరిలో వ్యక్తం అవుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని మెయిన్ టీచర్స్‌గా గుర్తించకుండా మోసం చేస్తుందని, మా ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడిందని ఈ నాలుగు వేల మంది తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సగం వేతనాలతో కుటుంబాన్ని పోషించలేక వీళ్ళు కన్నీరు మున్నీరు అవుతున్నారు. కుటుంబ అవసరాల కోసం అప్పులు చేసి బతకాల్సిన పరిస్థితికి వీరందరూ నెట్టబడుతున్నారని అన్నారు.పై సమస్యలతో పాటు వీళ్ళందరికీ రాష్ట్ర ప్రభుత్వం హెల్పర్స్ గాకూడా నియమించాలి. వీరిని మెయిన్ టీచర్స్ గా గుర్తించి పది నెలలు గడుస్తున్నా ఈ అంశం పైన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించడం లేదు. దీనివల్ల హెల్పర్ టీచర్ రెండు పనులు వీళ్ళు ఒక్కరే చేయడం వల్ల తీవ్రమైన పని భారంతో వీళ్ళు కొట్టుమిట్టాడుతున్నారు. పూర్తి వేతనం రాకపోవడంతో పాటు హెల్పర్ లేకపోవడం వల్ల వీళ్ళ బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వీటితోపాటు రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలలో గత 14, 15 సంవత్సరాల నుండి ఖాళీ పోస్టులు రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయడం లేదు. దీనివల్ల ఐసిడిఎస్ సేవలన్నీ అస్తవ్యస్తంగా మారుతున్నాయి. సంవత్సరాల తరబడి ఇద్దరి పని ఒక్కరే చేయడం వల్ల తీవ్రమైన పని భారంతో అంగన్వాడీ ఉద్యోగులు కునారిల్లుతున్న పరిస్థితి ఏర్పడింది. కావునపై సమస్యలు పరిశీలించి, వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.లేనిచో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ నాయకులు యు. బుగ్గప్ప, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి బేబిరాణి, మినీ అంగన్వాడీ టీచర్స్ ప్రమీల, లలిత, మంగ్లీబాయి,తదితరులు పాల్గొన్నారు.



## స్పీకర్‌ను కలిసిన వ్యవసాయ విస్తరణ అధికారులు

**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 17 (జనం సాక్షి):**
వికారాబాద్ జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల జేఏసీ తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ని కలిసి వినతి పత్రం అంద చేశారు డిజిటల్ క్రాప్ బుకింగ్ పథకం నిర్వహించడానికి నూతనంగా గ్రామ వ్యవసాయ అసిస్టెంట్‌లని ప్రతి 1000 ఎకరాలకు ఒకరిని నియమించాలని కోరడం జరిగింది. కొత్తగా వ్యవసాయ విస్తరణ పోస్టులు కూడా నియమించాలని కోరారు మరియు ఔట్సోర్సింగ్ పనిచేస్తున్న ఏఈఓలను రెగ్యులరైజ్ చేయాలని కోరారు అలాగే సకాలంలో శాలరీలు పడే విధంగా చూడాలని కోరారు. ఈ రోజు ఔట్సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న ఉద్యోగులను డిజిటల్ క్రాప్ సర్వీస్ చేయనందుకు తొలగించడం కోసం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని విన్నవించడం జరిగింది, తొలగించకుండా నేను అధికారులతో మాట్లాడతానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారుల జేఏసీ అధ్యక్షులు ఐసాక్ హెరాల్డ్, కో కన్వీనర్ కావ్య, కో కన్వీనర్ సౌమ్య, కో కన్వీనర్ రాజ్ కుమార్, పబ్లిసిటీ సెక్రెటరీ సందీప్ కుమార్, అన్ని మండలాల నుంచి వ్యవసాయ విస్తరణ అధికారులు ఆత్మ సిబ్బంది పాల్గొన్నారు.



## స్వయం ఉపాధిపై యువత దృష్టిపెట్టాలి

### శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**మోమిన్ పేట అక్టోబర్ 17 (జనం సాక్షి) :**
సమాజంలో యువతీ యువకులు స్వయం ఉపాధి పై ఆధారపడి లబ్ధి పొందాలని కుటుంబానికి భారం కాకుండా వ్యాపారం చేస్తూ వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించుకోవాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు గురువారం కమలానగర్ లో వి ఫుడ్ జంక్షన్ సెంటర్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యువకుడు ఏదో ఒక ఉపాధి మార్గాలు ఎంచుకొని లాభాలు అడ్మించాలన్నారు వి ఫుడ్ జంక్షన్ మంచి సెంటర్లో ఉందని దిన దినాన అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు ప్రజలకు నాణ్యమైన రుచికరమైన భోజనాలు అందిస్తే ప్రజలు రోజురోజుకు పెరిగి మరింత అభివృద్ధి చెందవచ్చు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ వీప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంతోష్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రాంరెడ్డి మహిపాల్ రెడ్డి రత్నారెడ్డి డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ సంతోష్ గౌడ్ వి ఫుడ్ జంక్షన్ యజమానులు తదితరులు పాల్గొన్నారు

### తెలంగాణ ప్రభుత్వ పర్యాటక శాఖ, టీహెచ్ఎంఐసీఈతో కలిసి

## అతిథి దేవోభవను ప్రారంభించిన జిఎంఆర్







**శంషాబాద్, అక్టోబర్ 17 (జనంసాక్షి) :**
ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్టీసీసీఐ) నిపుణుల కమిటీ, టూరిజం, హాస్పిటాలిటీ, మీడియా, మైస్, ఈవెంట్స్ అండ్ ఎంటర్టైన్మెంట్ కమిటీ (టీహెచ్ఎంఐసీఈ), తెలంగాణ ప్రభుత్వ పర్యాటక శాఖ, అంతర్జాతీయ విమానాశ్రయం సహకారంతో 'అతిథి దేవో భవ 2024' రెండో ఎడిషన్‌ను గురువారం ప్రారంభించింది. ఈ సందర్భంగా జిహెచ్ ఐఎఎల్ సిఇఒ ప్రదీప్ పణికర్ మాట్లాడుతూ జిహెచ్ ఐఎఎల్ యొక్క సాంస్కృతిక విలువ ఆత్మీయత లోతుగా పాతుకుపోయింది. ప్రతి ప్రయాణికుడు మన అందమైన రాష్ట్రానికి అతిథి అని మేము నమ్ముతున్నాము, వారిని సాదరంగా ఆహ్వానించాలి. ఒక ప్రయాణికుడు ప్రయాణం చేసినప్పుడు మొదటి ప్యాసింజర్ టచ్ పాయింట్ గా ఈ అనుభవంలో క్యాబ్ డ్రైవర్లు కీలక పాత్ర పోషించాలి. ప్రయాణికుడికి మంచి అనుభవం నగరం ఏమి అందిస్తుందనే భావనను పెంచుతుంది. ఆ నైపుణ్యాలను అందించడం, ఆతిథ్య ప్రయాణ అనుభవాలను అందించడంపై క్యాబ్ డ్రైవర్లకు అవగాహన కల్పించడం లక్ష్యం. టీహెచ్ఎంఐసీఈ చైర్పర్సన్ రాఖీ కంకారియా మాట్లాడుతూ మన రాష్ట్రానికి వచ్చే పర్యాటకులకు మొదటి కాంటాక్ట్ పాయింట్ ఆఫ్ కాంటాక్టా పనిచేసే 1,000 మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సాధికారత, శిక్షణ ఇవ్వడం ద్వారా తెలంగాణలో పర్యాటక అనుభవాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు.

ఎఫ్టీసీసీఐ అధ్యక్షుడు సురేశ్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ తెలంగాణ పర్యాటక అనుభవాన్ని పెంపొందించాలన్న తమ నిబద్ధతకు అతిథి దేవో భవ 2024 నిదర్శనమన్నారు. మా ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లకు అవసరమైన నైపుణ్యా పరిజ్ఞానంతో సాధికారత కల్పించడం ద్వారా, మాన రాష్ట్రానికి వచ్చే ప్రతి సందర్శకుడికి సాదరమైన, సురక్షితమైన చిరస్మరణీయమైన స్వాగతం లభించేలా చూస్తున్నామన్నారు. పర్యాటకం భద్రతా చర్యలను వివరించే క్యూఆర్ కోడ్లతో హాల్మార్క్ స్టిక్కర్లను ప్రవేశపెట్టింది, ఇది డ్రైవర్లకు వారి వాహనాల కోసం పంపిణీ చేయబడింది. ఈ క్యూఆర్ కోడ్లు ప్రయాణికులకు అవసరమైన భద్రతా సమాచారాన్ని అందిస్తాయి. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో శిక్షణ ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుంది, తెలంగాణ పోలీస్ శాఖ భద్రతా సమాచారాన్ని అందిస్తుందన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
18 అక్టోబర్ 2024

# గంటెడు మందితో గుంటలు కొలిచేదెట్లా?





- ఉండాల్సింది 15వేల మంది.. ఉన్నది 2600 మంది
- అరకొర జీతంతో అష్టకష్టాలు పడుతున్న కాంట్రాక్ట్ ఏఈఓలు
- కేంద్రం తలపెట్టిన డిజిటల్ పంట సర్వేపై ప్రభావం
- తెలంగాణలో కోటి 50 లక్షల ఎకరాల విస్తీర్ణం!
- 11 రాష్ట్రాల్లో ప్రతి 1000 ఎకరాలకు ఓ ఉద్యోగి నియామకం

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ పంట సర్వే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖలో ఉన్నతాధికారులకు, ఏఈఓలకు మధ్యన చిలికి చిలికి పెద్ద గాలివానలా ముదురుతుంది. ఆయా రాష్ట్రాలలో సాగులో ఉన్న భూమిలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను ప్రతి ఒక గుంట భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఫోటోలు తీయడం ద్వారా ఆయా పంటల వివరాలను డిజిటలైజ్ చేయాలని కేంద్రం యోచిస్తున్న విషయం తెలిసిందే. ఈ సర్వేలో విధివిధానాలను, మార్గదర్శకాలను రూపొందించి ఈ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. దేశవ్యాప్తంగా 2.5 లక్షల మంది నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి వారికి తాత్కాలిక ఉపాధి కల్పన చూపించాలనే సదుద్దేశంతో ప్రతి 1,000 ఎకరాలకు ఒకరి చొప్పున లోకల్ యూత్, కృషి సఖిల పేర్లతో తాత్కాలిక ప్రాతిపదికన నిరుద్యోగ యువతను అపాయింట్ చేసి వారి ద్వారా సర్వే చేపించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ డిజిటల్ పంట సర్వే మార్గదర్శకాలకు రూపొందించింది.

కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ తదితర 11 రాష్ట్రాలన్నీ కూడా క్షేత్రస్థాయిలో ప్రతి 1,000 ఎకరాలకు ఒక నిరుద్యోగ యువతను తాత్కాలిక ప్రాతిపదిక నియమించుకొని వారితో క్షేత్రస్థాయిలో పంటల సర్వేను పకడ్బందీగా చేపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం సాగులో ఉన్న ఒక కోటి 50 లక్షల ఎకరాల సాగు భూములను సర్వే చేపించడానికి సుమారుగా 15,000 మంది సిబ్బంది అవసరం అవుతారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖలో అందుబాటులో ఉన్న కేవలం 2,600 మంది ఏఈఓలతోనే ఈ పనిని నెట్టుకురావాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది. 8 నుండి 10 మంది చేయాల్సిన పనిని కేవలం ఒక్క ఎఈఓతోనే చేయించాలని చూడటం వల్ల తీవ్రమైన శారీరక, మానసిక ఇబ్బందులను కలిగిస్తుందని ఏఈవోలు వాపోతున్నారు. రాష్ట్రంలో 2,606 వ్యవసాయ క్లస్టర్లు ఉండగా ప్రస్తుతం 2,300 మంది మాత్రమే రెగ్యులర్ ఏఈవోలు ఉన్నారు. మిగతా 300 పైచిలుకు స్థానాలలో ఖాళీలు ఉండగా ఈ స్థానాల్లో నెలకు కేవలం 15,000 రూపాయల గౌరవ భృతితో అవుట్ సోర్సింగ్ విధానంలో కాంట్రాక్ట్ ఏఈఓలను నియమించుకొని వారితో రెగ్యులర్ ఏఈఓ లు చేయాల్సిన అన్ని పనులను వ్యవసాయ శాఖ చేపించుకుంటుంది.

పంటల వివరాలను హడావిడిగా సర్వే చేపించడం వల్ల వచ్చే డేటా కూడా పూర్తిగా తప్పులతడకగా ఉండే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మారుమూల పంట క్షేత్రాలలో కొండలు, గుట్టలలో, అడవి భూములలో పంట సర్వే కి ఒంటరిగా వెళ్లిన సందర్భాలలో ఎఈఓలు అనుకోని ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలలో రెగ్యులర్ ఏఈఓ ల కుటుంబాలకు ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా అండదండలు ఉంటాయి, వ్యక్తిగత ప్రమాద భీమా, నగదు ఇవ్వడంతో పాటు వీరి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే అవకాశాలు ఉంటాయి. కానీ కాంట్రాక్టు విధానంలో నియమితులయ్యే కాంట్రాక్ట్ ఏఈఓ లకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రయోజనాలు కూడా లభించవు. రెగ్యులర్ ఏఈవోలు చేయలేని పనిని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు బలవంతంగా కాంట్రాక్ట్ ఏఈఓ లతో చేయించే ప్రయత్నాలు మానుకోవాలని గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఏఈఓ లు జిల్లా కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. వ్యవసాయ వృత్తి విద్య కోర్సులు చదువుకొని, నిరుద్యోగం కారణంగా, ఆర్థిక నష్టాల నుండి బయటపడాలనే ఉద్దేశంతో అతి తక్కువ జీవితంతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఈఓ లపై ఉన్నతాధికారుల వేధింపు చర్యలను వెంటనే నిలిపివేయాల్సిందిగా ఏఈఓ లు అల్టిమేట్ జారీ చేశారు. తక్షణమే డిజిటల్ పంట సర్వే మొదలు చేయకపోతే నిర్దాక్షిణ్యంగా వీరిని ఉద్యోగం నుండి తొలగిస్తామని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేస్తుంది. కాంట్రాక్ట్ ఏఈఓలకు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న రెగ్యులర్ ఏఈఓ లు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారు.

## ఓ కాంట్రాక్ట్ ఎఈఓ ఆవేదన

నేను గత 8 నెలలుగా వ్యవసాయ శాఖలో తాత్కాలిక ప్రాతిపదికన ఏఈఓ గా పనిచేస్తున్నాను. గత నాలుగు నెలలుగా మాకు శాలరీ రావడం లేదని ఆర్థిక కష్టాల నుండి బయటపడాలనే ఉద్దేశంతో ఈ జాబ్ లో జాయిన్ అయ్యాను. రెగ్యులర్ ఏఈఓ లకు ఉన్నట్టుగా మాకు ఎలాంటి ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, వ్యక్తిగత జీవిత బీమా సదుపాయాలు లేకున్నా ప్రాణాలకు తెగించి కొండలు, గుట్టలు, అటవీ భూములలో ఒంటరిగా తిరుగుతూ.. పంట సర్వే చేయాలని ప్రభుత్వం మా పై ఒత్తిడి తీసుకురావడం బాధాకరంగా ఉందని మానవతా దృక్పథంతో ఈ డిజిటల్ పంట సర్వే నుండి కాంట్రాక్ట్ ఏఈఓ లను మినహాయించాలి.

## ఓ రెగ్యులర్ ఏఈఓ విన్నపం

కేంద్ర ప్రభుత్వం డిజిటల్ పంట సర్వే కొరకు కావలసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వాలకు విడుదల చేసి క్షేత్రస్థాయిలో ప్రతి 1000 ఎకరాలకు ఒకరి చొప్పున రాష్ట్రంలో కావాల్సినంత మంది తాత్కాలిక సర్వేయర్ లను నియమించుకొని 100% కచ్చితత్వంతో పంటల సర్వే చేపించమని రాష్ట్రాలకు సూచించింది. మన రాష్ట్రం లో కేవలం 2,600 మంది ఏఈఓ లతోనే ఈ సర్వే చేపించాలనుకోవడం అసాధ్యమని డిజిటల్ పంటసర్వే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఏఈఓలపై ఒత్తిడి చేయడాన్ని ఆపాలని తక్షణమే వారికి బకాయి ఉన్న శాలరీ మొత్తాలను విడుదల చేయాలన్నారు.

## ఏఈవోలపై ఒత్తిడి, వాళ్ల సమస్యలు నిజమే

ఏఈఓల ప్రాబ్లమ్స్ నిజమేనని రాష్ట్రంలో దాదాపుగా 300 మంది అవుట్సోర్సింగ్ ఏఈవోలు యాప్ ఇన్స్టాల్ చేసుకోని డిసిఎస్ చెయ్యని వారిని విధుల నుండి తీసివేయడం జరుగుతుందని తీవ్రమైన ఒత్తిడి కలుగజేస్తున్నారని వారు కూడా భయభ్రాంతులకులోనై కుటుంబం రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారన్నారు. రెగ్యులర్ ఏవోలు డిసిఎస్ చేయలేదని 15 రోజులుగా అన్ని పనులు చేస్తున్నప్పటికీ క్యాజువల్ లీవ్గా పరిగణిస్తున్నారని, కక్ష సాధింపు ధరణితో కేంద్ర ప్రభుత్వం డిజిటల్ అగ్రికల్చర్ స్కీం ముఖ్య ఉద్దేశంలో భాగమైన గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశాన్ని పక్కనపెట్టి కేవలం ఏఈవోలు చేయాలని తీవ్రమైన ఒత్తిడిని, మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నారు. మంత్రులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, రాష్ట్ర నాయకత్వం టిఎన్జీఓ అధ్యక్షులు మారం జగదీశ్వర్ ద్వారా వ్యవసాయ శాఖలో ఉన్నతాధికారి విషర ధోరణి ప్రభావం గురుంచి తెలియజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

- టిఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి

# రేవంత్‌వి తేనె పూసిన మాటలు



- మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సిందే
- మందకృష్ణ మాదిగ హెచ్చరిక

**హైదరాబాద్, అక్టోబర్17 (జనంసాక్షి) :** మరో ఉద్యమానికి మాదిగ, ఉపకులాలు సిద్ధంగా ఉండాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలుచేసే విషయంలో రాష్ట్రం ముందుంటుందని సీఎం అన్నారని గుర్తుచేశారు. కానీ అమలు విషయంలో జాప్యం చేస్తున్నారని చెప్పారు. 'ఎస్సీ వర్గీకరణ అమలులో ఎందుకు జాప్యం చేస్తున్నారు? మాదిగలపై రేవంత్‌వి తేనె పూసిన మాటలు. నమ్మించడంలో ఘనుడు.. మోసం చేయడంలో అంతకన్నా పెద్ద ఘనుడే. వర్గీకరణ అంశంపై సీఎం తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు. ఎస్సీ వర్గీకరణ విషయంలో పంజాబ్, తమిళనాడు తొలి వరసలో నిలిచాయి. ముందు అమలుచేస్తామన్న రేవంత్ మాటలకు విలువ లేకుండాపోయింది' అని మందకృష్ణ మాదిగ విమర్శించారు.

# షాంఘై సదస్సుకు మోడీ హాజరై ఉంటే బాగుండేది

- మాజీ పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్

**లాహోర్, అక్టోబర్17 (జనంసాక్షి) :** పాకిస్థాన్ లో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పాల్గొనడంపై పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ స్పందించారు. ఇది సానుకూల పరిణామమన్నారు. ఈ సదస్సుకు ప్రధాని మోదీ వస్తే మరింత సంతోషించేవాడినన్నారు. భారత్‌కు చెందిన ఓ జాతీయ వార్తా ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన .. ఇరుదేశాలు గతాన్ని పక్కన పెట్టి.., ఇంధనం, వాతావరణ మార్పుల వంటి భవిష్యత్తు సవాళ్లను పరిష్కరించుకోవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు ఎస్‌సీవో సదస్సు కోసం పాకిస్థాన్ వెళ్లిన భారత జర్నలిస్టులతో నవాజ్ షరీఫ్, ఆయన కుమార్తె మరియం నవాజ్ లు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. లాహోర్‌లోని ఆయన నివాసంలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పాకిస్థాన్‌లో పర్యటించడం తొలి అడుగుగా అభివర్ణించారు. ఇదిలాఉంటే, భారత జర్నలిస్టులతో షరీఫ్ ప్రత్యేకంగా సమావేశం కావడంపై కొన్ని పాక్ మీడియా సంస్థలు భిన్నంగా స్పందించాయి. తమ జర్నలిస్టులకూ అలాంటి అదృష్టం వస్తే బాగుండేదని పేర్కొనడం గమనార్హం.

# ఎపి సిఎస్‌కు నలుగురు ఐఎఎస్‌ల రిపోర్ట్

- డీవోపీటీ ఆదేశాల మేరకు నిర్ణయం

**అమరావతి, అక్టోబర్17(జనంసాక్షి) :** డీవోపీటీ ఆదేశాల మేరకు నలుగురు ఐఏఎస్ అధికారులు గురువారం ఏపీలో రిపోర్టు చేశారు. తెలంగాణ హైకోర్టు డీవోపీటీ ఆదేశాలపై జోక్యం చేసుకునేందుకు నిరాకరించడంతో తెలంగాణ నుంచి రిలీవ్ అయిన ఆమ్రపాలి కాట, రోనాల్డ్ రోస్, వాణీ ప్రసాద్ , వాకాటి కరుణ ఏపీ చీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్‌ను కలిసి రిపోర్టు చేశారు. మరోవైపు ఏపీ నుంచి రిలీవ్ అయిన ఐఏఎస్ అధికారులు సృజన, హరికిరణ్, శివశంకర్‌లు బుధవారమే హదరాబాద్‌కు వచ్చి సీఎస్ శాంతికుమారికి రిపోర్టు చేశారు. కేంద్రం ఈనెల 9న ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఆలిండియా సర్వీసు అధికారులు తమకు కేటాయించిన రాష్ట్రాల్లో చేరాల్సిందేనంటూ కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఈ ఉత్తర్వులు ఆపాలని కోరుతూ తెలంగాణలో పనిచేస్తున్న ఐఏఎస్‌లు హైకోర్టుకు వెళ్లారు. క్యాట్ ఇచ్చిన ఉత్వర్వుల్లో జోక్యం చేసుకోబోమని హైకోర్టు తేల్చిచెప్పడంతో ఆమ్రపాలి కాట, రోనాల్డ్ రోస్, వాణీ ప్రసాద్, వాకాటి కరుణ ఏపీకి వెళ్లి సీఎస్‌కు రిపోర్టు చేశారు.

# దేశం గర్వించదగ్గ గిరిజన వీరుడు

- కుమ్రం భీం 84వ వర్ధంతికి కెటిఆర్ నివాళి



**హైదరాబాద్, అక్టోబర్17 (జనంసాక్షి) :** దేశం గర్వించదగ్గ గిరిజన తిరుగుబాటు వీరుడు, గోండు బెబ్బులి కుమ్రం భీం 84వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆదివాసీ యోధుడు, అరణ్య సూర్యుడు, పోరాటాల పోతుగడ్డ మీద పుట్టిన అడవి తల్లి ముద్దుబిడ్డ అని చెప్పారు. ఉద్యమ బాటలో, ఉజ్వల ప్రగతి దారిలో జల్.. జంగల్.. జమీన్ నినాదమే స్ఫూర్తిగా కొమురం భీం ఆశయాల అడుగు జాడల్లో పయనించామని తెలిపారు. కొండల్లో కోనల్లో వున్న ప్రతి గూడేనికి, తండాకు స్వచ్ఛమైన మంచినీళ్ల సరఫరాతో విష జ్వరాల చావుల నుంచి విముక్తి కల్పించామని వెల్లడించారు. 4 లక్షల ఎకరాలకుపైగా పోడు భూములపై హక్కులు కల్పిస్తూ.. అడవి బిడ్డలకు పట్టాభిషేకం చేశామని గుర్తుచేశారు. మావనాటే మావరాజ్.. 'మా గూడెంలో మా తండాలో మా రాజ్యం' ఆకాంక్ష స్వరాష్ట్రంలో నెరవేరిందని చెప్పారు. 2,471 గిరిజన పంచాయతీల్లో స్వయం పాలనా జెండా ఎగిరిందని అన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున నిర్మించిన కుమరం భీం ఆదివాసీ భవన్, సేవాలాల్ బంజారా భవన్లు గిరిజన అస్తిత్వానికి ప్రతీకలుగా నిలిచాయని తెలిపారు. గిరిజన సంస్కృతికి గొప్ప గౌరమైన సమ్మక్క సారక్క జాతర, నాగోబా, జంగుబాయి, చెంచుల బౌలాపూర్, ఎరుకల నాంచారమ్మ, గాంధారి మైసమ్మ, కొలాం పండుగలకు భారీగా నిధులు విడుదల చేశామని, అధికారికంగా నిర్వహించామని వెల్లడించారు. అస్తిత్వ ఉద్యమాలకు, ఆత్మగౌరవ పోరాటాలకు నిత్య ప్రేరణ అందించే రణధీరుడు కుమ్రం భీంకు ఎక్స్ వేదికగా జోహార్లు అర్పించారు.

# వివాహిత మీద కన్నేసి బాలిక హత్య

- సూరారం బాలిక మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు

**మేడ్చల్, అక్టోబర్17 (జనంసాక్షి) :** సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో దసరా పండుగ రోజు జరిగిన దారుణ ఘటనపై పోలీసులు కూలీ లాగి ఛేదించారు. అదృశ్యమైన ఏడేళ్ల చిన్నారి చివరికి ఓ సంచిలో మృతదేహమై కనిపించడంతో కేసు విషాదాంతమైంది. ఈ కేసును మేడ్చల్ జిల్లా సూరారం పోలీసులు ఛేదించారు. నిందితుడిని అరెస్ట్ చేసి విచారించగా, అసలు విషయం వెలుగుచూసింది. వివాహిత మీద కన్నేసిన నిందితుడు ఆమె కుమార్తెను హత్య చేశాడు. మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా బేల మండలం పాటగూడ గ్రామానికి చెందిన మిశ్రమ్ ప్రభాకర్ (40) ఏడు నెలల క్రితం హైదరాబాద్ వచ్చాడు. ఇద్దరు కుమార్తెలు ఉన్న గ్రామానికే చెందిన మహిళతో కలిసి కుత్బుల్లాపూర్ పరిధి సూరారం జీవన్ జ్యోతినగర్ లో ఉంటున్నాడు. కూలి పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మహిళకు ఇద్దరు కూతుళ్లు కాగా, పెద్ద కూతురు జోష్న వయసు ఏడేళ్లు.. ఈ క్రమంలో ప్రభాకర్ కు ఆ ప్రాంతానికే చెందిన తిరుపతి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ప్రభాకర్ తన ఇంట్లోనే తిరుపతితో కలిసి తరుచూ మద్యం సేవించేవాడు. ఆ క్రమంలో ప్రభాకర్ ఇంట్లో ఉన్న మహిళపై తిరుపతి కన్నేశాడు. ఇద్దరు పిల్లలు, ప్రభాకర్ అడ్డు తొలగించుకుంటే ఆ వివాహితను తన సొంతం చేసుకోవాలని భావించాడు. తన ప్లాన్ ప్రకారం అక్టోబర్ 12న ఉదయం వివాహిత పెద్ద కుమార్తె (7)ను తన ఇంటికి తీసుకెళ్లాడు. మధ్యాహ్నం తిరుపతి ఆ బాలికను తిరిగి తీసుకొచ్చి ప్రభాకర్ ఇంట్లో వదిలేశాడు. సాయంత్రం మరోసారి ప్రభాకర్ ఇంటికి వచ్చి చూడగా, ఎవరూ లేరని తెలుసుకున్నాడు. దాంతో బాలికకు మరోసారి మాయ మాటలు చెప్పి బైకు మీద తీసుకెళ్లాడు. అయితే రాత్రి అయినా బాలిక ఇంటికి తిరిగి రాకపోవడంతో ప్రభాకర్, మహిళ కలిసి సూరారం పోలీసులను ఆశ్రయించారు. బాలిక అదృశ్యమైందని ఫిర్యాదు చేసి వివరాలు ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ప్రత్యేక బృందాలతో బాలిక ఆచూకీ కోసం గాలించారు. ఈ క్రమంలో మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధి బాసరేగడి గ్రామం సమీపంలో ఓ సంచిలో బాలిక మృతదేహం కనిపించింది. ఆ డెడ్ బాడీ అదృశ్యమైన చిన్నారిదేనని నిర్ధారించారు. బాలిక కనిపించకుండా పోయిన తరువాత నుంచి తిరుపతి జాడ లేకపోవడంతో పోలీసుల ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టారు. బాలికను బైకు మీద తీసుకెళ్లినట్లు సీసీ కెమెరాల ద్వారా ద్వారా గుర్తించిన పోలీసులు మంగళవారం నిందితుడు తిరుపతిని అరెస్ట్ చేశారు.నిందుతుడు తిరుపతిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. చిన్నారిని బైకు మీద తీసుకెళ్లిన తిరుపతి బాసరగడి గ్రామం దగ్గర కత్తితో చిన్నారి గొంతు కోశాడు. కడుపుతో సైతం కత్తితో పొడిచి బాలికను చంపినట్లు నిందితుడు తిరుపతి అంగీకరించాడు. బాలిక మృతదేహాన్ని ఓ సంచిలో మూటకట్టి సమీపంలోని అటవీ ప్రాంతంలో విసిరేసి పారిపోయినట్లు తెలిపాడు.

# అసోంలో పట్టాలు తప్పిన లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్

- ప్రాణాపాయం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు
- ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశాలు




**గౌహతి, అక్టోబర్17 (జనంసాక్షి) :** వరుస రైలు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అస్సాంలోని దిమా హసావో జిల్లాలో రైలు ప్రమాదం చోటుచేసుకుంది. లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది. అగర్తలా నుంచి ముంబయికి బయల్దేరిన ఈ రైలు ఇంజిన్‌తో పాటు ఎనిమిది బోగీలు పట్టాలు తప్పాయి. అస్సాంలోని దిబలోంగ్ స్టేషన్ వద్ద ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాలేదని రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ మధ్యాహ్నం 3.55 గంటలకు జరిగిన ఈ రైలు ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియరాలేదని చెప్పారు. పవర్ కార్, ఇంజిన్‌తో పాటు ఎనిమిది కోచ్‌లు పట్టాలు తప్పాయన్నారు. ఈ ఘటన గురించి సమాచారం అందగానే.. సహాయక బృందాలు చేరుకున్నాయని తెలిపారు. ఈ ఘటనతో లుమ్‌డింగ్-బాదర్‌పూర్ సింగిల్-లైన్ హిల్ సెక్షన్‌లో రైళ్ల రాకపోకలు నిలిపివేసినట్లు వెల్లడించారు.

ఈ ప్రమాదం గురువారం మధ్యాహ్నం 3.55 గంటలకు జరిగింది. అగర్తల, ముంబైలోని లోకమాన్య తిలక్ టెర్మినస్ మధ్య నడుస్తున్న రైలు డిబాలాంగ్ స్టేషన్ గుండా వెళుతుండగా పట్టాలు తప్పింది. అయితే పట్టాలు తప్పిన నేపథ్యంలో అధికారులు రంగంలోకి దిగి విచారణ చేస్తున్నారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న తరువాత అసోం సీఎం హిమంత విశ్వ శర్మ కూడా సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రయాణికులకు పెద్దగా నష్టం జరగలేదని, ప్రయాణికులంతా క్షేమంగా ఉన్నారని అన్నారు. ఈ క్రమంలో తాను రైల్వే అధికారులతో సమన్వయం చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదానికి ముందు అగర్తల-లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ గురువారం ఉదయం బయలుదేరింది. ఈ ఘటన నేపథ్యంలో రైల్వే అధికారులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపడుతున్నారు. దీంతో లుమ్డింగ్ బదర్‌పూర్ సింగిల్ లైన్ సెక్షన్‌లో రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. ఈ క్రమంలో ప్రజలు సహాయం, అదనపు సమాచారం కోసం హెల్ప్‌లైన్ నంబర్లు 03674 263120, 03674 263126లకు ఫోన్ చేయాలని అధికారులు సూచించారు. అయితే అసలు రైలు పట్టాలు తప్పడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి




**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 17(జనంసాక్షి) :** ఆది కవి, మహా కవి వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వాల్మీకి జయంతి ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని చరిత్రే చెప్తోందని, ఈ రోజు మనం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగ గా జరుపుకుంటున్నామని అన్నారు. మహనీయుల జీవితాన్ని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి తమ జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలని అన్నారు. రెండు పక్షులలో ఒకటి మరణించిన సందర్భంలో శోకం నుండి మొట్ట మొదటి శ్లోకం మనకు అందించిన మహర్షి వాల్మీకి అని కొనియాడారు.అందరికీ అనుసరణీయం అయిన రామాయణం రచించిన ఆది కవి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన చుట్టూ పుట్ట పెరిగినా తన దీక్షను, తపస్సును విడువకుండా పూర్తి చేసిన మహానుభావుడని తెలిపారు. జ్ఞానం ఎవరో ఒకరి సొత్తు కాదని, కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమే అని,అది బోయ వర్గానికి చెందిన మహర్షి వాల్మీకి విషయంలో నిరూపితమైందని కలెక్టర్ అన్నారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దైనందిన జీవితంలో స్ఫూర్తితో జీవించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ అధికారి పుష్పలత , జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జయంతి, ఇతర జిల్లా అధికారులు, వాల్మీకి సంఘం నాయకులు సాంబశివరావు, ఐలయ్య కలెక్టరేట్ పర్యవేక్షకులు రమేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370